24 . 08. 2025

VELTHURU TELUGU DAILY

# వెలుతురు

ఆదివారం | రంగారెడ్డి , నల్లగొండ

సంపుటి :07 సంచిక : 88 , పేజీలు : 12 వెల:రూ.5/-

SIMULANEOUSLY PUBLISHED FROM TELANGANA | ANDHRA PRADESH

తెలుగు దిన పత్రిక

www.velthuru.com

velthuru Newspaper



## అధికారులు ప్రజల కోసం నిష్పక్షపాతంగా పనిచేయాలి

- ప్రజల ఓట్లతోనే ప్రభుత్వాల ఏర్పాటు
- ఎమ్మెల్యే పాయల్ శంకర్

**ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 23:** ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ ప్రజలు చెల్లించే



# ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు

- లోగోను ఆవిష్కరించిన సిఎం రేవంత్
- పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు
- బిసి బిల్లుపై సుప్రీంలో సవాల్‌కు నిర్ణయం
- కెసిఆర్ సవరణతో బిసిలకు తీరని అన్యాయం
- గాంధీభవన్ సమావేశంలో సిఎం రేవంత్ వ్యాఖ్యలు



**హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):** రాహులం చేస్తున్న ఆందోళనకు మద్దతుగా రాష్ట్రంలోనూ ఆందోళనలు నిర్వహిం చాలని నిర్ణయించా రు. ఇకపోతే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం తీసుకుంది. హైకోర్టు తీర్పు నేపథ్యంలో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చించిన నేతలు.. పార్టీపరంగా బీసీలకు 42 శాతం టికెట్లు- ఇవ్వాలని నిర్ణయించారు. శనివారం సాయంత్రం గాంధీభవన్‌లో నిర్వహించిన కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ- సమావేశంలో పలు అంశాలపై నేతలు చర్చించారు. రాష్ట్రస్థాయిలో పెండింగ్‌లో ఉన్న కమిటీల నిర్మాణంపై చర్చించారు. ఏఐసీసీ పిలుపు మేరకు ఓట్ చోరీ, గద్దీ ఛోడ్ ఉద్యమం చేపట్టాలని నిర్ణయిం చారు. ఈ కార్యక్రమానికి సంబంధిం చిన లోగోను ఆవిష్కరిం చారు. యూరియా కొరతపై భారత రాష్ట్ర సమితి, భాజపా చేస్తున్న రాజకీయాలు కూడా నేతల మధ్య చర్చకు వచ్చినట్టు- సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 50 శాతం మించకుండా కేసీఆర్ చట్టం తెచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఈ అడ్డంకిని తొలగించడానికి ఆర్డినెన్స్ తెచ్చామని పీఏసీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. కేసీఆర్ తెచ్చిన చట్టాన్ని సవరించడానికి ఆర్డినెన్సు తెచ్చామని.. దాన్ని

## పర్యావరణహితమైన మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించే ప్రచార పోస్టర్లు రాష్ట అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరణ.



## రాజ్యాంగంపై గౌరవం ఉంటే సుదర్శన్ రెడ్డికే ఓటు వేయాలి..

- బీజేపీ నిరంకుశ పాలనను కట్టడి చేసే సందర్భం ఇదే..
- విలేఖరుల సమావేశంలో ఎంపీ మల్లు రవి సంచలన వ్యాఖ్యలు

**న్యూఢిల్లీ వెలుతురు ఆగస్టు 23:** రాజ్యాంగంపై గౌరవం ఉంటే.. ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డికే ఓటు వేయాలని.. నాగర్‌కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి వ్యాఖ్యానించారు. బీజేపీ నిరంకుశ పాలనను కట్టడి చేసే సందర్భం ఇదేనని స్పష్టం చేశారు. ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా సంచలన కామెంట్స్ చేశారు. 'ఉప రాష్ట్రపతి ఎన్నికలు రెగ్యులర్‌గా



## సల్వా జుడుంపై అది సుప్రీం తీర్పు


- దానిని హోంమంత్రి చదివితే బాగుంటుంది
- ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి



**న్యూఢిల్లీ,ఆగస్ట్23( వెలుతురు):** సల్వా జుడుం తీర్పుపై కేంద్రహోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై ఉప రాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి స్పందిస్తూ అది తాను ఇచ్చినది కాదని, సుప్రీం కోర్టు తీర్పు అని స్పష్టం

## 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

- కనీసం 12 లక్షలకు పథకం పెంచాలి
- మంత్రి పొంగులేటితో ఈటెల రాజేందర్ భేటీ
- మల్కాజిగిరి సమస్యలపై చర్చ



**హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):** బిజెపి ఎంపిలు అయినప్పటికీ.. రాష్ట్ర అభివృద్ధి కోసం అవసరమైన అనుమతులు, నిధులు ఇవ్వాలని

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

- అలా అయితే తెలంగాణలో ఎలా గెలిచారు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శలు



**హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):** బిహార్ ఎన్నికల్లో మంచి వాతావరణం ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, ఆర్జేడీకి ఒక ఎజెండా అంటూ

## మేఘాలయలో డోనర్ ప్రాజెక్టుల పురోగతి భేష్

- పర్వత ప్రాంతాల్లో సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రజలకు అందిస్తుండటం సంతోషం
- మేఘాలయలో ఆకాంక్షిత జిల్లా, బ్లాక్ లో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై కేంద్ర మంత్రి బండి సంజయ్ సమీక్ష
- ఉదయం మేఘాలయ గవర్నర్ విజయకుమార్ తో బండి సంజయ్ మర్యాదపూర్వక భేటీ
- షిల్లాంగ్ లో ఐఐఎం, ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూం, ఐటీ పార్క్ లను సందర్శించిన బండి సంజయ్
- మేఘాలయలో నార్త్ గారూ హిల్స్ జిల్లాలో కేంద్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై సమీక్ష నిర్వహించిన కేంద్రమంత్రి



**మేఘాలయ వెలుతురు ఆగస్టు 23:** ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన డోనర్ (డెవలప్ మెంట్ ఆఫ్ నార్త్ ఈస్టర్న్ రీజియన్) ప్రాజెక్టుల పురోగతి భేష్ అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అభినందించారు. ముఖ్యంగా ఆకాంక్షిత జిల్లాలు, బ్లాక్ లలో (ఆస్పిరేషన్ డిస్ట్రిక్ట్స్) కేంద్ర సంక్షేమ పథకాలు విజయవంతంగా ప్రజలకు అందించేందుకు అధికారులు క్రుషి చేస్తున్నారని పేర్కొన్నారు. మేఘాలయ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈరోజు ఉదయం రాజ్ భవన్ లో గవర్నర్ విజయ్ కుమార్ తో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. అనంతరం షిల్లాంగ్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలపై సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా నార్త్ గారో హిల్స్ జిల్లా లో కేంద్ర ప్రభుత్వ

## ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ప్రజల కోసమే పని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం...

- జహితం, జనసంక్షేమం, ప్రాంతాల అభివృద్ధి కోసమే ఈ పాదయాత్ర కొనసాగుతుంది.
- మంత్రి సీతక్క



**వరంగల్ వెలుతురు ఆగస్టు 23:** ప్రజలకోసం ప్రజా సమస్యల కోసం కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన జనహిత పాదయాత్ర కార్యక్రమం కలిసకట్టుగా సక్సెస్ చేద్దాం... రాబోయె రోజుల్లో 42% రిజర్వేషన్ ప్రక్రియను ఉలొకి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతున్నా... మేడారం మహాజాతకు మా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ప్రత్యేక నిధులతో శాశ్వత నిర్మాణాలకు శ్రీకారం చుట్ట బోతున్నాం... రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయకేతనం ఏగురవేయాలి. వరంగల్ ఉమ్మడి జిల్లాకు సీఎం రేసంత్ రెడ్డి ప్రత్యేకంగా నిధులు

## వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి

- రాష్ట్రం అభివృద్ధికి వారే అడ్డుతగులుతున్నారు
- ప్రతిపక్ష పాత్ర దక్కకపోవడంతో విషం చిమ్ముతున్నారు
- స్వర్ణాంధ్ర సాధనలో ప్రజలు భాగస్వాములు కావాలి
- పెద్దాపురంలో స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో సిఎం చంద్రబాబు

**కాకినాడ,ఆగస్ట్23( వెలుతురు):** వదల బొమ్మాళీ అంటున్న వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేస్తేనే రాష్ట్రానికి భవిష్యత్తు ఉంటుందని సిఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రం బాగు కోసం కూడా పది తరాల ముందు




ఆలోచించాలన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష స్థానం దక్కకపోవడంతో, అందుకే బయట విషం చిమ్ముతున్నారు. కారు కింద సొంత కార్యకర్త పడినా పట్టించుకోరు. నెల్లూరు వెళ్లి మార్ఫింగ్ ఫొటోలతో ప్రచారం చేశారు. అమరావతి మునిగిపోయిందని వైకాపా దుష్ప్రచారం చేస్తోంది. అమరావతికి నిధులు ఇవ్వొద్దని అందరికీ లేఖలు రాశారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా అమరావతిని తయారు చేస్తాం. అమరావతి, విశాఖ,



## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

- రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలు మాఫీ చేయండి
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు కెటిఆర్ లేఖ

**హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):** సిరిసిల్లలోని పవర్ లూమ్ కార్మికులు ఎదుర్కొంటున్న తీవ్ర ఆర్థిక సమస్యలను

## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

- అబద్ధాలతో బురిడీ కొట్టించిన ముసుగు వ్యక్తి
- తవ్వకాలతో పోలీసులను పరుగెత్తించిన భీమా
- అబద్ధమనిచెప్పడంతో అరెస్ట్ చేసిన సిట్



## ఆదాయం తగ్గి..అప్పులు పెరిగాయి

- ఆందోళన కలిగిస్తున్న కాగ్ నివేదికలు
- ఎక్స్ వేదికగా ఆర్థిక పరిస్థితిపై జగన్ విమర్శలు

**అమరావతి,ఆగస్ట్23( వెలుతురు):** ఆంధ్రప్రదేశ్ ఆర్థిక పరిస్థితిపై సోషల్ మీడియా వేదికగా మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ఎక్స్ లో స్పందించిన ఆయన.. ఆదాయాలు తగ్గిపోయి, అప్పులు పెరగటంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.. కాగ్ నివేదికలపై ఎక్స్ లో ట్వీట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు భారీగా తగ్గి, అప్పులు పెరిగి పోతున్నాయి.. కూటమి ప్రభుత్వ విధానాలతోనే ఈ



## ఓట్ చోరీపై రాష్ట్రంలోనూ నిరసనలు

గవర్నర్ కేంద్రానికి పంపారని తెలిపారు. ఎట్టిపరిస్థితుల్లో బీసీలకు మేలు జరగాల్సిందేనని సీఎం అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబడాలన్న సీఎం రేవంత్.. కేసీఆర్ తెచ్చిన చట్టం ప్రకారం బీసీలకు ఒక్క శాతం రిజర్వేషన్ కూడా రాదన్నారు. 90 రోజుల్లో రాష్ట్రపతి బిల్లులను ఆమోదించాలన్న అంశంపైన సుప్రీం కోర్టులో మన రాష్ట్ర వాదనలు వినిపించడం కోసం ఇద్దరు న్యాయవాదులను నియమించామని సీఎం చెప్పారు. అందులోనే రాష్ట్రపతి దగ్గర ఉన్న మన బీసీ బిల్లు అంశం ప్రస్తావనకు వస్తుందని చెప్పారు. విడిగా సుప్రీం కోర్టుకు వెళ్తే కేసు లిస్ట్ కావడానికి చాల సమయం పడుతుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్, బీజేపీ కలిసి యూరియా కొరత పైన డ్రామాలు ఆడుతున్నాయని సీఎం విమర్శించారు. యూరియా ఇచ్చే పార్టీకే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో మద్దతు ఇస్తానని కేటీఆర్ అనడంలోనే వాళ్ల తీరు అర్థం అవుతుందని సీఎం ఎద్దేవా చేశారు. యూరియా కోసం నాలుగు సార్లు కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్ ను కలిశానని.. యూరియా పంపిణీ పైన క్షేత్రస్థాయిలో మానిటరింగ్ ను పెంచాలని సీఎం అన్నారు.సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నేతలు వీహెచ్, జానారెడ్డి తదితరులు పాల్గొన్నారు

## అధికారులు ప్రజల కోసం నిష్పక్షపాతంగా పనిచేయాలి

ట్యాక్స్ లతోనే తో జీతాలు తీసుకునే అధికారులు ప్రజలకు నిష్పక్షపాతంగా సేవలందించాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ సూచించారు. ప్రజలు ఓట్లు వేస్తే ప్రభుత్వాలు ఏర్పడతాయని అలాంటప్పుడు ప్రజల కోసం పనిచేయాలే తప్ప ఏ రాజకీయ పార్టీకి, నాయకుని కోసం పని చేయవద్దని పేర్కొన్నారు. ఆదిలాబాద్ జెడ్పీ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం, ఇందిరమ్మ ఇండ్ల ప్రొసెడింగ్ కాపీల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ అర్బన్ మండలంలో 85, రూరల్ లో 205, మావల మండలంలో 48 మంది లబ్ధిదారులకు ఇండ్ల నిర్మాణ ప్రొసెడింగ్ కాపీలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ రాష్ట్రం నుండి పేదల ఇండ్ల కోసం ఎన్ని ప్రతిపాదనలు వచ్చిన వాటిని మంజూరు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. రాజకీయ పార్టీలు, ప్రభుత్వాలు, నాయకులు వస్తుంటారు పోతుంటారని, కానీ ఉద్యోగం సాధించిన తర్వాత పదవి విరమణ పొందే వరకు ప్రభుత్వ ఉద్యోగి ప్రజల కోసం పనిచేయాలని కోరారు. ప్రభుత్వం అంటేనే ప్రజలని, ప్రజల నుండి వచ్చే ట్యాక్స్ ల రూపంలో వచ్చే నిధులతోనే సంక్షేమ పథకాలు అమలు అవుతాయని అన్నారు. కావున రాజకీయాలతో సంబంధం లేకుండా చిట్ట చివర ఉన్న పేదలకు సంక్షేమ పథకాలు అందించే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. ఇప్పుడే ప్రభుత్వ లక్ష్యాలు సైతం నెరవేరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## పర్యావరణహితమైన మట్టి గణేష్ విగ్రహాలను ప్రోత్సహించే ప్రచార పోస్టర్లు రాష్ట్ర అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ ఆవిష్కరణ.

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**

27-8-2025 నుండి ప్రారంభమయ్యే గణేష్ చతుర్థి వేడుకల సందర్భంగా పర్యావరణ అటవీ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ప్రజలు మట్టి గణపతులను మాత్రమే పూజించాలని కోరారు. ప్రతి ఒక్కరు ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల నుండి మట్టి విగ్రహాల వైపు మారాలని ఆమె ప్రజలను అభ్యర్థించారు. "మట్టి గణేష్ విగ్రహాలను తయారు చేసి పూజలు చేద్దాం. నీటి వనరులలో నుండి మట్టిని ఉపయోగించి మట్టి విగ్రహాలను తయారు చేసి పూజ చేసిన తర్వాత నీటి వనరులలోనే వాటిని తిరిగి నిమజ్జనం చేయాలని" తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి (టీజీపీసీబీ) మట్టి గణేష్ విగ్రహాలపై ప్రచార పోస్టర్లను శనివారం సచివాలయంలో విడుదల చేస్తూ మంత్రి సురేఖ అన్నారు. పూజలలో ఉపయోగించే పూలు, మూలికలను కంపోస్ట్ చేయాలని... బయోడిగ్రేడబుల్ కాని పదార్థాలను నీటి వనరులలో వేయకూడదని ఆమె ప్రజలను కోరారు. 2025 గణేష్ చతుర్థి సంబంధించి టీజీపీసీబీ మట్టి గణేశ విగ్రహాల ప్రచారం కోసం పాఠశాల, కళాశాల విద్యార్థుల కోసం మట్టి విగ్రహాల తయారీపై శిక్షణ కేంద్రాలు నిర్వహించడం, ఆటోలపై పోస్టర్లను ప్రదర్శించడం, దేవాలయాలలో ప్రదర్శనలు, జీ హెచ్ ఎం సి ప్రాంతం మరియు జిల్లాల్లో 3.24 లక్షలు కు పైగా మట్టి విగ్రహాల పంపిణీ వంటి అనేక పర్యావరణ అవగాహన కార్యక్రమాలు చేపట్టడాన్ని మంత్రి అభినందించారు. టీజీపీసీబీ సభ్య కార్యదర్శి జీ. రవి, చీఫ్ ఇంజనీర్ రఘు, సీనియర్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సల్వా జుడుంపై అది సుప్రీం తీర్పు

చేశారు.కేంద్ర హోంమంత్రితో ఈ విషయంపై నేరుగా చర్చకు దిగాలని అనుకోవడం లేదు. గతంలో ఆ తీర్పు నేనే రాశాను. కానీ, అది నా తీర్పు కాదు.. సుప్రీం కోర్టు ఇచ్చినది. 40 పేజీల ఆ తీర్పును అమిత్ షా చదవాలని ఆశిస్తున్నా. ఒకవేళ అది చదివి ఉంటే ఆ వ్యాఖ్యలు చేసి ఉండేవారు కాదు. ఇదే నేను చెప్పదలుచుకున్నా. ఇంతటితో ఈ చర్చను ఆపేద్దాం అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. దేశ ప్రజాస్వామ్యంలో లోటు కనిపిస్తోందని, రాజ్యాంగం కూడా సవాళ్లు ఎదుర్కొంటోందని ఇండియా కూటమి తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఎంపిక చేయడాన్ని గౌరవంగా భావిస్తున్నానని చెప్పిన జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి కులగణన అవసరమని ఓ ఇంటర్వ్యూలో అభిప్రాయ పడ్డారు. తెలంగాణలో కులగణనకు సంబంధించి ఆయన చొరవ తీసుకున్నారు. కుల గణనపై మాట్లాడుతూ.. సామాజిక ఆర్థిక విధానాల రూపకల్పన కోసం దీనిని చేపట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా విపక్షాలు ఏకగ్రీవంగా ఎంపికచేయడం గౌరవంగా భావిస్తున్నా. ఇది 64శాతం ప్రజల ప్రాతినిధ్యాన్ని సూచిస్తోంది. ఉపరాష్ట్రపతి ఎన్నిక అనేది ఇద్దరు అభ్యర్థుల మధ్య పోటీ కాదు, రెండు భావజాలాల మధ్య పోటీ-. ప్రజాస్వామ్యం అంటే పరస్పర చర్చ మాత్రమే. వ్యక్తులు, వారి ఆలోచనల మధ్య సంఘర్షణ కాదు. జాతీయ అంశాలపై గతంలో అధికార, విపక్ష పార్టీలు సమన్వయం చేసుకునేవి. దురదృష్టవశాత్తు ఇప్పుడది కనిపించడం లేదు. పార్లమెంటు కార్యకలాపాలకు సభ్యులు అప్పుడప్పుడు 'అంతరాయం' కలిగించడం కూడా ఒక విధమైన నిరసన మాత్రమే. అయితే, ప్రజాస్వామ్య పక్రియలో అది అంతర్భాగంగా మారకూడదు. ఒకప్పుడు లోటు- ఆర్థిక వ్యవస్థ గురించి చర్చ జరిగేది. కానీ, ఇప్పుడు మాత్రం ప్రజాస్వామ్యంలో లోటు- గురించి మాట్లాడుకుంటున్నాం. భారత్ ప్రజాస్వామ్య దేశం కాదని అనడం లేదు. ఇప్పటికీ మనది రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామ్యమే. అయితే, ప్రస్తుతం అది ఒత్తిడికి గురవుతోందని భావిస్తున్నా అని జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఓట్ చోర్ ఆందోళన మూర్ఖత్వం

ఏమీ లేదని విమర్శించారు. రాహుల్‌గాంధీ ఏం మాట్లాడుతున్నారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు ఆందోళన చేస్తున్నారో తెలియరకాంగ్రెస్ వారే గదరగోళానికి గురవుతున్నారని అన్నారు. ఓట్ చోరీ అయితే తెలంగాణ, కర్నాటకల్లో ఎలా విజయం సాధించారని అన్నారు. బిహార్‌లో ఇల్లీగల్ ఓట్లు- ఎక్కువ ఉన్నాయి. హైదరాబాద్‌లో డబుల్ ఓట్లు ఉన్నాయి.. ఇది దేశవ్యాప్తంగా ఉన్న సమస్య. హిమాచల్ ప్రదేశ్, తెలంగాణలో కాంగ్రెస్ ఎలా గెలిచింది.. దొంగ ఓట్లతోనా? తీవ్రమైన నేరాల్లో ఉన్న సీఎం, మంత్రులు, కేంద్ర మంత్రులు రాజీనామా చేయాల్సిందే. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల అంశాన్ని సీరియస్‌గా తీసుకున్నాం. కాళేశ్వరం ప్రాజెక్టుపై సీబీఐ విచారణ జరగాల్సిందే. గతంలో దీనిపై కాంగ్రెస్ లేఖ రాసింది.. ఇప్పుడు మౌనంగా ఉందని కిషన్‌రెడ్డి తెలిపారు. బిఆర్‌ఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వాడుతున్న భాష పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను సైంధవుడు అని అన్నారని ఆయన తెలిపారు. కళ్ళు పీకి గోలీలు ఆడుకుంటానని, తొండలు పెడతామని, పేగులు తీసి మెడలో వేసుకుంటానని, హవులగా.. ఇలా రకరకాలుగా పరస్పర విమర్శలు చేయడం భావ్యం కాదన్నారు. తాను ఆర్‌ఎస్‌ఎస్ స్క్రిప్ట్ చదువుతున్నానని కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి వ్యాఖ్యానించడాన్ని ఆయన ప్రస్తావిస్తూ తాను ఆర్‌ఎస్‌ఎస్ కాబట్టి చదువుతానని అన్నారు. ఇది తెలంగాణ భాష కాదన్నారు. రాజకీయాల్లో శత్రువులు ఉండరాదని, ప్రత్యర్థులు మాత్రమే ఉండాలని కిషన్ రెడ్డి అభిప్రాయపడ్డారు.

## ప్రతిపక్షంలో ఉన్నా అధికారంలో ప్రజల కోసమే పని చేయడమే కాంగ్రెస్ లక్ష్యం...

కేటాయిస్తున్నారు. పేదలు అభివృద్ధి చెందాలంటే ఇందిరమ్మ పాలనతోనే సాధ్యం. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్ ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి తో పాటు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర జిల్లా బ్లాక్ మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగంపై గౌరవం ఉంటే సుదర్శన్ రెడ్డికే ఓటు వేయాలి..

జరిగేవి కావు. జగదీప్ ధన్‌ఖడ్ అనూహ్యంగా రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక జరుగుతోంది. ఆయన రాజీనామా కూడా ఈ సెషన్ జరిగే సమయంలోనే జరిగింది. ఇప్పుడున్న నేపథ్యం ఏంటంటే.. బీజేపీ, మోదీ ప్రభుత్వం ప్రజాస్వామ్య విలువలకు పూర్తిగా తిలోదకాలిచ్చింది. రాజ్యాంగం మీద దాడి చేస్తోంది. పార్లమెంట్‌లో 120 గంటల చర్చ జరగాల్సి ఉండగా.. దాదాపు 100 గంటలు చర్చ చేయలేదు. కేవలం 30 గంటలు మాత్రమే చర్చలు జరిగేలా చేశారు. దీంట్లో కూడా ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానం చెప్పలేదు. ఆపరేషన్ సింధూర్‌పై వారం రోజులు సాగదీశారు. మొదటి రోజు జాతీయ గీతం ఆలపించిన తర్వాత ప్రధాని వెళ్లిపోయారు. ఆ తర్వాత వారం రోజులకు వచ్చారు' అని మల్లు రవి విమర్శించారు. 'బీహార్‌లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ జరుగుతోంది. దీనిపైనా చర్చ జరగాలని అంతా కోరాం. కానీ.. పార్లమెంట్ వాయిదాలతోనే గడిచిపోయింది. బీహార్‌లో ఓట్ల గురించి దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఆధార్ చూపిస్తే.. ఓటర్ లిస్టులో ఉంచాలని సుప్రీం కోర్టు స్పష్టం చేసింది. వ్యక్తుల పూర్తి వివరాలు ఆధార్‌లో ఉంటాయి. కానీ.. పద్ధతి ప్రకారం.. పాత ఓట్లను తొలగించారు. ఈ ఇష్యూలపై చర్చ జరగలేదు. రాజ్యాంగం ప్రకారం.. 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు ఉండాలి. కానీ.. ఇప్పుడు బీజేపీ కోసం ఎన్నికల కమిషన్ ఇష్టప్రకారం ఓట్లను తొలగిస్తోంది. దీనిపై రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారు. పాదయాత్ర చేస్తూ.. అవగాహన కల్పిస్తున్నారు. ఓట్ల అంశంపై కొందరుపై సుప్రీం కోర్టుకు వెళ్లారు. దీంతో ఈ అంశంపై దేశ వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. ఎన్నికల కమిషన్ కూడా బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలు ఉన్నాయి' అని మల్లు రవి వ్యాఖ్యానించారు. 'బీహార్ తోపాటు.. ఇతర రాష్ట్రాల్లోనూ ఇండియా కూటమికి అనుకూలంగా పరిస్థితులు ఉన్నాయి. కానీ.. ఈ ఓట్ల చోరీ ద్వారా బీజేపీకి అనుకూలంగా మార్చుకుంటున్నారు. ఈ విషయం ఇప్పుడు దేశ ప్రజలకు తెలిసింది. దీంతో అటు బీహార్‌లో ఇటు లోక్ సభ ఎన్నికల్లోనూ బీజేపీకి గెలుపు సాధ్యం కాదు. ఈ నేపథ్యంలోనే రాహుల్ గాంధీ పాదయాత్రకు విశేష స్పందన వస్తోంది' అని వివరించారు మల్లు రవి. 'ఉప రాష్ట్రపతి అభ్యర్థి సుదర్శన్ రెడ్డి నక్సలైట్లకు సపోర్ట్ అని.. ఆయనకు ఓటు వేస్తే.. నక్సలైట్లకు వేసినట్టేనని హోంమంత్రి అమిత్ షా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఉప రాష్ట్రపతి అభ్యర్థిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయొచ్చా.. దీని ద్వారా కూడా లబ్ధి పొందాలని అమిత్ షా చూస్తున్నారు. కానీ.. నిజాలు ఏంటో ప్రజలకు తెలుసు. అప్పట్లో వచ్చిన తీర్పు సుప్రీం కోర్టుది. అది సుదర్శన్ రెడ్డి వ్యక్తిగత నిర్ణయం, ఆలోచన కాదు. అప్పుడు ఆయన రాజ్యాంగం ప్రకారం నడుచుకున్నారు. ఆ తీర్పును అమిత్ షా పూర్తిగా చదివారో లేదో తెలియదు. సుదర్శన్ రెడ్డి నక్సలైట్లకు సపోర్ట్ చేస్తారనేది పూర్తిగా అవాస్తవం' అని మల్లు రవి స్పష్టం చేశారు. 'నక్సలైట్లు వేరే దేశం నుంచి ఇక్కడికి రాలేదు. వారు చెప్పేది.. ప్రజలకు న్యాయం చేయాలనే. కానీ ప్రస్తుత విధానాల ద్వారా ప్రజలకు న్యాయం జరగడం లేదని నక్సలైట్లు హింసావాదాన్ని ఎంచుకున్నారు. హింసకు మేము వ్యతిరేకం. మేము హింసను ప్రోత్సహించడం లేదు. ఆయుధాల ద్వారా వారు అనుకున్న లక్ష్యం నెరవేరదని మేము చెబుతున్నాం. కానీ.. అభద్రతా భావంతోనే బీజేపీ ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తోంది. కేవలం ఎన్నికల్లో విజయం కోసం బీజేపీ బురదజల్లే రాజకీయం చేస్తోంది. ఇది సరికాదు. ఈ ఎన్నికల్లో విప్ ఉండదు. కాబట్టి.. అందరూ స్వేచ్ఛగా ఓటు వేసే అవకాశం ఉంది. అందుకే బీజేపీకి భయం పట్టుకుంది' అని మల్లు రవి వ్యాఖ్యానించారు. 'చంద్రబాబు, నితీష్ కుమార్ బీజేపీకి సపోర్ట్ చేస్తున్నారు. వారు కూడా ఇటీవల పార్లమెంట్ నడిపిన విధానాన్ని గమనించాలి. రాజ్యాంగంపై గౌరవం ఉన్నవారంతా సుదర్శన్ రెడ్డికి ఓటు వేయాలి. రామ్‌మనోహర్ లోహియా సిద్ధాంతాలను నమ్మిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి. రాజ్యాంగాన్ని రక్షించాల్సిన అవసరం ఉందనిభావించి.. ఇండియా కూటమి సుదర్శన్ రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. ఆయన గెలుపు కోసం మేము అన్ని పార్టీల మద్దతు కోరతాం. ఈ సందర్భాన్ని బట్టి ఎన్నికలు జరుగుతాయి. ఊహించని ఫలితాలు వస్తాయి. బీజేపీ రాజ్యాంగంపై దాడి చేస్తోంది. అందుకే ఎంపీలు బీజేపీ ప్రతిపాదించిన అభ్యర్థిని ఓడించాలని చూస్తున్నారు. ఇందుకు నిదర్శనం ఇటీవల జరిగిన కాన్‌స్టిట్యూషన్ క్లబ్ ఎన్నికలే. ఈ ప్రభుత్వ నిరంకుశ పాలనను కట్టడి చేయాలంటే.. ఇదే సరైన సమయం' అని వివరించారు ఎంపీ డా.మల్లు రవి

## మేఘాలయలో డోనర్ ప్రాజెక్టుల పురోగతి భేష్

ప్రాయోజిత కార్యక్రమాల పనితీరుపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లాతోపాటు ఆకాంక్షిత బ్లాక్ గా ఎంపికైన ప్రాంతాల్లో కేంద్ర ప్రాయోజిత సంక్షేమ పథకాల అమలు తీరును కేంద్ర మంత్రి అడిగి తెలుసుకున్నారు. నార్త్ గారో హిల్స్ జిల్లాలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై స్థానిక కలెక్టర్ కలెక్టర్ అభిషేక్ షైనీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మంత్రికి వివరించారు. మోదీ ప్రభుత్వం వచ్చాక కేంద్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పట్ల మేఘాలయ ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని పలువురు అధికారులు కేంద్రమంత్రికి వివరించారు. పర్వత ప్రాంతాల్లో కూడా కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రజలకు అందిస్తున్న అధికారులను సంజయ్ కుమార్ ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి



మాట్లాడుతూ నరేంద్ర మోదీ ప్రభుత్వం ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసి ఇప్పటిదాకా రెండు లక్షల కోట్ల రూపాయల నిధులను వెచ్చించిందని ఆయన వివరించారు. 2014 కు పూర్వం ఈశాన్య రాష్ట్రాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని అన్నారు. మేఘాలయ చీఫ్ సెక్రటరీ షకీల్ అహ్మద్ పలువురు ఐఏఎస్ అధికారులు కేంద్రమంత్రితో సమీక్షలో పాల్గొన్నారు. అంతకుముందు మేఘాలయ రాజధాని షిల్లాంగ్ లో పలు ప్రాజెక్టులను సంజయ్ కుమార్ సందర్శించారు. న్యూ షిల్లాంగ్ లోనీ వైద్య సంస్థ అయినటువంటి %చీజు×+ు=×మీూ% నేగ్రిమ్స్ ఆయుర్వేద వైద్య సంస్థ అయిన %చీజు×ూు% (నియా), స్టాఫ్ట్ వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా (%ూూ×%) పార్కును సందర్శించారు. ఐటీ పార్కులో కార్యకలాపాలను నిర్వర్తిస్తున్న ఐ మెరిట్, 24/7. ఏఐ లాంటి పలు కంపెనీల ప్రతినిధులతో కేంద్ర మంత్రి ముచ్చటించారు. స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తున్న కంపెనీలను కేంద్ర మంత్రి అభినందించారు అనంతరం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను సందర్శించి ఆ సంస్థ పనితీరు ను పరిశీలించారు నిర్మాణంలో ఉన్న ఐఐఎం తో సహా పలు ప్రాజెక్టుల పురోగతిని కూడా అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## వైకాపా భూతాన్ని పూర్తిగా భూస్థాపితం చేయాలి

తిరుపతిని మహానగరాలుగా మారుస్తాం అన్నారు పెట్టుబడులు పెట్టేందుకు వస్తే ఎవరైనా ఆహ్వానిస్తారు. వైకాపా నేతలు మాత్రం పెట్టుబడిదారులను బెదిరిస్తారు. వైకాపా హయాంలో నకిలీ వ్యక్తులకు దివ్యాంగుల పింఛన్లు ఇచ్చారు. పింఛన్లు అర్హులకే అందాలి.. అనర్హులకు కాదు. రాష్ట్ర ప్రతిష్ఠ దెబ్బతీసేలా విషప్రచారం చేస్తున్నారు. మనది విజన్ రాజకీయం.. వాళ్లది క్రిమినల్ రాజకీయం అని చంద్రబాబు వైకాపా తీరుపై మండిపడ్డా. స్వర్ణాంధ్ర కావాలంటే ప్రజల ఆలోచనా విధానం మారాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రజల సహకారం, భాగాస్వామ్యంతోనే దీనిని సాధించగలమని అన్నారు. కాకినాడ జిల్లా పెద్దాపురంలో నిర్వహించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర సభలో సీఎం పాల్గొన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. దీనిని విస్మరించడం వల్లనే అంటు- వ్యాధులు వస్తున్నాయని అన్నారు. ఇందుకు ప్రధాన కారణం చెత్త, అపరిశుభ్రత అన్నారు. గత వైకాపా ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది గానీ.. చెత్త మాత్రం తీయలేదు. ప్రజారోగ్యాన్ని వైకాపా ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. అక్టోబరు 2 నాటికి అన్ని మున్సిపాలిటీల్లో చెత్తాచెదారం తొలగిస్తాం. గత ప్రభుత్వంలో అరాచకాన్ని సృష్టించారు. సంక్షేమం, అభివృద్ధి రెండు కార్యక్రమాలు చేస్తున్నాం. ప్రతి ఒక్కరి ఆదాయం పెరిగి.. ఆరోగ్యంగా ఉండాలనేదే నా ఏకైక కోరిక. మన ఆలోచనలు ఎప్పుడూ స్వచ్ఛంగా ఉండాలి. ఈ ప్రపంచంలో ఏదీ వృథా కాదు.. చెత్త నుంచి సంపద సృష్టించొచ్చు. ఈ-వేస్ట్‌ను రీసైక్లింగ్‌కు పంపేలా ఆలోచనలు చేస్తున్నాం. పేదవాడి ఆరోగ్యం కోసం అన్ని చర్యలు తీసుకుంటున్నాం. పెద్దాపురంలో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తాం అని చంద్రబాబు హామీ ఇచ్చారు. సంపద సృష్టించడం.. ఆదాయాన్ని పెంచడం మాకు తెలుసు. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు చేస్తే దీర్ఘకాలం కొనసాగదు. నేను సూపర్ సిక్స్ అంటే సాధ్యం కాదన్నారు.. చేసి చూపించాం. సూపర్ సిక్స్ సూపర్ హిట్ అయ్యింది. అన్నదాత సుఖీభవ కింద రైతులకు ఎప్పటికప్పుడు వారి ఖాతాల్లో నగదు జమచేస్తున్నాం. రాష్ట్రంలో 40వేల హెయిర్ కటింగ్ సెలూన్లకు ఉచిత విద్యుత్ ఇస్తున్నాం. ఉచిత బస్సు ప్రయాణంతో మహిళలు చాలా ఆనందంగా ఉన్నారు. ఏటా 3 గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. అన్ని వర్గాలకు మేలు చేసేందుకు కృషి చేస్తున్నాం. పీ-4 ద్వారా పేదప్రజలను ఆదుకుంటు-న్నాం. పేదలపై పన్నుల భారం తగ్గించాలని కేంద్రం యోచిస్తోందని సీఎం తెలిపారు. వైకుంఠపాళి ఆటలు మన రాష్ట్రానికి వద్దు. మనకు అభివృద్ధి కావాలి.. పేదరికం పోవాలి. పేదవాళ్లకు సాయం చేసేందుకు మార్గదర్శులు ముందుకు రావాలి. పెద్దాపురం నియోజకవర్గ సమస్యలన్నీ పరిష్కరిస్తాం. ఎన్నికల ముందు పింఛన్లు పేరుతో ఎండల్లో తిప్పి వృద్ధుల మరణానికి కారణమయ్యారు. కూటమి ప్రకటించిన సూపర్ సిక్స్ హామీలను ఎగతాళి చేశారని, వాటిని అమలు చేయడం సాధ్యం కాదన్నారని, అయితే తాము వాటిని అమలు చేసి చూపించామని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో ప్రతిఒక్కరి మొహంలో ఆనందం చూడాలని కోరుకుంటు-న్నట్టు- తెలిపారు. ప్రభుత్వం చెత్తపై పన్ను వేసింది కానీ చెత్త ఎత్తే కార్యక్రమం చెయ్యలేదు. కూటమి ప్రభుత్వం ఏడు నెలలుగా ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఇంట్లో చెత్త బయట పడేయటం వలన అంటూ వ్యాధులు ప్రబలుతున్నాయి. అక్టోబర్ రెండో తేదీలోపు 85టన్నుల చెత్తను సేకరిస్తాం. టీ-డీపీ, జనసేన, బీజేపీ కలిసి ఏర్పాటు-చేసిన కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తోంది. 2047 నాటికి రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరి మొహంలో ఆనందం చూడాలి

## సిరిసిల్ల కార్మికులను ఆదుకోండి

పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. పవర్ లూమ్ కార్మికులపై పడుతున్న రూ.35.48 కోట్ల బ్యాక్ బిల్లింగ్ బకాయిలను మాఫీ చేసి, వారికి రావాల్సిన రూ.101.77 కోట్ల విద్యుత్ సబ్సిడీని వెంటనే విడుదల చేయాలన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాశారు. సిరిసిల్ల ప్రాంతం పవర్ లూమ్ పరిశ్రమకు ప్రసిద్ధి చెందిందని, ఇక్కడ సుమారు 25 వేల పవర్ లూమ్‌లు నడుస్తున్నాయని లేఖలో కేటీ-ఆర్ వివరించారు. మారిన మార్కెట్ పరిస్థితులతో బతకలేక ఆత్మహత్యలే శరణ్యం అనుకున్న సిరిసిల్ల నేతన్నల తలరాత మార్చేందుకు తమ హయాంలో బతుకమ్మ చీరల పథకం తీసుకొచ్చామన్నారు. బతుకమ్మ చీరల ఆర్డర్ తో సిరిసిల్ల నేతన్నలకు చేతినిండా పని దొరకడంతో పాటు స్థిరమైన ఆదాయం లభించిందని తెలిపారు. అయితే ప్రస్తుతం పవర్ లూమ్ యూనిట్లు- ఎదుర్కొంటున్న సమస్యలు కార్మికులను తిరిగి ఆత్మహత్యల వైపు నెడుతున్నాయని కేటీ-ఆర్ ఆందోళన వ్యక్తం చేశారు. కుటీర పరిశ్రమల కేటగిరీ కింద 50 శాతం విద్యుత్ టారిఫ్ సబ్సిడీ పొందుతున్న యూనిట్లు-, అవగాహన లోపంతో ఎస్ఎస్ఐ యూనిట్లుగా మారడంతో ఇండస్ట్రీ-÷-ర3 కేటగిరీ కిందకు వచ్చాయని కేటీఆర్ వివరించారు. ఈ క్రమంలో హైకోర్టు ఆదేశాల మేరకు 127 ఎస్ఎస్ఐ యూనిట్లకు, అలాగే 191 ఇతర యూనిట్లకు మొత్తం రూ.35.48 కోట్లు- బ్యాక్ బిల్లింగ్ బకాయిలు పడ్డాయని తెలిపారు. ఈ భారీ మొత్తాన్ని చెల్లించే స్థితిలో కార్మికులు లేరని, ఫలితంగా వారికి పవర్ లూమ్స్ నడపడం కష్టంగా మారిందన్నారు. పవర్ లూమ్స్‌కు ప్రభుత్వం నుంచి రావాల్సిన రూ.101.77 కోట్ల సబ్సిడీ విడుదల కాకపోవడంతో, సిరిసిల్ల కో-ఆపరేటివ్ ఎలక్ట్రిక్ సప్లయ్ సొసైటీ తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని కేటీఆర్ తెలిపారు. టీ-జీఎన్‌పీడీసీఎల్‌కు చెల్లించాల్సిన విద్యుత్ కొనుగోలు ఖర్చులను కూడా చెల్లించలేకపోతున్నదని వివరించారు. నేత కార్మికులను ఆదుకోవడానికి, వారి జీవనోపాధిని కాపాడటానికి ప్రభుత్వం వెంటనే స్పందించాలని కేటీ-ఆర్ కోరారు. బకాయిలను మాఫీ చేసి, సబ్సిడీలను విడుదల చేసి నేతన్నల జీవితాల్లో వెలుగులు నింపాలని డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు కేటీఆర్ విజ్ఞప్తి చేశారు.

## ఆదాయం తగ్గి..అప్పులు పెరిగాయి

పరిస్థితి ఏర్పడిందని ఆరోపించారు.. ఆదాయాలు తగ్గి, అప్పులు పెరిగిపోతున్న ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పునరాలోచన చేయాలని హితవు చెప్పారు.. అన్ని స్థాయిల్లో పెరిగిన అవినీతిని అరికట్టాలని సూచించారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదికలు ఆందోళన కలిగిస్తున్నాయి. 2019-24 మధ్య మా ప్రభుత్వంపై టీ-డీపీ, జనసేన పార్టీలు పదేపదే అబద్ధాలు చెప్పాయి. రాష్ట్రంలో ఆదాయ వృద్ధి తగ్గిందనీ, అభివృద్ధి అనేదే లేదని తప్పుడు ప్రచారం చేశాయి. తాము అధికారంలోకి వస్తే సంపద సృష్టిస్తామంటూ కూటమి నేతలు నమ్మబలికారు. కానీ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్ర ఆదాయాలు భారీగా తగ్గాయని పేర్కొన్నారు జగన్.. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వ సొంత ఆదాయాలు కేవలం 3.08 శాతం మాత్రమే పెరిగాయని తెలిపారు జగన్.. కేంద్ర ప్రభుత్వ ఆదాయాల వృద్ధి 12.04 శాతం పెరగగా, ఏపీ ఆదాయం భారీగా తగ్గిపోయిందన్న ఆయన. కూటమి ప్రభుత్వం చెప్పినట్టు- నిజంగానే ఏపీ ఆర్థిక వృద్ధి 12.02 శాతం ఉంటే, మరి ఆదాయం పెరుగుదల 3.08 శాతం దగ్గరే ఎందుకు ఆగిపోయింది? అని ప్రశ్నించారు.. గతేడాదితో పోల్చితే ఈఏడాది కొంత ఆశాజనకంగా ఉంటుందనుకుంటే మొదటి నాలుగు నెలల్లో కూడా అదే పరిస్థితి నెలకొంన్న ఆయన.. ప్రజల్లో కొనుగోలు శక్తి కూడా బాగా తగ్గిపోయిందన్నారు.. కూటమి ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఆదాయాల వృద్ధి పది శాతం ఉండాల్సి ఉండగా, కేవలం 2.39 శాతం మాత్రమే ఉంది. మా హయాంలో అన్ని రకాల అప్పులు కలిపి రూ.3,32,671 కోట్లు- మాత్రమే.. కానీ, టీ-డీపీ కూటమి ప్రభుత్వం ఈ 14 నెలల్లోనే ఏకంగా రూ. 1,86,361 కోట్లు- అప్పు చేసింది.. అంటే మా ఐదేళ్ల హయాంలో చేసిన అప్పుల్లో ఇప్పటికే 56 శాతం చేశారని పేర్కొన్నారు..

## 5 లక్షలతో పేదల ఇంటి నిర్మాణం అసాధ్యం

కేంద్రాన్ని కోరుతున్నామని మల్కాజ్‌గిరి ఎంపి ఈటెల రాజేందర్‌అన్నారు. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు విషయంలో ఆయన శనివారం సచివాలయంలో గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణకు కేంద్రం నుంచి ఎక్కువగా నిధులు రావాలని తాము కోరుకుంటామన అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో తమను సంప్రదించలేదని పేర్కొన్నారు. తమ దృష్టికి వచ్చిన కొందరు పేదల జాబితాను మంత్రికి అందించామని తెలిపారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పథకం కింద ఇంటి నిర్మాణం రూ.5 లక్షలతో పూర్తి కావడం లేదని, కనీసం రూ.12 లక్షలు ఇవ్వాలని కోరారు. నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు కేటాయించకపోవడంతో వాటిలో దొంగలు పడుతున్నారని అన్నారు. జవహర్‌నగర్‌లో మాజీ సైనికోద్యోగులకు సంబంధించిన భూముల్లో 30 ఏళ్ల క్రితం నిర్మించిన ఇళ్లను కూల్చడం సరికాదని ఈ-టె-ల స్పష్టం చేశారు. మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపు, సమస్యలను పరిష్కరించడానికి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తాజాగా రాష్ట్ర మంత్రితో భేటీ- అయ్యారు. ఈ సందర్భంగా సెక్రటేరియట్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసిన ఆయన సమస్యలపై వివరణాత్మక చర్చ నిర్వహించారు. మల్కాజిగిరి ఎంపీ పరిధిలో పేదలకు కేటాయించాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో సమస్యలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. గతంలో తప్పిపోయిన పేదల జాబితాను మంత్రి పొంగులేటికి అందించినప్పటికీ, ఇప్పటివరకు కేటాయింపులు సక్రమంగా జరిగేవి లేవని, అలాటెమెంట్ ప్రక్రియ పూర్తి కాకపోవడంతో భూములు దొంగల పుటకు చేరుతున్నాయని చెప్పారు. అలాగే, ఐదు లక్షల రూపాయలతో పేదవాడు ఇల్లు కట్టే పరిస్థితి కుదరదని, నిజానికి కనీసం 12 లక్షలుగా ఖర్చు ఉంటు-ందని ఈటల రాజేందర్ వివరించారు. జవహర్ నగర్‌లో ఉన్న భూములు ప్రభుత్వానికి సంబంధం లేకుండా, మాజీ డిఫెన్స్ అధికారులకు కేటాయించబడినందుకు విమర్శలు వ్యక్తం చేశారు. 30 ఏళ్లు ‌గా ఉన్న ఇండ్లను కూల్చడం కరెక్ట్ కాదని, 60-80 గజాల భూముల్లో ఇళ్ళు నిర్మించినవారు.

కటిక పేదలే కాక ధనవంతులైనవారే కాదని అన్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబును కలిసే అవకాశం లేకపోవడంతో ఉఈ సమావేశం ఏర్పాటు-చేయలేకపోవడంపై బాధ వ్యక్తం చేశారు. ఇళ్ల నిర్మాణానికి కేంద్రం నేరుగా సహకరించకపోవడం, అవసరమైతే కేంద్రంతో చర్చలు చేస్తామనే వైపు ఆయన వెల్లడించారు. కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాల మధ్య వ్యవహారాల్లో నియమాలు, బాధ్యతలపై కూడా ఈటల రాజేందర్ స్పష్టత ఇచ్చారు. రాష్ట్ర మంత్రులు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరాన్ని గూర్చి, కేంద్రంపై మాత్రమే ఒత్తిడి చూపడం సరైనదా కాదని పేర్కొన్నారు. అంతేకాక, ఈటల రాజేందర్ ఉప రాష్ట్రపతి అభ్యర్థి కోసం పార్టీలు ఓట్ల కోసం అభ్యర్థన చేయాలని సూచించారు. ఈ భేటీ-, మల్కాజిగిరి పార్లమెంట్ పరిధిలోని పేదల ఇళ్ల సమస్యను పరిష్కరించడానికి కేంద్రం , రాష్ట్ర ప్రభుత్వాలు సరైన చర్యలు తీసుకునే దిశగా ముందడుగు కాగలదనే దృక్పథాన్ని ప్రసారం చేస్తుంది.

## మానవ దృక్పథం చాటుకున్న మంత్రి కొండా సురేఖ



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:
ఇటీవల వరంగల్ జిల్లా గీసుకొండ కు చెందిన గుండేటి రాహుల్ అనే విద్యార్థి రాజస్థాన్ కోటాలో రైలు ప్రమాదంలో తన రెండు కాళ్ళను కోల్పోయాడు. హాస్పటల్లో చేర్పించగా 10 లక్షల వరకు ఖర్చు అవుతుందని ఆసుపత్రి యాజమాన్యం తెలుపగా తన దగ్గర అంత డబ్బు చెల్లించే స్తోమత లేకపోవడంతో రాష్ట్ర మంత్రి శ్రీమతి కొండా సురేఖ దగ్గరికి వెళ్లి సమస్య వివరించగా వెనువెంటనే స్పందించిన మంత్రి కొండా సురేఖ ప్రభుత్వ సహకారం సీఎంఆర్ఎఫ్ స్కీమ్ ద్వారా పది లక్షల రూపాయలు మంజూరు చేసి నిమ్స్ లో ఆధునిక పద్ధతులతో కృత్రిమ కాళ్లు అమర్చారు. ఈ సందర్భంగా శనివారం సచివాలయంలో రాహుల్ తన తల్లిదండ్రులతో కొండా సురేఖను కలుసుకొని మంత్రి సహకారంతోనే తమ అబ్బాయి తిరిగి కాళ్లను పొందాడని ఎల్లవేళలా మంత్రి కొండా సురేఖ... సీఎం రేవంత్ రెడ్డి రుణపడి ఉంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బాధపడాల్సిన అవసరం లేదని... రాహుల్ నువ్వు ఎలాంటి డిప్రెషన్ లోకి వెళ్లకుండా చక్కగా చదువుకోవాలని మీ అమ్మానాన్నలతో పాటు ఈ అమ్మ (కొండా సురేఖ) కూడా నీకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్న విషయం మరువద్దని మంత్రి సురేఖ భరోసానిచ్చారు.

## మంచి చేస్తుంటే అడ్డుపడడం సహజం

**- మూసీ పునరుద్ధరణలో వెనక్కి పోము**

**- మంత్రి శ్రీధర్ బాబు స్పష్టీకరణ**



హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):
సాధారణంగానే ఏదైనా మంచి పని చేసేటప్పుడు కొందరూ కావాలనే అడ్డుపడుతుంటారని మూసీ విషయంలోనూ ఇదే జరుగుతోందని, భావి తరాల కోసం నీటి వనరుల పరిరక్షణలో ఇతర రాష్ట్రాలకు తెలంగాణను రోల్ మోడల్ గా నిలుపుతామని మంత్రి శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు. ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టౌన్ ప్లానర్స్ ఇండియా తెలంగాణ స్టేట్ రీజినల్ ఛాప్టర్ ఆధ్వర్యంలో శనివారం బంజారాహిల్స్ లోని పార్క్ హయాత్ హోటల్ లో 'పాలసీస్ అండ్ స్ట్రాటజీస్ టూవార్డ్స్ బయోఫిలిక్ అర్బనిజం' అనే అంశంపై ఏర్పాటు- చేసిన సౌత్ జోన్ కాన్ఫరెన్స్ ను ఆయన లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరాల అభివృద్ధికి సరైన ప్రణాళికే పునాది అని అన్నారు. పర్యావరణం, సుస్థిరత లేకుండా ఆర్థికాభివృద్ధి సాధ్యం కాదన్నారు. భవనాలను నిర్మించడమే అభివృద్ధి కాదని, ప్రస్తుత పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణతో కూడిన వృద్ధి ఆవశ్యకమన్నారు. ఆర్థిక భవిష్యత్తుకు పట్టణ ప్రణాళికే పునాది అని నొక్కి చెప్పారు. మనం రూపొందించే ప్రతి విధానం, కాపాడే ప్రతి అడవి, పునరుద్ధరించే ప్రతి నది, సృష్టించే ప్రతి జీవనోపాధి - ఇవన్నీ తరాల మధ్య న్యాయానికి సంకేతాలని వివరించారు. పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం అభివృద్ధి, కార్బన్ - న్యూట్రల్ గ్రోత్, జల సంరక్షణ, సుస్థిర రవాణాలో తెలంగాణ అవలంభిస్తున్న విధానాలు, తీసుకున్న చర్యలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించుకుంటే సుస్థిరాభివృద్ధితో కూడిన నగరాలను అభివృద్ధి చేయొచ్చన్నారు. వాతావరణ మార్పులు, పట్టణ వరదలు, పర్యావరణ కాలుష్యం, భూగర్భ జలాల తరుగుదల, పట్టణీకరణ, తరిగిపోతున్న పచ్చదనం తదితర అంశాలను దృష్టిలో ఉంచుకుని నగర ప్రణాళికలను రూపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐటీ-పీఐ ప్రెసిడెంట్ ఎన్ కే పటేల్, సెక్రటరీ జనరల్ కుల్ శ్రేష్ఠ, కో-ఆర్డినేటర్(-టెక్నో అడ్మిన్) ప్రదీప్ కుమార్, ఐటీ-పీఐ - తెలంగాణ రీజినల్ ఛాప్టర్ ఛైర్మన్ ఎస్.దేవేందర్ రెడ్డి, కార్యదర్శి కె.మురళీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## హైడ్రా రాకతో తగ్గిన ఆక్రమణలు

**- దేశంలో ఎక్కడా ఇలాంటి సంస్థ లేదు**

**- నాలాలను రక్షించంతో పాటు...ఆక్రమణలు తొలగిస్తున్నాం**

**- హైడ్రా కమిషనర్ రంగనాథ్**



హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):
హైదరాబాద్‌లో వరదలు, మురుగునీటి సమస్యలు, చెరువుల కబ్జాలు, పర్యావరణ సమస్యలు వంటి క్లిష్ట అంశాల పరిష్కారానికి ఒక ప్రత్యేక సంస్థ అవసరమని భావించిన ప్రభుత్వం, గత ఏడాది జూలైలో హైడ్రా అనే ప్రత్యేక సంస్థను ఏర్పాటు- చేసింది. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో మాట్లాడుతూ సంస్థ పనితీరు, భవిష్యత్ దిశపై కీలక వ్యాఖ్యలు చేశారు. హైడ్రా లాంటి సంస్థ దేశంలో ఎక్కడా లేదు. ఇది కొత్త ప్రోగ్రామ్, కాబట్టి ఇంకా చాలా తెలుసుకోవాల్సి ఉంది. సిబ్బంది తక్కువ ఉన్నప్పటికీ, మేము బాగానే పనులు చేస్తున్నాం. తప్పులు జరిగితే వాటిని సమీక్షించుకుంటాం అన్నారు. హైడ్రా ఏర్పాటు- తర్వాత ప్రభుత్వమే జిహెచ్ఎంసి యాక్ట్‌లో మార్పులు చేసి సంబంధిత అధికారాలు కల్పించిందని కమిషనర్ తెలిపారు. ముఖ్యమంత్రి, ప్రజా ప్రతినిధులు, అధికారులు అందరూ సహకరిస్తున్నారని చెప్పారు. వరదల్లో మురుగు నీరు సమస్యలను పరిష్కరించడం, అకాల వర్షాల సమయంలో ముందస్తు చర్యలు చేపట్టడం, పర్యావరణ పరిరక్షణ, చెరువులు-నాలాలను రక్షించడం హైడ్రా ప్రధాన లక్ష్యమని కమిషనర్ చెప్పారు. నాలాల్లో వేలాది ట్రక్కుల పూడికతీత పనులు చేశాం. సిబ్బంది చేతనే మ్యాన్‌హోల్స్, నాలాలు క్లీన్ చేయించాం. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌లో కొన్ని ఫోర్కాస్ట్ ఇబ్బందులు ఉన్నా, ఇప్పుడే చేస్తున్న పనులు వచ్చే 100 ఏళ్లకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. 65 శాతం చెరువులు మాయం అయ్యాయి. పొల్యూషన్ వల్ల అనేక సమస్యలు వచ్చాయి. వాటిని అడ్డుకోవాలి. ఈ-ూ పేరుతో చెరువులు కొట్టేయాలని చూస్తే ఊరుకోం. చెరువుల మాదిరిగా నాలాలను కూడా నోటిఫై చేసి కబ్జాలను నిరోధిస్తాం అని హెచ్చరించారు. అలాగే, బతుకమ్మ కుంట, కూకట్‌పల్లి చెరువుల అభివృద్ధి పనులు చేపట్టిన తర్వాత స్థానికులు సంతోషంగా ఉన్నారని తెలిపారు. హైడ్రా ఏర్పడి సంవత్సరం పూర్తయిందని, ఈ కాలంలో అనేక కార్యక్రమాలు అమలు చేశామని కమిషనర్ తెలిపారు. తక్కువ మ్యాన్‌పవర్‌తో ఎక్కువ ప్రొడక్టివిటీ- సాధించాం. ఇప్పటి వరకు 500 ఎకరాలను కాపాడగలిగామని గర్వంగా చెప్పారు.

# కొండా సురేఖ చొరవతో అర్చకులు, ఈవోలకు పదోన్నతులు

**- ఏళ్లుగా పెండింగ్లో ఉన్నసమస్యకు మంత్రి కృషితో పరిష్కారం**

**- అర్చకులు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్**

**- మంత్రి సురేఖకి ప్రత్యేక కృతజ్ఞతలు**

**- జ్యోతిచంద్ర శర్మ, ప్రధాన అర్చకులు**



హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:
దేవాదాయ శాఖలో ఏండ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న ఆలయాల అర్చకులు, ఈవోలకు మంత్రి కొండా సురేఖ ప్రత్యేక చొరవతో దేవాదాయ శాఖ పదోన్నతులు కల్పించింది. ఈ మేరకు శనివారం సచివాలయంలో మంత్రి సురేఖ పదోన్నతి పొందిన అర్చకులు, ఈవోలకు ఆర్డర్ కాపీలను అందజేశారు. వివిధ దేవాలయాలలో పనిచేస్తున్న అర్చక, సిబ్బందికి జీవో ఎంఎస్.నం.261 ప్రకారం14 - వేదపరాయణం చేసేవారికి గ్రేడ్-III నుంచి II, గ్రేడ్-II నుంచి I, 2-పోస్టులు మొత్తం 16 మంది అభ్యర్థులను ఎంపికచేశారు. వీరికి మంత్రి ఉత్తర్వులు అందజేశారు. ఈఓ గ్రేడ్-III నుంచి ఈఓగ్రేడ్-II ఇద్దరు, మోఫిసిల్ సీనియర్ అసిస్టెంట్ నుంచి ఈఓ గ్రేడ్-II ఒకటి, దేవస్థానం జూనియర్ అసిస్టెంట్ నుంచి కన్వర్షన్ ఆఫ్ సర్వీసెస్ కింద ముగ్గురు అభ్యర్థులకు ఈఓ గ్రేడ్-III గా మంత్రి సురేఖ ఉత్తర్వులను అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ క్యాటగిరిలో పదోన్నతులు పొందాల్సిన ఫీడర్ క్యాటగిరీస్ అయిన ఈఓ గ్రేడ్-I, మోఫిసిల్ సూపరిండెంట్స్, ప్రముఖ దేవాలయాల్లోని ఏఈఓల సీనియారిటీలు వివిధ కారణాలతో ఆగిపోగా.. ప్రభుత్వం సమీక్షించేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. డిపార్ట్‌మెంటల్ పదోన్నతులను త్వరితగతిన పరిష్కరించడానికి డిపార్టుమెంటు సిబ్బందితో పాటు... జీఏడీలో పనిచేసిన అనుభవం ఉన్న విశ్రాంత ఉద్యోగులతో కమిటీ వేసేందుకు చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంటు డైరెక్టర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, ఏడీసీ శ్రీనివాసరావు, జాయింట్ కమిషనర్ రామకృష్ణరావు, డిప్యూటీ కమిషనర్ వినోద్ కుమార్, కృష్ణప్రసాద్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

**అర్చకులు మెడికల్, రిటైర్మెంట్ బెనిఫిట్స్**

దేవాదాయ శాఖలోని ఉద్యోగులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు పదవీ విరమణ చేసిన అర్చక, ఇతర ఉద్యోగులకు రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.4.00 లక్షల నుంచి రూ.8.00 లక్షలకు పెంచడానికి, హౌసింగ్ లోన్లో రూ.10 లక్షల వరకు బ్యాంకు వడ్డీ, ఇతర సౌకర్యాలు అర్చక సంక్షేమ నిధి ద్వారా లబ్ధి చేకూర్చేందుకు మంత్రి సురేఖ ప్రత్యేకంగా కృషి చేశారు. దేవాలయాల్లో పని చేస్తున్న అర్చకులు, ఇతర సిబ్బంది నలుగురికి మెడికల్ రీయంబర్స్మెంటు ప్రొసిడింగ్స్ అందజేశారు.

**10 ఆలయాల అభివృద్ధికి చర్యలు**

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం బంగారు గోపురం మొదలు కొని దేవాదాయశాఖలో పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలను మంత్రి సురేఖ ఎండోమెంట్ డైరెక్టర్ వెంకటరావు ను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలోని 10 పెద్ద దేవాలయాల అధివృద్ధి కోసం భక్తులకు మెరుగైన వసతుల కల్పించేందుకు మాస్టర్ ప్లాన్కు సంబంధించిన వివరాలు తెలుసుకున్నారు.

### మంత్రి సురేఖకి ప్రత్యేక కృతజ్ఞతలు

**- జ్యోతిచంద్ర శర్మ, అర్చకులు**

చాలా సంవత్సరాలు పెండింగులో ఉన్న మా అర్చకులు, ఈవోల సమస్యను పరిష్కరించిందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు. మేము ఈ పదోన్నతుల కోసం ఏండ్లుగా తిరిగినా కాలేదు. కానీ, మంత్రి స్వయంగా ఈ విషయాన్ని ప్రత్యేక చొరవతో ముందుకు తీసుకెళ్ళారు. అందుకు మాకు సంతోషంగా ఉన్నది. ఇందుకు గానూ మంత్రి సురేఖకి ఆ భగవంతుడి ఆశీస్సులుంటాయి.

# బ్యాట్ దొంగతనం కోసం వెళ్లి..


**- అడ్డుకున్న సహస్రను చంపేసిన బాలుడు**

**- వివరాలు వెల్లడించిన సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి**



హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):
ఓటీటీలో క్రైమ్ వెబ్ సిరీస్‌లు చూసి.. పక్కాగా ప్లాన్ చేసి.. ఎనిమిదేండ్ల సహస్రను పదో తరగతి విద్యార్థి అత్యంత దారుణంగా కత్తితో పొడిచి చంపిన సంగతి తెలిసిందే. ఒక్క బ్యాట్ కోసమే ఆ బాలికను చంపినట్లు- నిందితుడు పోలీసుల విచారణలో అంగీకరించినట్లు- సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి ఇవాళ వెల్లడించారు. అయితే సహస్ర హత్యకు కారణమైన బ్యాట్‌ను పోలీసులు మీడియా ముందు ప్రదర్శించారు. ఇక ఆ బ్యాట్‌పై రెడ్ కలర్ గుర్తులో ఎంఆర్ఎఫ్ అని రాసి ఉంచారు. సహస్ర తమ్ముడు రెగ్యులర్‌గా ఈ బ్యాట్‌తో క్రికెట్ ఆడేవాడని, దాన్ని చోరీ చేయాలనే ఉద్దేశంతోనే సహస్ర ఇంటికి చోరీకి వెళ్లినట్లు పోలీసుల విచారణలో తేలిందని సైబరాబాద్ సీపీ తెలిపారు. కిచెన్‌లో ఉన్న బ్యాట్‌ను చోరీ చేసే క్రమంలో చిన్న అలజడి రేగడంతో.. సహస్ర అప్రమత్తమై ఎదురించింది. దీంతో ఆమెను బెడ్‌రూంలోకి తోసేసి కత్తితో 18 సార్లు పొడిచి చంపినట్లు- నిందితుడు ఒప్పుకున్నాడు. అయితే ఈ నేరాన్ని అంగీకరించేందుకు నిందితుడు.. రకరకాల కట్టుకథలు







సృష్టించినట్లు- పోలీసులు తెలిపారు. చివరకు అతని ఇంట్లో ఉన్న రక్తపు మరకలతో కూడిన బట్టలు, కత్తి అతన్ని పట్టించాయన్నారు. మొత్తంగా తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర సంచలనం సృష్టించిన కూకట్‌పల్లి సహ్రస హత్య కేసు మిస్టరీ వీడింది. హత్య కేసు మిస్టరీని సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి వెల్లడించారు. సహస్రను చంపింది పక్కింటి పదో తరగతి బాలుడు అని తెలిపారు. సహస్ర హత్యకు గురైన రోజే తమకు అనుమానం వచ్చి బాలుడిని విచారించామని.. కానీ తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. నాలుగు రోజుల పాటు- అనేక మందిని విచారించామని.. అయితే ఓ పిల్లోడు క్లూ ఇచ్చాడని.. హత్య జరిగిన రోజు ఆగస్టు 18న ఉదయం 8:30-8:40 గంటల సమయంలో సహస్ర ఇంటి సమీపంలో నిందితుడు తచ్చాడుతూ కనిపించినట్లుగా పిల్లోడు సమాచారం ఇచ్చాడని.. దీంతో తమ అనుమానం బలపడిందన్నారు. అనంతరం బాలుడిని అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడని చెప్పుకొచ్చారు. గత ఐదేళ్ల నుంచి నిందితుడు సరిగ్గా స్కూల్‌కు వెళ్లడం లేదని.. ఓటీ-టీ-లో -క్రై-మ్ సినిమాలు, మిస్టరీ సీన్లు చూడ్డాం. యూట్యూబ్‌లో క్రైమ్ థ్రిల్లర్ మూవీలు చూడ్డాం అలవాటు- చేసుకున్నాడని.. ఎప్పుడూ స్కూల్ ఎగ్గొట్టి క్రికెట్ ఆడుతుంటాడని తెలిపారు. హత్య జరిగిన రోజు నిందితుడి ఇంట్లో తల్లి తప్పు అందరూ ఉన్నారని.. అదే రోజు తల్లి అడిగితే తనకేమీ తెలియదని అబద్ధం చెప్పాడన్నారు. చివరికి తనకేమీ తెలియదని ఒట్టు కూడా వేశాడని ఆమె తెలియజేసినట్లుగా పేర్కొన్నారు. అయితే రెండు నెలల క్రితం చేతిలో మొబైల్ చూసి.. ఇదెక్కడిది అని అడిగితే సమాధానం ఇవ్వలేదని తల్లి చెప్పినట్లుగా పోలీసులు తెలిపారు. ఇక హత్య చేసిన తర్వాత ఇంటి బయట కత్తి కడిగి.. లోపలికి వెళ్లి ప్యాంట్, టీ షర్ట్‌తోనే స్నానం చేసి అనంతరం ఆ బట్టలను వాషింగ్ మిషన్‌లో వేసేశాడని వివరించారు. అయితే తమకు అనుమానం ఇచ్చి నిందితుడి ఇల్లు తనిఖీ చేయగా ఒక లెటర్ దొరికిందని.. అది ఈ హత్య కోసం కాదని చెప్పారు. ఇక అదే రోజు కుందేల్ కూడా చనిపోయిందని.. దాని స్టోరీ కూడా తమకు చెప్పాడని పేర్కొన్నారు. డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినా కుందేల్ బతకలేదని చెప్పినట్లుగా తెలిపారు. కేవలం సహస్ర తమ్ముడి బ్యాట్ నచ్చడంతో.. దాన్ని దొంగిలించాలని స్కెచ్ వేశాడని.. చోరీ చేస్తుండగా సహస్ర చూడడంతో చంపేశాడని పోలీసులు వివరించారు.

## ఉద్యోగుల జంగు సైరన్ మోగించిన హైదరాబాద్ జిల్లా ఉద్యోగుల జేఏసీ చైర్మన్ విక్రమ్ కుమార్, కన్వీనర్ ఎంబి కృష్ణ యాదవ్.

హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:
శనివారం రోజున హైదరాబాద్ డిస్ట్రిక్ట్ కలెక్టరేట్లో తెలంగాణ ఉద్యోగుల జేఏసీ హైదరాబాద్ జిల్లా శాఖ TGEJAC ఆధ్వర్యంలో ఉద్యోగుల సమస్యలపై మెమొరండం గౌరవ జిల్లా డిఆర్ఓ గారికి సమర్పించిన హైదరాబాద్ జిల్లా జేఏసీ చైర్మన్ విక్రమ్ కుమార్. కన్వీనర్. ఎం బి కృష్ణ యాదవ్. టీఎన్జీవో కార్యదర్శి కే శ్రీనివాస్. టీజీవో కార్యదర్శి ఏమే ఖాదర్. కేంద్ర సంఘ నాయకులు. కోటాజి. హైదరాబాద్ జెసి నాయకులు. నర్సింగరావు ముదిరాజ్. ఆశన్న. శ్రీరాములు రాజేందర్.రమణ వెంకటరమణారెడ్డి. డాక్టర్ రవి కుమార్. బీసీ వెల్ఫేర్. నర్సింలు.రిటైర్డ్ ఎంప్లాయిస్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు ఇందర్ కుమార్ సింగ్.





## ధర్మస్థల వ్యవహారం అంతా ఉత్తిదే

బెంగళూరు,ఆగస్ట్23( వెలుతురు):
ధర్మస్థల వ్యవహారం అంతా తూచ్ .. అన్నట్లుగా తయరయ్యింది. కర్ణాటకలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మస్థల సామూహిక మృతదేహాలు ఖననం కేసు కీలక మలుపు తిరిగింది. వందలాది మృతదేహాలను స్వయంగా తన చేత్తోనే ఖననం చేశానని ఫిర్యాదు చేసిన మాస్క్ మ్యాన్ భీమా అసలు రంగు బయటపడింది. పారిశుద్ధ్య కార్మికుడు ఇన్నాళ్లూ చేసిన ఆరోపణలు బూటకమేనని సిట్ అధికారుల దర్యాప్తులో తేలింది. తప్పుడు సమాచారం ఇచ్చి ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదోవ పట్టించిన మాస్క్ మ్యాన్‌ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. ధర్మస్థల ఆలయ పరిసరాల్లో సుమారు 100కు పైగా మృతదేహాలను ఖననం చేశానంటూ భీమా 15 రోజులుగా ఆడుతున్న నాటకానికి సిట్ బృందం తెరదించింది. మాయమాటలతో వ్యవస్థను నమ్మించి విచారణలో పదేపదే తన వాదనలు మార్చిన భీమా చివరకి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడు. దీంతో ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందం పారిశుద్ధ్య కార్మికుడు భీమాను అదుపులోకి తీసుకుంది. ఇంత డ్రామా ఆడటానికి కారణాలేంటని రాబట్టేందుకు సిట్ ప్రయత్నాలు మొదలుపెట్టింది. విచారణ అనంతరం భీమాను కోర్టులో హాజరు పరచనున్నారు. ఈ కేసులో మరో కీలక వ్యక్తి అయిన బెంగళూరుకు చెందిన సుజాత భట్‌పైనా విచారణ కొనసాగుతోంది. ఆమె, తన కుమార్తె అనన్య భట్ 2003లో ధర్మస్థలలో అదృశ్యమైందని ఫిర్యాదు చేసింది. కానీ, తాజాగా ఆమె ఆ ఆరోపణలను తిరస్కరించింది. దీంతో సుజాతను కూడా పోలీసులు అదుపులోకి తీసుకునే అవకాశాలు ఉన్నాయి. ధర్మస్థల శైవ క్షేత్రంలో పారిశుద్ధ్య కార్మికుడిగా పనిచేసిన భీమా అనే వ్యక్తి కొన్నాళ్ల క్రితం సంచలన ఆరోపణలు చేశాడు. 1995 నుండి 2014 మధ్య లైంగిక వేధింపులకు గురై హత్య చేయబడ్డ 100కు పైగా మహిళలు, పిల్లల మృతదేహాలను తాను పూడ్చిపెట్టానని.. 2014లో తమ కుటుంబంలోని ఓ యువతిని లైంగికంగా వేధించి హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయడం దేశ వ్యాప్తంగా కలకలం చెలరేగింది. పశ్చాత్తాపం వెంటాడుతుండటంతోనే ఈ ఫిర్యాదు చేసినట్లు- భీమా వివరణ ఇచ్చుకున్నాడు. దీంతో ప్రభుత్వం దర్యాప్తు కోసం ప్రణబ్ మహంతి నేతృత్వంలోని సిట్ బృందాన్ని రంగంలోకి దింపింది. భీమా చెప్పిన ప్రకారం పలు చోట్ల సిట్ అధికారులు తవ్వకాలు జరిపారు. కేవలం రెండు ప్రదేశాల్లోనే కొన్ని ఎముకలు కనిపించాయి. స్పష్టమైన ఆధారాలు లభించకపోవడంతో సిట్ అధికారులకు ఫిర్యాదుదారుడైన భీమా ఆరోపణలపై అనుమానం రేకెత్తింది. దీంతో లోతుగా దర్యాప్తు నిర్వహించగా ఆశ్చర్యకరమైన నిజాలు వెల్లడయ్యాయి. విచారణలో భీమా కూడా మాట మార్చాడు. వేరెవరో ఒక పుర్రె ఇచ్చి పోలీసులకు ఇమ్మన్నారని.. కోర్టులో పిటిషన్ కూడా వారే వేయించారని.. నేను 2014 నుంచి తమిళనాడులోనే ఉన్నానని అతడు పేర్కొనడంతో సిట్ అధికారులకు దిమ్మతిరిగి పోయింది. దీంతో ఇదంతా డ్రామాగా గుర్తించి భీమాను అరెస్టు చేశారు. అతడు అబద్ధాలు చెప్పి, ప్రజలను తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై ఇప్పటికే అతడు మాట మార్చిన సంగతి తెలిసిందే.

తప్పుడు సమాచారంతో ప్రభుత్వాన్ని, ప్రజలను తప్పుదారి పట్టించాడన్న అభియోగాలపై భీమాను ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు అదుపులోకి తీసుకున్నారు. నిన్న రాత్రి నుంచి శనివారం తెల్లవారుజాము వరకు సిట్ ప్రధాన అధికారి ప్రణబ్ మొహంతీ అతడిని విచారించారు. మాయమాటలతో మొత్తం వ్యవస్థను నమ్మించి చివరికి ఏమీ తెలియదని చేతులు ఎత్తేశాడని ఈ దర్యాప్తులో విచారణ బృందం గుర్తించింది. దీంతో అతడిని అరెస్టు చేసింది. దక్షిణ కన్నడ జిల్లాలో ధర్మస్థల ప్రముఖ శైవ క్షేత్రం. కర్ణాటక ప్రజలతో పాటు- పొరుగు రాష్ట్రాల నుంచీ ఇక్కడికి భారీగా వస్తుంటారు. గతంలో అక్కడ పనిచేసి వెళ్లిపోయిన ఓ పారిశుద్ధ్య కార్మికుడు.. ఇటీవల సంచలన ఆరోపణలు చేయడంతో దేశమంతా ఉలిక్కిపడింది. ఇకపోతే ధర్మస్థల పుణ్యక్షేత్రంపై అనవసర ఆరోఫలు చేయడం తగదని బీజేపీ నాయకులు శుక్రవారం నగరంలో ర్యాలీ చేపట్టారు. మాజీ ఎమ్మెల్యే గాలి సోమశేఖర్‌రెడ్డి నేతృత్వంలో నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఒక మతిస్థిమితం లేని వ్యక్తి, అదీ ఎవరోడబ్బులకు అమ్ముడుపోయే వ్యక్తుల మాటల ఆధారంగా చేసుకుని రాష్ట్ర ప్రభుత్వం సిట్ ఏర్పాటు- చేయడం సిగ్గుచేటని సీఎంపై నిప్పులు చెరిగారు. హిందుత్వాన్ని దెబ్బతీసే విధంగా కొందరు వ్యక్తులు కావాలనే ధర్మస్థలపై నిందలు వేశారని అన్నారు.

# సంపాదకీయం.. నిస్వార్థ రాజకీయ నేత సురవరం !

రాజకీయాల్లో స్వార్థపరులే తప్ప నిస్వార్థపరులు ఉండరు... అన్న కాలంలో నేనున్నానని చెప్పుకునే ఉదాత్త లక్షణాలు కలిగిన నేత సురవరం సుధాకర్ రెడ్డి. ఆజన్మాంతం సామాన్యుడిగా ఉంటూ..అసామాన్య రాజకీయ ప్రతిభను ప్రదర్శించిన వ్యక్తి సురవరం. ఆయన తెలుగువాడు కావడం మనమంతా గర్వించాలి. కమ్యూనిస్టు రాజకీయాల్లో ఉంటూనే దేశ రాజకీయాల్లో ప్రభావశీలమైన పాత్రపోషించారు. కమ్యూనిస్టులు ఏకం కావాలన్న ఆయన కోరిక మాత్రం తీరకుండానే పోయారు. పుట్టినవారు గిట్టక మానరు...అయితే జీవించినంత కాలం ఏం సాధించామన్నది ముఖ్యం. అదే సురవరంలో మనం చూస్తాం. ఎప్పుడూ ప్రజల గొడవతోనే ఆయన జీవితం ముడిపడి ఉండేది. తెలంగాన కమ్యూనిస్టు దిగ్గజాలలో గతేడాది సీతారాం ఏచూరిని కోల్పోయాం. ఏడాదిలోపే ఇప్పుడు సురవరంను కోల్పోయాం. జాతీయ రాజకీయాల్లో తెలుగువారు కనుమరుగు అవుతున్నారు. గట్టిగా నిలబడే నేతలు లేకుండా పోతున్నారు. ఈ క్రమంలో సురవం వృద్ధాప్య కారణాలతో మనలను వీడిపోయారు. ఆయన రాజకీయాల్లో అజాతశత్రువు... అంతకు మించి నిస్వార్థ రాజకీయ నేత. పీడిత,తాడిత వర్గాల అభ్యున్నతి కోసం పనిచేసిన తెలంగాణ ముద్దుబిడ్డ... చెప్పాలంటే అరుదైన మట్టిమనిషి. భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ప్రధాన కార్యదర్శిగా సురవరం సుధాకర్ రెడ్డి తనవంతుగా దేశానికి ఋషిలా పనిచేశారు. సమస్యలు ఎక్కడున్నా వాటికోసం పోరాడేందుకు ఎప్పుడూ ముందుండే వారు. సమస్యలపై ఎంత గట్టిగా పోరాడేవారో ఆయన అంతకుమంచి సౌమ్యుడు. ఆయన



సౌమ్యత్వానికి, పోరాటానికి పొంతన ఉండేది కాదు. కానీ జన్మతః వచ్చిన మృదు స్వభావం కారణంగా ఆయన అజాత శతృవు అయ్యారేమో అనిపిస్తుంది. ఎందుకంటే సురవరం అంటే నచ్చని నేత ఉండేవాడు కాదు. ఆయన మాట్లాడినంత సేపు ఇంకా మాట్లాడాలనిపిస్తుందని అనేవారు. సాదాసీదాగా ఉంటూ జాతీయరాజకీయాల్లో చెలామణి కావడం కష్టం. కానీ అది సాధ్యమని రుజువు చేసిన దిగ్గజనేత సురవం. తెలంగాణ వైతాళికుడు, గోల్కొండ పత్రిక వ్యవస్థాపకుడు సురవరం ప్రతాపరెడ్డి తమ్ముడు వెంకటరామిరెడ్డి కుమారుడు సుధాకర్‌రెడ్డి. అందుకేనేమో అటు తండ్రి, ఇటు పెదనాన్న వారసత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్నారు. ఒకవైపు పెదనాన్న సాంస్కృతిక ఉద్యమ ఆదర్శాలను, మరోవైపు తండ్రి స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకున్న సుధాకర్‌రెడ్డి... చిన్నవయసులోనే సమస్యలపై పోరుబాట పట్టిన తీరు అమోఘం. చిరు ప్రాయంలోనే ఆయన మెదడులో నాటుకున్న పోరాటస్ఫూర్తికి అది నిదర్శనంగా చూడాలి. కర్నూలులో ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సమయంలో బ్లాక్‌బోర్డు, చాక్‌పీస్ వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడంపై నిరసన చేపట్టారు. అది ఉద్యమంగా రూపుదిద్దుకొని నగరంలోని మిగతా విద్యాలయాలకు వ్యాపించింది. విద్యార్థి దశలోనే సమస్యలపై శంఖారావం పూరించడం యనకు అక్కడితోప అబ్బింది.ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి జాతీయ స్థాయి నేతగా సురవరం ఎదిగారు. దివంగత జైపాల్ రెడ్డితో పాటు ఆయన కూడా కమ్యూనిస్టు ఉద్యమంలో రాటుదేలారు. ఎన్నో వామపక్ష ఉద్యమాలు, ఎన్నో ప్రజా పోరాటాల్లో పాలు పంచుకున్నారు. రెండుసార్లు నల్గొండ పార్లమెంట్ సభ్యులుగా ఎన్నికైన సురవరం సుధాకర్ రెడ్డి దేశ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసిన గొప్ప నాయకుడని చెప్పక తప్పదు. ఆచన చేసిన పోరాటలు,ప్రజా ఉద్యమాల పట్ల ఉన్న నిబద్దత కారణంగా ప్రజానేతగా సురవరం గొప్ప పేరు సంపాదించుకున్నారు. పీడిత వర్గాల అభ్యున్నతి కోసం జీవితకాలం కృషి చేశారు. తెలంగాణ మట్టి బిడ్డగా, మార్క్సిస్టు ప్రజానేతగా గొప్ప పేరు సంపాదించుకున్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయనది విడదీయరాని అనుబంధం. ఏఐఎస్ఎఫ్ నుంచి ప్రారంభమైన ఆయన ప్రస్థానం సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి వరకు సాగింది. 2012 నుంచి 2019వరకు సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శిగా పదవిలో కొనసాగారు. మూడు దఫాలుగా ఆయన జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. 2000 సంవత్సరంలో విద్యుత్ బిల్లుల పెంపునకు వ్యతిరేకంగా వామపక్షాలు చేసిన పోరాటంలో సురవరం సుధాకర్ రెడ్డి ముఖ్యపాత్ర పోషించారు. చంద్రరాజేశ్వరరావు తరువాత జాతీయ ప్రధానకార్యదర్శిగా ఎన్నికైన రెండో తెలుగు వ్యక్తిగా సురవరం నిలిచారు. 1960లో ఏఐఎస్ఎఫ్ కర్నూలు పట్టణ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఆతర్వాత కర్నూలు జిల్లా కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. 1962లో శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం కోసం ఏర్పాటు చేసిన సమ్మెకు కమిటీ కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ కమిటీ- 62రోజుల పాటు- చేసిన సమ్మెకు నాయకత్వం వహించారు. అనంతరం కర్నూలులోని కళాశాల విద్యార్థుల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. 1965లో ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎల్ఎల్‌బీ చదువుతున్న సమయంలో జరిగిన విద్యార్థి సంఘం ఎన్నికల్లో కళాశాల ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల ఫలితాల అనంతరం ఏఐఎస్ఎఫ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాధ్యతలను సురవరానికి అప్పగించారు. 1966లో ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి అయ్యారు. దీంతో ఆయన ఢిల్లీకి మకాం మార్చారు. 1969లో రెండోసారి ప్రధాన కార్యదర్శిగా తిరిగి ఎన్నికయ్యారు. 1970లో ఏఐఎస్ఎఫ్, 1972లో ఏఐవైఎఫ్‌నకు జాతీయ అధ్యక్షుడయ్యారు. 1971లో కేరళలోని కొచ్చిన్‌లో జరిగిన సీపీఐ 9వ నేషనల్ కౌన్సిల్ సమావేశాల్లో జాతీయ కమిటీ- సభ్యుడయ్యారు. 1974లో తిరిగి ఆంధ్రప్రదేశ్‌కు వచ్చిన సురవరం ఆనాటి నుంచి 1984 వరకు సీపీఐ ఉమ్మడి ఏపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా పనిచేశారు. 1985, 90లో కొల్లాపూర్ అసెంబ్లీ నుంచి సురవరం సుధాకర్ రెడ్డి పోటీ- చేసి ఓటమి చవిచూశారు. 1994లో కర్నూలులోని డోన్‌లో ముఖ్యమంత్రి విజయభాస్కర్‌రెడ్డిపై పోటీచేసి ఓడిపోయారు. 1998లో ఏపీ సీపీఐ రాష్ట్ర కార్యదర్శిగా, జాతీయ కార్యవర్గ సభ్యుడిగా ఎన్నికయ్యారు. ఇలా ఒక్కో మెట్టు ఎక్కినా, ఒదిగే ఉన్నారు. ఇంతటి ఉన్నత లక్షణాలు, ఉదాత్త ఆశయాలు కలిగిన సురవరం మనవాడు కావడం మన అదృష్టం.

# బీసీ బిల్లు కోసం "నాలుగు రోజులు హడావిడి - నాలుగు పార్టీలు" తూతూ మంత్రమేనా?

రాజకీయ పార్టీల నాలుగు రోజుల ఉత్సాహం చూస్తే, ఇది నిజమైన పరిష్కార ప్రయత్నం కంటే తాత్కాలిక రాజకీయ డ్రామా అన్న భావన వస్తుంది. సమావేశాలు, ప్రెస్ మీటింగ్స్, నినాదాలు - ఇవన్నీ జరుగుతూనే ఉంటాయి, కానీ చట్టసభలో బిల్లును పెట్టి ఆమోదం తీసుకురావడంలో మాత్రం స్పష్టత ఉండదు. ప్రజలు, ముఖ్యంగా బీసీ వర్గాలు, ఇప్పుడు మాటలకు కాక పనులకు విలువ ఇస్తున్నారు. ఎవరైనా నిజంగా బీసీ బిల్లుకు మద్దతిస్తే, అది చట్టసభలో, చట్టపరమైన చర్యల రూపంలో కనిపించాలి. లేనిపక్షంలో "నాలుగు రోజులు - నాలుగు పార్టీలు" అన్న ఈ నినాదం కూడా మరో రాజకీయ మాయమంత్రంగానే మిగిలిపోతుంది.

### ఇక అసలు విషయానికి వద్దాం:

తెలంగాణ రాజకీయాల్లో బీసీ రిజర్వేషన్ల అంశం మళ్లీ ప్రధాన చర్చగా మారింది. రాష్ట్రంలోని బీసీ (Backward Classes) వర్గాల స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాతినిధ్యం పెంచేందుకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అసెంబ్లీ తీర్మానం చేసినా, అది అమలుకావాలంటే పార్లమెంట్‌లో చట్టం చేయాలి. ఈ సింపుల్ లాజిక్ అందరికీ తెలుసు ం రాష్ట్రం నిర్ణయం తీసుకున్నా, సుప్రీం కోర్టు తీర్పుల ప్రకారం రిజర్వేషన్లు 50% దాటాలంటే రాజ్యాంగ సవరణ అవసరం, దానికి కేంద్రంలో చట్టం తప్పనిసరి. కానీ రాష్ట్రంలోని ప్రధాన రాజకీయ పార్టీలు ం కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, కమ్యూనిస్టులు ం ఒక్కో దారి అన్నట్టుగా వ్యవహరిస్తూ, ఒకరిని ఒకరు విమర్శించుకుంటూ, తాము మాత్రమే బీసీలకు నిజమైన మద్దతుదారులమనే పందెంలో పడ్డారు. దీని ఫలితంగా అసలు లక్ష్యం అయిన బీసీ రిజర్వేషన్ల సాధన మరింత దూరమవుతోంది. తెలంగాణలో బీసీ వర్గాల జనాభా 52-54% వరకు ఉందని పలు అధ్యయనాలు సూచిస్తున్నాయి. వీరిలో ఎక్కువ మంది గ్రామీణ ప్రాంతాల్లోనే ఉండి వ్యవసాయం, కూలిపని, చిన్న వ్యాపారాలు, సాంప్రదాయ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారు. ఆర్థిక, సామాజిక వెనుకబాటుతనం ఎక్కువగా ఉండటంతో, బీసీలకు స్థానిక సంస్థల్లో అధిక ప్రాతినిధ్యం అవసరమని బీసీ సంఘాలు ఎన్నాళ్లుగానో




డిమాండ్ చేస్తూ వచ్చాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కాలంలో ఉన్న రిజర్వేషన్లు తక్కువ శాతమే ఉండగా, తెలంగాణ ఏర్పడిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం బీసీలకు స్థానిక సంస్థల్లో 34% రిజర్వేషన్లు కల్పించింది. కానీ ఇది సరిపోకపోవడంతో 42%కి పెంచాలని ఒత్తిడి పెరిగింది. అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కేంద్రానికి పంపించారు. కానీ ఇక్కడే ఒక చట్టపరమైన గోడ ఉంది ం సుప్రీం కోర్టు 1992లో ఇచ్చిన ఇంద్ర సాహ్నీ తీర్పు ప్రకారం, రిజర్వేషన్లు 50% మించకూడదు. దాన్ని మించాలంటే రాజ్యాంగ సవరణ చేయాల్సిందే. రాజ్యాంగ సవరణ ప్రక్రియ సులభం కాదు. లోక్‌సభ, రాజ్యసభల్లో రెండింటిలోనూ రెండు మూడవ వంతు మెజారిటీతో ఆమోదించాలి. ఆ తర్వాత కనీసం సగం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించాలి. ప్రస్తుత రాజకీయ సమీకరణలో ఇది మరింత క్లిష్టం, ఎందుకంటే కేంద్రంలో NDA కూటమి మెజారిటీ ఉన్నప్పటికీ, ఈ బిల్లులో ముస్లింలకు 10% రిజర్వేషన్ ఉండటం వల్ల బీజేపీ ఈ ప్రతిపాదనకు వ్యతిరేకంగా ఉంది. బీజేపీ వాదన ప్రకారం, మతపరమైన రిజర్వేషన్లు రాజ్యాంగ విరుద్ధం, కాబట్టి ముస్లిం రిజర్వేషన్లు ఉన్నంత వరకు మొత్తం బీసీ రిజర్వేషన్ పెంపును ఆమోదించలేమని చెబుతోంది. దీనిని కాంగ్రెస్, బీఆర్ఎస్ మాత్రం సాకుగా ఉపయోగించుకుంటూ, బీజేపీ బీసీల హక్కులను అడ్డుకుంటోందని ఆరోపిస్తున్నాయి.

కాంగ్రెస్ వైఖరి చూస్తే, ప్రస్తుత అధికార పార్టీగా తాము బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని చెబుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయించడం, ప్రతిపక్షాలు ఒప్పుకోవడం జరిగిపోయింది. ఇక కేంద్రంపై ఒత్తిడి తెచ్చే ప్రయత్నంలో ఉన్నారని చెప్పుకుంటున్నారు. కానీ ప్రతిపక్షం మాత్రం ఇది కేవలం రాజకీయ ప్రదర్శన అని అంటోంది. కాంగ్రెస్ ఎంపీలు పార్లమెంట్‌లో బలంగా మాట్లాడతామని హామీ ఇస్తున్నా, బీజేపీ వ్యతిరేకతను అధిగమించడానికి అవసరమైన వ్యూహం కనిపించడం లేదని విమర్శలు ఉన్నాయి. మరోవైపు బీఆర్ఎస్, తమ 10 ఏళ్ల పాలనలో బీసీ రిజర్వేషన్ల అంశాన్ని పూర్తి చేయలేకపోయిందనే ఆరోపణలను ఎదుర్కొంటోంది. ఇప్పుడు ప్రతిపక్షంలో ఉండి బిల్లుకు మద్దతు ప్రకటిస్తున్నప్పటికీ, బీజేపీని నేరుగా నిలదీయడంలో జాగ్రత్తగా వ్యవహరిస్తోందని విశ్లేషకుల అభిప్రాయం. బీజేపీ అయితే ఈ విషయంలో తన స్థానం స్పష్టంగా చెబుతోంది. ముస్లిం రిజర్వేషన్ల కారణంగా ఈ బిల్లును ఆమోదించలేమని, ఇది మతపరమైన రిజర్వేషన్లకు మద్దతు ఇచ్చినట్లవుతుందని అంటోంది. బీజేపీ వాదనకు తమకు అనుకూలమైన వర్గాలు ఉన్నప్పటికీ, బీసీ సంఘాల పెద్దభాగం మాత్రం దీనిని అంగీకరించడం లేదు. కమ్యూనిస్టు పార్టీలు మాత్రం బీసీ రిజర్వేషన్లకు మద్దతు ప్రకటిస్తున్నప్పటికీ, రాజకీయంగా బలహీన స్థితిలో ఉండటంతో పెద్దగా ప్రభావం చూపే స్థితిలో లేవు.

AIMIM విషయానికి వస్తే, బీసీ ముస్లింల కోసం గట్టిగా మాట్లాడడం లేదని ఆరోపణలు ఉన్నాయి. సీట్ల లెక్కలు చూసుకోవడమే తప్ప, బీసీ వర్గాల సమగ్ర ప్రయోజనాల కోసం కదలడం లేదని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల్లో "ఏ టీం, బీ టీం" అనే అనుమానాలు పెరగడానికి ఇదీ ఒక కారణం. బీసీ సంఘాలు, మేధావులు మాత్రం స్పష్టంగా చెబుతున్నారు ం ఎవరు క్రెడిట్ తీసుకున్నా పర్వాలేదు, కానీ రిజర్వేషన్లు రావాలి. నాలుగు పార్టీలు ఒకే వేదికపై కలిసి కేంద్రంపై ఒత్తిడి తేవాలి. ఒకరిని ఒకరు తిట్టుకోవడం ఆపి, సంయుక్త వ్యూహం చేపట్టాలి. అసెంబ్లీలో తీర్మానం చేసినంత మాత్రమే సరిపోదు, పార్లమెంట్‌లో చట్టం కోసం ఏకమై పని చేయాలి.ఇక్కడ అసలు సమస్య ఏమిటంటే ం ప్రతి పార్టీ ఈ అంశాన్ని రాజకీయ మైలేజీ కోసం వాడుకోవడమే తప్ప, నిజంగా సాధించాలనే చిత్తశుద్ధి కనబడటం లేదు. కాంగ్రెస్ చెబుతోంది మేమే ముందుగా కేంద్రంపై ఒత్తిడి తెచ్చామని, బీఆర్ఎస్ చెబుతోంది మేమే అసెంబ్లీలో ఏకగ్రీవ తీర్మానం సాధించామని,బీజేపీ చెబుతోంది మేమే రాజ్యాంగ విలువలను కాపాడుతున్నామని, కమ్యూనిస్టులు చెబుతున్నారు మేమే ప్రజల అసలైన మిత్రులమని. ఈ పోటీలో అసలు లక్ష్యం ం బీసీ రిజర్వేషన్లు ం వెనుకబడిపోతున్నాయి.ప్రజాభిప్రాయం మాత్రం స్పష్టంగా ఉంది. గ్రామీణ ప్రాంతాల్లో బీసీ వర్గాల ప్రజలు ఈ బిల్లును చాలా సీరియస్‌గా చూస్తున్నారు. వారికి రిజర్వేషన్లు రావడం అంటే స్థానిక పాలనలో తమ ప్రాతినిధ్యం పెరగడం, అభివృద్ధిలో భాగస్వామ్యం కలగడం. "మాకు రిజర్వేషన్లు కావాలి, ఎవరు ఇచ్చారనే క్రెడిట్ ముఖ్యం కాదు" అనేమాట ఎక్కువగా వినిపిస్తోంది. కనీసం తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి జయలలిత చేసిన పోరాటం భారత రాజకీయ చరిత్రలో ఒక అద్భుతమైన అధ్యాయం. ముఖ్యంగా, 69% రిజర్వేషన్లను రాజ్యాంగంలోని సెక్షన్ 9 క్రింద చేర్చించేందుకు ఆమె చేసిన కృషి, ఒక మహిళగా సాధించిన అరుదైన విజయంగా నిలిచింది. సాధారణంగా 50%కు మించి రిజర్వేషన్లు అనుమతించకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పటికీ, తమిళనాడులో సామాజిక న్యాయం కోసం జయలలిత అప్రతిహత పోరాటం చేసింది. ఆమె కృషితోనే ఆ రాష్ట్రం ప్రత్యేక చట్టం రూపకల్పన చేసి, 69% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చించడంలో విజయవంతమైంది. దీని వల్ల న్యాయపరమైన సవాళ్ల నుండి రిజర్వేషన్లు రక్షణ పొందాయి.ఈ విజయం కేవలం ఒక చట్టపరమైన యుద్ధం మాత్రమే కాదు, సామాజిక సమానత్వం కోసం మహిళా నాయకత్వం చూపిన పటిమకు నిదర్శనం. తమిళనాడులో బలమైన సామాజిక న్యాయ చరిత్ర ఉన్నా, ఈ స్థాయిలో చట్టపరమైన రక్షణను సాధించడం సులభం కాదు. ఇది సాధ్యమైందంటే అది జయలలిత పట్టుదల, రాజకీయ మేధస్సు, కేంద్రంలో ఉన్న అధికార కేంద్రములతో నెగోషియేషన్ నైపుణ్యం వల్లే.ఇక్కడే ప్రశ్న వస్తుంది ం ఇలాంటి స్ఫూర్తి తెలంగాణ రాజకీయ నాయకులలో ఉందా? మన రాష్ట్రంలో కూడా బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు తమ వాటా పెంచుకోవాలనే చర్చలు తరచూ వస్తున్నాయి. కానీ జయలలితలా ఒక దిశానిర్దేశం, వ్యూహాత్మక పోరాటం, సుదీర్ఘ న్యాయ-రాజకీయ సమరానికి సిద్ధత ఎవరూ చూపడం లేదు. ఎమ్మెల్యేలు, ఎంపీలు, పాలకులు, ప్రతిపక్షాలు ం అందరూ మాటలకే పరిమితమవుతున్నారు.సామాజిక న్యాయం కేవలం ఎన్నికల హామీగా కాక, న్యాయపరంగా రక్షించుకునే విధంగా శాశ్వత పరిష్కారం కోసం కృషి చేయాలి. జయలలిత చూపిన దారి మనకు స్ఫూర్తి కావాలి. ఆమె విజయాన్ని గుర్తు పెట్టుకోకపోతే, మనం సమానత్వం కోసం చేస్తున్న పోరాటం అర్థంలేనిదిగా మారుతుంది. ఆమె చూపిన పటిమ, పోరాటం తెలంగాణ నాయకులకూ ఆదర్శం కావాలి. ఇకబీసీ వర్గాలు ఈ బిల్లును ఓటు హక్కు, స్థానిక శక్తి, ఆర్థిక అభివృద్ధి అనే మూడుకోణాల నుంచి చూస్తున్నాయి. భవిష్యత్తులో ఈ బిల్లుకు మార్గం సాఫీ కావాలంటే నాలుగు ప్రధాన షరతులు నెరవేరాలి,రాజకీయ ఐక్యత, ముస్లిం రిజర్వేషన్ల అంశంపై స్పష్టత, ప్రజా ఒత్తిడి పెరగడం, మీడియా, మేధావులు దీనిని ప్రధానాంశంగా కొనసాగించడం. బీసీ సంఘాలు చెబుతున్నట్టు, రాజకీయ ప్రయోజనాలు పక్కనపెట్టి, కేంద్రంపై ఉమ్మడి ఒత్తిడి తెచ్చే రోజు వచ్చినప్పుడే ఈ బిల్లుకు మోక్షం. అప్పటివరకు ఇది "నాలుగు రోజులు - నాలుగు పార్టీలు - నాలుగు మాటలు" అన్నట్టుగానే సాగుతుంది అనేది నగ్నసత్యం. ఇక ప్రధాన నాలుగు పార్టీలను తెలంగాణ సమస్త బిసి, ఎంబీసీ ప్రజలు బొంద పెట్టడం ఖాయం అనేది నగ్న సత్యం.



మన్నారం నాగరాజు

## సేవారత్న అవార్డ్ గ్రహీత కే ఎల్ ఎన్ ప్రసాద్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పొన్నం, జాజుల



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
బీసీల ఆత్మబంధువు,ప్రముఖ న్యాయవాది సేవ రత్న అవార్డు గ్రహీత కే ఎల్ ఎన్ ప్రసాద్ గారి జన్మదినోత్సవం సందర్భంగా ఎల్బీనగర్ లోని ఆయన నివాసంలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ పొన్నం అశోక్ గౌడ్ గారితో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు.

## ఆలీమొద్దీన్ కు రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ అవార్డు




**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 23:**
ఈకె ఉపదేశ్ మీడియా ద్వారా అవంతి విద్యా సంస్థల ప్లేస్మెంట్ ఆఫీసర్ ఎండీ సలీమొద్దీన్ రవీంద్రనాథ్ ఠాగూర్ జాతీయ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా బర్కత్ పుర లో ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా చేస్తున్న కృషికి గాను తనకు ఈ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవార్డును స్వీకరించడంతో తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం కోసం తనవంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు.

## డివిజన్ కి చెందిన 16 మందికి షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఇచ్చిన కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
శనివారం రోజున ఖైరతాబాద్ శాసనసభ్యులు దానం నాగేందర్ ఆదేశాల మేరకు హిమాయత్ నగర్ డివిజన్ కి చెందిన 16 మందికి షాదీ ముబారక్ మరియు కళ్యాణ లక్ష్మి చెక్కు లను హిమాయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ ఎమ్మెల్యే గారి క్యాంప్ ఆఫీసులో ఇవ్వడం జరిగింది. ఇందులో 13 మందికి షాదీ ముబారక్ రాగా మూడు మందికి కళ్యాణ లక్ష్మి లబ్ధిదారులు ఉన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలో ఎక్కడలేని విధంగా దానం నాగేందర్ గారి సర్వతో ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఎక్కువగా నత్తదారులు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు యాదగిరి,అశోక్, జ్యోతి రెడ్డి, ప్రభాకర్, రాజేంద్రప్రసాద్, శ్రీనాథ్, అశ్విన్, జాకి, ఓం ప్రకాష్, మజీద్, అనీష్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



## మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో జరిగిన సిపిఐ రాష్ట్ర 4వ మహాసభల్లో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన కలకొండ కాంతయ్య

**మేడ్చల్ జిల్లా వెలుతురు ఆగస్టు 23:**

## బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశాన్ని విజయవంతం చేద్దాం...

**- కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు...**



**కూకట్ పల్లి ఆగస్టు 23 వెలుతురు:**
నేడు మియాపూర్ నరేన్ గార్డెన్స్ లో జరిగే శేర్లింగంపల్లి నియోజకవర్గం బిఆర్ యస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశాన్ని విజయవంతం చేయాలని కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శనివారం మాధవరం నగర్ కాలనీ డివిజన్ పార్టీ కార్యాలయంలో వివేకానంద నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్యఅతిథిగా పాల్గొన్న నేపథ్యంలో డివిజన్ లోని బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ ప్రతి ఒక్కరు ఈ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని కోరారు.

## బస్తీల సమస్యల పరిష్కారమే ధ్యేయం

**- కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్**



**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
బస్తీల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన పర్యటనలో భాగంగా వార్డు 3 మడ్ ఫోర్డ్ కంటోన్మెంట్ క్వార్టర్స్ ఏరియాలోని డ్రైవర్ క్వార్టర్స్, స్వీపర్ క్వార్టర్స్, అంబేద్కర్ నగర్ బస్తి, నల్ల పోచమ్మ తల్లి , ఎల్లమ్మ తల్లి దేవాలయాల ప్రాంతాలలోని బస్తీలలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో క్షేత్రస్థాయిలో పర్యటించి బస్తీ వాసుల నుంచి సమస్యలను తెలుసుకుని అక్కడి నుంచే అధికారులతో మాట్లాడి ప్రజలు పడుతున్న ఇబ్బందులను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పడం జరిగింది

# బీసీల సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయండి

**- బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం**

**హైదరాబాద్, వెలుతురు ఆగస్టు 23:**
చట్టపరంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు లేకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే అధికార కాంగ్రెస్ పార్టీకి బీసీలు తగిన గుణపాఠం చెబుతారని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం హెచ్చరించారు. 42 శాతం బీసీ రిజర్వేషన్ల సాధనే లక్ష్యంగా రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఈనెల 25వ తేదీన హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద చేపట్టనున్న సత్యాగ్రహ దీక్షను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం కాచిగూడలో ఏర్పాటుచేసిన సమావేశంలో సత్యాగ్రహ దీక్ష వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం గుజ్జ సత్యం మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలకు బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ముందుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వం ఘర్షణ పద్ధతిలో కాకుండా ప్రత్యామ్నాయ పద్ధతి ఆలోచించి రిజర్వేషన్లను పెంచే న్యాయమార్గాన్ని ఆలోచించాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వంపై యుద్ధం ప్రకటించి ధర్నాలు చేస్తే సరిపోదని అన్నారు.,బిసి సంఘాలు, ప్రజా సంఘాలు చేయవలసిన ధర్నా, ఆందోళన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం



చేపట్టడం సరికాదన్నారు. బిసి రిజర్వేషన్ల సాధన కోసం కేంద్రంతో సానుకూలంగా ఉండి అఖిల పక్షంతో, అన్ని రాజకీయ పార్టీలతో మాట్లాడి పరిష్కరించి సాధించాలన్నారు. బీసీ రిజర్వేషన్లపై వివిధ రాజకీయ పార్టీలు, బీసీ సంఘాలు, కుల సంఘాలతో కూడిన అఖిల పక్షాన్ని ఢిల్లీకి తీసుకెళ్లాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వంతో చర్చించి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే ప్రధాని మోదీని కలిసి రిజర్వేషన్లు అమలయ్యే విధంగా చూడాలన్నారు. కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం , బీసీ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షులు బొమ్మ రఘురాం నేత, నీలం వెంకటేష్ , సి. రాజేందర్ , అనంతయ్య , వేముల రామకృష్ణ, రాజు నేత చెరకు మణికంఠ, పెద్ది జగదీష్, వాణి రెడ్డి, జెల్ల నరేందర్, శివ కుమార్ యాదవ్, నరేష్ గౌడ్, లింగయ్య యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గౌడ్స్ కు ఇచ్చిన అన్ని హామీలను తక్షణమే అమలు చేయాలి

**- 93 జీవో ను సవరించి 25% కల్లుగీత సొసైటీలకివ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్**

**- సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరుతో జనగామ జిల్లాకు పేరు పెట్టాలి**

**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
శనివారం రోజున సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగిన తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన విస్తృత స్థాయి సమావేశానికి గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అయిలి వెంకన్న గౌడ్ అధ్యక్షతన జరిగింది %ఔ%ఈ సమావేశానికి ముఖ్యఅతిధి మాజీ మంత్రివర్యులు వి.శ్రీనివాస్ గౌడ్, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్ రాజ్ గౌడ్ ,కల్లుగీత మాజీ కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, వివిధ గౌడ,కల్లుగీత సంఘాల రాష్ట్ర అధ్యక్షులు సమావేశం పాల్గొన్నారు%ఔ%ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెట్లపై నుండి పడి మరణించిన, శాశ్వతవికలాంగులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియాను ప్రకటించాలి,ఇప్పటికే పెండింగ్ లో ఉన్న రూ13.5 కోట్లను వెంటనే విడుదల చేయాలి. ఈనెల 14న ప్రభుత్వం మద్యం పాలసీ 93 జీవోను విడుదల చేసింది,తక్షణమే జీవోను సవరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ జీవోను 14న విడుదల చేయకుండా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతిలో సిఎం కు నిరసన సెగ తగలకుండా 20న జీవోను విడుదల చేశారు.



1. కల్లగీత సొసైటీలకు వైన్స్, బార్ల కేటాయింపులో 25 శాతం రిజర్వేషన్లు అమలు చేసి ప్రక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ లో 50% సబ్సిడీతో అమలు చేస్తున్నారు.. తెలంగాణ లో 25 శాతం వైన్స్ లో టెండర్, రెంటల్ 50% సబ్సిడీ తో ఇవ్వాలి.
2. మూతపడిన కల్లు దుకాణాలను వెంటనే తెరవాలి.
3. జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పేరును పెట్టాలి.
4. ప్రతి గ్రామంలో 5 ఎకరాల భూమిని కేటాయించి తాటి, ఈత వనాలను పెంచాలి.

ప్రభుత్వం స్పందించకుంటే ఈ భవిష్యత్ కార్యాచరణ.
భవిష్యత్తు కార్యాచరణ.

సోమవారం నాడు ట్యాంక్ బండ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించడం జరుగుతుంది. ఈనెల 30న నందనం లోని నీరా ప్రాజెక్టు సందర్శన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జన్మస్థలం కు 200 కార్లతో ర్యాలీ..సెప్టెంబర్ రెండో వారంలో ఎక్సైజ్ కమిషనరేట్ ముట్టడి.సెప్టెంబర్ చివరివారం ఇందిరాపార్క్ పార్క్ వద్ద "గౌడ మహాధర్నా ". నా అన్ని జిల్లాల పర్యటన లక్షలాది మందితో "గౌడ ఆత్మగౌరవ సభ"ను ఏర్పాటు చేయాలని కార్యక్రమాన్ని రూపొందించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ ఐక్య




సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, అఖిల భారత గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూరెళ్ళ వేములయ్య గౌడ్, బీసీ సంఘాల నాయకులు ఎస్. దుర్గయ్య గౌడ్, బైరు శేఖర్, జీబిఎన్ చీకటి ప్రభాకర్ గౌడ్, మునుగోడు మాజీ ఎంపీపీ రాజు గౌడ్ , రెస్టారెంట్ అండ్ బార్ల అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దామోదర్ గౌడ్, గడ్డమీది విజయ్ కుమార్ గౌడ్, ముత్యం ముఖేష్ గౌడ్, గజ్జే శ్రీనివాస్ గౌడ్, బబ్బూరి భిక్షపతి గౌడ్ , నిర్మల నీలకంఠం గౌడ్,బుర్ర భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఇబ్రహీంపట్నంలో మన ఆలోచన సాధన సమితి మాస్ సమావేశం

**- బీసీలు కులాలు ఏకమై రాజ్యాధికారం సాధించాలి**

**- మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపకుడు కటకం నర్సింగ్ రావు**

**ఇబ్రహీంపట్నం వెలుతురు ఆగస్టు 23:**
ఇబ్రహీంపట్నం వైష్టవి గార్డెన్ లోని బీసీ కులాల మన ఆలోచన సాధన సమితి మాస్ చైతన్య వేదిక సమావేశం మారోజు రాజుచారి అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మన ఆలోచన సాధన సమితి మాస్ వ్యవస్థాపకుడు కటకం నర్సింగ్ రావు హాజరుఅయి మాట్లాడుతూ స్వతంత్రం రాకముందే రజాకార్లతో పోరాటం చేసింది అధికంగా బిసి కులాల పోరాట యోధులే అన్నారు అనాడు జరిగిన పోరాటంలో అధికంగా బీసీ బిడ్డలే ప్రాణాలు కోల్పోయారు స్వాతంత్రం వచ్చి డెబ్బైఏండ్లు దాటిన బీసీలకు ఎక్కడ కూడా సరైనగౌరవం లేదు ఆగ్రామం వెళ్లిన ఇప్పటికీ అగ్రవర్ణలదే పెత్తనం చేస్తున్నారు వారి గుపెట్లో లోనే రాజ్యాధికారం ఉంటుంది జెండా పట్టేది బీసీ కులాల బిడ్డలు ప్రచారం చేసేది బీసీ లే అగ్రవర్ణాల నాయకుల కోసం కొట్లాడేది బీసీలు ఓట్లు వేయించేది బీసీలు ఎనభై శాతం ఓట్లు బీసీ కులలవి ఇరవైశాతం ఓట్లు ఉన్న అగ్రవర్ణాల నాయకులే రాజ్యం ఎలుతున్నారు ప్రభుత్వం కార్యాలయాల్లో కూడా అగ్రవర్ణాల వల్లే పైఅధికారులు ఉంటారు,అన్నిరంగాల్లో బిసిల పైన చిన్న



చూపే ఇప్పటికైనా బీసీ నాయకుల్లో మార్పు రావాలి బీసీ యువకుల్లో మార్పు రావాలి మన ఆలోచన సాధన సమితి లక్ష్యం, ప్రతి గ్రామంలో బీసీ కులాలను ఏకం చేయాలి బీసీ జెండా ఎగురవేయాలి చైతన్యవంతం చేయాలి, ప్రతిగ్రామంలో మన ఆలోచన సాధన సమితి కమిటీలు ఏర్పాటు చేసుకోవాలి బీసీ కులాలు అన్ని ఏకమై బీసీల సత్త చూపించాలి బీసీల రాజ్యాధికారం దక్కించుకునే దిశగా అడుగులు వేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో మన ఆలోచన సాధన సమితి గౌరవ అధ్యక్షుడు గడ్డం నరసింహగౌడ్, దొంత ఆనందం పుస నరసింహ రాష్ట్ర ప్రధానకార్యదర్శి బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారగోని సత్యనారాయణ గౌడ్ ప్రచార కార్యదర్శి నరహరి చారి బి ఆర్ యస్ పార్టీ రాష్ట్ర నాయకుడు పల్లె గోపాల్ గౌడ్ మంచాల మండలం మాజీ ఎంపీపీ గుండెమోని జయమ్మ తాళ్ళ మహేష్ గౌడ్ ఆడాల గణేష్ ఇందిరాల రమేష్ కాలే గణేశ్ మెరుగు భిక్షపతి ఓరుగంటి శ్రీనివాస్ గౌడ్ అశ్వాల బాలరాజు ముదికొండ అజయ్ అలివేలు మొగిలి మహేష్ రావుల శంకరయ్య బెస్త సంఘం పుసలి సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు

# సిజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టండి

**- ఇంటింటికి వెళ్లి జ్వరాల సర్వేను నిర్వహించాలి.**

**- రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు...**

**రంగారెడ్డి జిల్లా ఆగస్టు 23:**
ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలకు సీజనల్ వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టడంతోపాటు సోమవారం నుండి ఇంటింటికి జ్వరాల సర్వేను నిర్వహించాలని రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు వైద్య అధికారులను ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ లోని సమావేశం మందిరంలో, వైద్య అధికారులకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆశా వర్కర్లు, ఏఎన్ఎమ్ లు ఇంటింటికి తిరిగి జ్వరాల సర్వే చేపట్టాలని అన్నారు. వైద్య అధికారులు, సిబ్బంది సమన్వయం చేసుకుంటూ ప్రజల ఆరోగ్యాలతో ముడిపడి ఉన్న శానిటేషన్ నిర్వహణలో నిర్లక్ష్యానికి తావు లేకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహించాలని అన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి, గ్రామాలలో, మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యం పనులు, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండడానికి చర్యలు చేపట్టాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండడానికి ఆయిల్ బాల్స్ ను వాటర్ నిలిచి ఉన్నచోట వేయాలన్నారు.ట్యాంకులలో నిల్వ ఉన్న నీటి మొత్తాన్ని పారవేయాలి అన్నారు. ఓ.హెచ్.యస్.ఆర్ ట్యాంకులను ఎప్పటికప్పుడు బ్లీచింగ్, క్లోరినేషన్ తో శుభ్రం చేసి కొత్త నీటిని నింపాలన్నారు. దోమలు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు ప్రతిరోజు ఫాగింగ్ చేయించాలని అన్నారు. వైద్య సిబ్బంది మెడికల్ క్యాంపులు నిర్వహించి గ్రామాల్లో డెంగ్యూ మలేరియా, ఇతర సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు ప్రబలకుండా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, పంచాయతీరాజ్ సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ముందు జాగ్రత్తగా ప్రతి శుక్రవారం జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీలలో గ్రామాలలో మున్సిపల్ పరిధిలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం నిర్వహించాలన్నారు. పంచాయతీ కార్యదర్శులు



ఏఎన్ఎంలో సమన్వయంతో పంచాయతీ, మల్టీపర్పస్ సిబ్బందితో గ్రామంలో అవసరమైన పారిశుద్ధ్య పనులకు చర్యలు చేపట్టాలన్నారు. దోమల ద్వారా డెంగ్యూ, చికెన్ గున్యా మలేరియా లాంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా అన్ని హ్యాబిటేషన్లలో ఫాగింగ్ చేపట్టాలన్నారు. గ్రామాలలో పాఠశాలలో, అంగన్ వాడి కేంద్రాలలో పారిశుద్ధ్యం పనులు చేపట్టాలన్నారు. గ్రామాలలో నివసించే ప్రజలకు ప్రాణనష్టం జరగకుండా చూడాలన్నారు. వర్షానికి డ్రైనేజీలలో చెత్తాచెదారం పేరుకుపోకుండా శుభ్రం చేయించాలన్నారు. వర్షం నీరు నిలువ ఉంచకుండా ముందుకు ప్రవహించేలా డ్రైన్లను శుభ్రం చేయాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో జిల్లా రోగ నిరోధకత అధికారి డాక్టర్ షికాహయత్, డాక్టర్ విజయ పూర్ణిమ జిల్లా మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు మరియు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## గంధసిరి బొందయ్య గౌడ్ కి నివాళులర్పించిన మర్రి రంగారావు, చిలువేరు సమ్మి గౌడ్



**కేసముద్రం వెలుతురు ఆగస్టు 23 :**
కేసముద్రం మండలం ఇంటికన్నె గ్రామానికి చెందిన గంధసిరి బొందయ్య మరణించగా వారి పార్థివ దేహాన్ని సందర్శించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ పూలమాలవేసి ఘన నివాళులర్పించారు %రాజా% చైర్మన్ మర్రి రంగారావు,గోపా డివిజన్ అధ్యక్షులు కాంగ్రెస్ మండల నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్..అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ వెంట సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య, మాజీ సర్పంచ్ గణపారపు సరిత రమేష్, మాజీ ఎంపిటిసి కోతి కొమురయ్య, వర్దెల్లి బాబు,అంబాల మురళి,కోతి వెంకటరమణ, మునికుంట్ల కన్నయ్య, వర్దెల్లి రాజు,గిరగాని శ్యామ్,చంద్రమోహన్ తదితరులు ఉన్నారు..

## రామన్నపేట గల్స్ హై స్కూల్ లో లీగల్ సర్వీసెస్ అవగాహన సదస్సు

**- హాజరైన జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష**




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 23**
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి సమక్షంలో మండల న్యాయ సేవా అధికార సంస్థ రామన్నపేట అధ్వర్యంలో విద్యార్థులకి అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టు జడ్జి ఎస్.శిరీష హాజరయ్యారు. ఈ సమావేశం లో జడ్జీ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తో పాటు చట్టాలపై అవగాహన ఉండాలని, బయట సమాజంలో బాలికల పట్ల ఎన్నో రకాల అగత్యాలు,జరుగుతున్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యత, అవగాహన ముఖ్యం అని అన్నారు. విద్య హక్కు చట్టం, పోక్సో చట్టం, మాదక ద్రవ్యాలు, చెడు వ్యసనాలు, బాల కార్మికుల చట్టాలు, బాల్య వివాహాలు, తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ మస్జిద్, ప్యానల్ లాయర్ బి.డేవిడ్, అడ్వకేట్ కునూరు శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయులు గవ్వ జ్యోతి, రామన్నపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ డి. నాగరాజు, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, కోర్టు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం కృషి.

- నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.




**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 23**
ప్రభుత్వ ఉన్నత పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తామని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. శనివారం నాడు రామన్నపేట మండలంలోని కొమ్మాయిగూడెం గ్రామంలో రూ. 20.00 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న హైస్కూల్ ప్రహరి గోడ నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి,స్థానిక ఎంపీడీఓ , స్థానిక ఏ ఈ, మండల విద్యాధికారి, పాఠశాల అధ్యాపక బృందం, కొమ్మాయిగూడెం గ్రామ సెక్రటరీ శిరీష , కొమ్మాయిగూడెం మాజీ ఎంపిటిసి వనం హర్షిని, చంద్రశేఖర్ రామన్నపేట మాజీ ఉప సర్పంచ్ కునూరు కృష్ణ, ఆగు ఆనంద్, ఎర్ర శేఖర్, బాలగోని నర్సింహా, గురిజాల మహేష్ రెడ్డి, తండ సోమేశ్, వీరమల్ల రమేష్, వీరమళ్ళ లింగస్వామి, వీరమళ్ళ సంపత్, మండల మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డులు, అక్రిడేషన్ కార్డులు మంజూరు చేయాలి.

**- రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్.**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 23**
అర్హులైన ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలని రామన్నపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఎటెల్లి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని కోరారు. శనివారం



ఏర్పాటు చేసిన జర్నలిస్టుల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని, రైల్వే పాస్ లలో రాయితీని కొనసాగించాలని కోరారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అధ్యక్షులు ఎండి ఇబ్రహీం, సలహాదారులు భైరబోయిన రమేష్,బురుగు వెంకటేశం, లవణం చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి అప్పం చెన్నకేశవ్, కోశాధికారి శివరాత్రి రమేష్, ఉపాధ్యక్షులు ఎండి నజీమ్, నోముల శంకర్, సహాయ కార్యదర్శులు కేవీ. సుధాకర్ రాజు,దేవి రెడ్డి సత్తిరెడ్డి, ఆర్గనైజర్ కైరం కొండ సంతోష్, కార్యవర్గ సభ్యులు ఎం. డి. ఇర్ఫాన్, వీరమల్ల రమేష్,తలారి గణేష్ జంగిలి కోటి లింగం, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్, కొత్త ఆసరా పెన్షన్ లు వెంటనే అమలు చేయాలి

**- కొత్తపల్లి రూరల్ బిజెపి శ్రేణుల ధర్నా...**

**కొత్తపల్లి రూరల్ వెలుతురు ఆగస్టు 23:**
ఇందిరమ్మ ఇళ్లు, రాజీవ్ యువ వికాస్, కొత్త ఆసరా పెన్షన్ లను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ శనివారం రోజున కొత్తపల్లి రూరల్ బిజెపి మండల శాఖ అధ్యక్షులు కుంట తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ ధర్నాను ఉద్దేశించి కుంట తిరుపతి మాట్లాడుతూ మోస పూరిత హామీలను ఇచ్చి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలం అయిందన్నారు. నిరుపేదలను కాంగ్రెస్ సర్కార్ తీవ్రంగా మోసం చేసిందన్నారు. నిరుపేదల పైన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే స్పందించి అర్హులైన ప్రతీ పేదవారికి ఇందిరమ్మ గృహం, దరఖాస్తు చేసుకున్న నిరుద్యగులందరికీ రాజీవ్ యువవికాస్ లబ్ది చేకూర్చాలన్నారు. వితంతువులు , వికలాంగులు కొత్త పెన్షన్ లు మంజూరు కోసం నిరీక్షి స్తున్నారన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేని పక్షాన ప్రజలను మమేకం చేసి ఉద్యమించడానికి బిజెపి సిద్ధంగా ఉంటుందని హెచ్చరించారు. ఈ





కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ మెంబర్ వేముల అనిల్ కుమార్, మాజీ మండల అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్, సీనియర్ నాయకులు జవ్వాజి రమేష్ ,సోమినేని కర్ణాకర్ ,బోనాల నరేష్ ,కడారి శ్రీనివాస్ ,పోర్తి అనిల్ కట్ల శ్రీనివాస్ బైరెడ్డి వంశీ,మెరుగు మల్లేశం ,బోయినీ మహేందర్ ,ఉప్పు ప్రశాంత్, ఆరే నరేష్, చిన్నబోయిన శ్రీనివాస్, సంపత్ చారి, జిందం సుకుమార్, బోనాల అంజన్న, నార్ల రాములు,కట్ల వెంకటేష్, తదితరులతోపాటు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు

## రామన్నపేటలో ఎక్స్ ప్రెస్ రైళ్ళ ను నిలపాలి

**సిపిఎం ఆధ్వర్యంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి**

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 23**
రైల్వేస్టేషన్లో గతంలో మాదిరిగా ప్రధాన రైళ్లు అయిన నారాయణాద్రి, పలనాడు,డెల్టా, ఫలక్నామా ఎక్స్ ప్రెస్ రైళ్ళను ఆపి పరిసర మండల ప్రాంత ప్రయాణికుల సమస్య తీర్చాలని సిపిఎం ఆధ్వర్యంలో రామన్నపేటకు విచ్చేసిన స్థానిక ఎంపీ చామలి కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతి పత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య మాట్లాడుతూ రామన్నపేట రైల్వేస్టేషన్లో ఇక్కడి ప్రాంత ప్రజలు అదేవిధంగా చౌటుప్పల్, వలిగొండ, ఆత్మకూర్, మోత్కూర్ పరిసర మండలాల ప్రజలు కేంద్రంగా చిరు వ్యాపారస్తులు ఉద్యోగస్తులు చేనేత కార్మికులు నిత్యం రైళ్లలో



ప్రయాణిస్తూ ఉండే వారిని కరోనా సమయంలో ఎక్స్ప్రెస్ రైళ్లను నిలిపివేయడంతో వాటిని పునరుద్ధరించకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని వెంటనే రైల్వే అధికారులతో మాట్లాడి చొరవ చూపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కందుల హనుమంతు, మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు గొరిగె సోములు, పట్టణ శాఖ కార్యదర్శి మునికుంట్ల లెనిన్ శానకొండ వెంకటేశ్వర్లు గుండాల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


## సురవరం సుధాకర్ రెడ్డి కి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 23**
పట్టణ కేంద్రంలో కామ్రేడ్స్ సూరవరం సుధాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన నకరికల్ ఎమ్మెల్యే వేముల వీరేశం.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి ,గంగుల రాజి రెడ్డి ,బత్తుల కృష్ణ గౌడ్, సి పి ఐ మండల అధ్యక్షులు ఉట్కూరి నరసింహ్మ,పున్న జగన్మోహన్, గోదాసు పృథ్వీరాజ్, జమీరుద్దీన్, ఎండి రేహాన్, గుత్తా నర్సిరెడ్డి, పిట్ట వెంకట్ రెడ్డి జిల్లా వెంకటేష్,, వనం చంద్రశేఖర్, రామిని రమేష్ కునూరు కృష్ణ గౌడ్, ఎర్ర శేఖర్, అక్రమ్, సాల్వేరు లింగం, తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్ ప్రారంభించిన భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**రామన్నపేట వెలుతురు న్యూస్ ఆగస్టు 23**
మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్ ఓ వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేసిన. చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేట మండలానికి సంబంధించిన ముఖ్యమంత్రి సహాయ నిధి



సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన,భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి,నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం. వారితో పాటు పాల్గొన్న మండల పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, జిల్లా నాయకులు గంగుల వెంకట్ రాజిరెడ్డి,



పిఎసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, పట్టణ అధ్యక్షులు మహ్మద్ జమీరుద్దిన్,ఎంపీటీసీలు,తిమ్మాపురం మహేందర్ రెడ్డి రెహాన్, వనం చెంద్రశేఖర్,మాదూరి జ్యోతి బత్తుల కృష్ణ, పూస బాలనర్సింహా,నాయకులు గుత్తా నర్సిరెడ్డి గోదాస్ పృథ్విరాజ్, ఎండీ నాజార్, కోట సుధాకర్,జెల్లావేంకటేష్,అయిటిపాముల పెద్దులు, పిట్టా రాంరెడ్డి,కొండా శేఖర్,పెద్దగోని వెంకటేశం,గర్దాస్ సురేష్,మొటె రమేష్,సుక్క శ్రవణ్, ఎండీ అక్రమ్,ఏటెలి పరమేష్, నోముల ప్రవీణ్, బత్తుల నవీన్, బందెల వీరేష్,కన్నీబోయిన రవీందర్ రుద్రల విక్కీ, మల్లెబోయిన వేణు, కేస సందీప్ అధికారులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు

**హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):**
ప్రముఖ నటి కరాటే కళ్యాణిపై పోలీసులకు ఫిర్యాదు అందింది. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కారణంగా కరాటే కళ్యాణి పై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని కొంతమంది ఆ గ్రూప్ మహిళలు పోలీసులను ఆశ్రయించారు. బంజారాహిల్స్ ఏసీపీ వెంకట్ రెడ్డికి ఫిర్యాదు కాపీని అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఎన్బీటీ- నగర్ మార్కెట్లో గ్రూప్ మహిళలు అక్రమంగా వసూళ్లకు పాల్పడుతున్నారంటూ కరాటే కళ్యాణి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని వారు మండిపడ్డారు. తమ ప్రాంతానికి ఎలాంటి సంబంధం లేని ఓ మహిళ కనీసం అక్కడి పరిస్థితులపై ఎలాంటి అవగాహన లేకుండా తమపై దుష్ప్రచారం చేయడం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. లాభాపేక్ష లేకుండా తమ ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చేస్తున్న ప్రయత్నాన్ని తప్పు పట్టడం ఏంటని ప్రశ్నించారు. లేడీ బౌన్సర్లు అంటూ ఆమె మాట్లాడిన తీరు తమను తీవ్రంగా కలిచి వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ మహిళలను కించపరిచిన కరాటే కళ్యాణిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు- చెప్పారు.

## శాంతియుత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలి.

**- మత సామరస్యానికి ప్రతీకగా నిలవాలి.**
**- సోషల్ మీడియాలో వచ్చే అసత్య ప్రచారాలపై స్పందించవద్దు.**
**- డీజే లకు అనుమతులు లేవు.**
**- పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్**

**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23**
గణపతి మండప నిర్వాహక సభ్యులు, హిందూ ఉత్సవ కమిటీ సభ్యులు, అన్ని మతాల పెద్దలతో శాంతి సమావేశం. వినాయక విగ్రహాల ఏర్పాటుకు అనుమతి తప్పనిసరి : పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్ రామగుండం పోలీస్ కమీషనరేట్ లో గణపతి నవరాత్రి ఉత్సవాలకు ప్రత్యేక స్థానం ఉన్నందున, రానున్న గణపతి నవరాత్రి ఉత్సవాలను కమీషనరేట్ వ్యాప్తంగా ప్రశాంత వాతావరణంలో మతసామరస్యం సోదర భావంతో పండుగలను నిర్వహించడానికి ముందస్తు చర్యల్లో భాగంగా ఈరోజు రామగుండం పోలీస్ కమిషనరేట్ క్వార్టర్స్ లో రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపెల్లి మంచిర్యాల జోన్ పరిధిలోని అన్ని వర్గాల మత పెద్దలతో గణేష్ చతుర్థి, మిలాద్- ఉన్- నబీ ల పండుగ ల దృష్ట్యా శాంతి సంక్షేమ కమిటీ సమావేశం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా ఐపిఎస్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ.... ప్రతి పండుగ ప్రశాంత వాతావరణంలో శాంతియుతంగా జరుపుకోవాలని సదుద్దేశంతో అన్ని మతాల పెద్దలతో పీస్ కమిటీ సమావేశం ఏర్పాటు చేశామన్నారు. గత సంవత్సరం రామగుండం కమిషనరేట్ పరిధిలో 4786 లో మంచిర్యాల జోన్ పరిధిలో - 2316, పెద్దపెల్లి జోన్ పరిధిలో 2476 వినాయక విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సంవత్సరం వినాయక విగ్రహాల ఏర్పాటు పెరిగే అవకాశం ఉందన్నారు. వినాయక విగ్రహాలు ఏర్పాటు చేసుకునే వారు అన్ని వివరాలతో సంబంధిత పోలీస్ స్టేషన్లో సంప్రదించి తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న వాటి వివరాల ఆధారంగా ఆన్లైన్ చేయడం విగ్రహాలకు జియో ట్యాగింగ్ చేయడం చేస్తామని, నిమజ్జన సమయంలో ఎలాంటి అవాంతరాలు జరగకుండా శోభయాత్ర సాఫీగా




సాగేలా రూట్ మ్యాప్ ఏర్పాట్లు పర్యవేక్షిస్తామన్నారు. గణపతి మండపాల వద్ద జరిగే కార్యక్రమాలకు బాధ్యత వహిస్తూ ప్రతి ఒక్క గణపతి మండప కమిటీ అధ్యక్షుడు ధ్రువీకరణ పత్రాన్ని సమర్పించాలి.గణేష్ మండపాల వద్ద నిర్మాణ కమిటీలు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి నిరంతర నిఘా ఉంటుంది. 24/7 నిరంతరం ప్రతి విగ్రహం వద్ద ఇద్దరు తప్పనిసరిగా ఉండాలి. పాయింట్ బుక్ ఏర్పాటు చేస్తాం, బ్లూ క్లోట్స్, పెట్రో కార్ వారు చెక్ చేయడం జరుగుతుంది అన్నారు. మండపాల పేరుతో ఎలాంటి లక్కీ డ్రాలు నిర్వహించకూడదు. అలాగే జూదాన్ని నిర్వహించరాదు. బలవంతపు చందాలు తీసుకోరాదు. గణేశుని మండపాల వద్దకు మద్యం సేవించి రాకుండా కమిటీ నిర్వాహకులు చూసుకోవాలి. ప్రతి మండపం వారు ఎలాంటి చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహించకూడదు. తప్పనిసరిగా విద్యుత్ శాఖ వారి అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి, అనుమతి లేకుండా మండపాలకు విద్యుత్ కనెక్షన్ ఏర్పాటు చేయకూడదు. విద్యుత్ కనెక్షన్లు, లైట్ల ఏర్పాటుకు నాణ్యమైన వైర్లను, పరికరాలను వినియోగించాలి. ప్రమాదము జరగకుండా చూసుకోవాలి, విద్యుత్ షార్ట్ సర్క్యూట్, అగ్ని ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ట్రాఫిక్ కు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలన్నారు. విగ్రహాలు ఏర్పాటు చేసే ప్రాంతాల చుట్టూ ప్రక్కల నిమజ్జనం వెళ్లే దారులలో ఎలాంటి ఇబ్బందులు కలగాకుండా ఉండేలాగా ముందుగానే చూసుకోవాలి. కొంతమంది సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారాలు పుకార్లు ఇతరుల మనోభావాలు దెబ్బతినేలా పోస్టులు పెట్టే అవకాశం ఉందని ప్రజలు వాటి పోస్టులను చూసి సంయమనం పాటించాలని, నిజామా, అబద్దమా అని స్థానిక పోలీస్ వారిని అడిగి తెలుకోవాలని అన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన వెంటనే డయల్ 100, కమీషనరేట్ కంట్రోల్ రూం 8712656597 కానీ లేదా స్థానిక పోలీసులను సంప్రదించాలని సూచించారు. సోషల్ మీడియా లో అసత్య ప్రచారాలు చేసి మత ఘర్షణలు జరిగేలాగా లా అండ్ ఆర్డర్ సమస్య కు కారణం అయితే అట్టి వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని సీపీ హెచ్చరించారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్ని మతాలకు సంబంధించిన సమస్య ఆత్మక ప్రాంతాలను గుర్తించి నిరంతరం నిఘా ఉంచి ఎక్కడ ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉత్సవాలను సంతోషంగా జరుపుకునేలా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని సిపి గారు అధికారులను ఆదేశించారు. గణేష్ నిమజ్జనంతో పాటు, మిలన్ -ఉన్ -నబి పండుగలు రావడంతో ఎలాంటి అవాంఛనీయ సంఘటన చోటు చేసుకోకుండా పోలీసులు సూచించిన నిబంధనలు కచ్చితంగా పాటించాలని శోభాయాత్ర సమయంలో పోలీస్ శాఖ రోడ్ మ్యాప్ ను అనుసరించాలని పోలీస్ వారికీ శాంతి కమిటీ సభ్యులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపీఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎమ్ రమేష్, మంచిర్యాల ఎసిపి ఆర్ ప్రకాష్ జైపూర్ ఏసిపి ఏ వెంకటేశ్వర్లు, బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్, ఏ ఆర్ ఏసి పి ప్రతాప్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి గోదావరిఖని టూ టౌన్ ఇన్స్పెక్టర్ ప్రసాద్ రావు, పెద్దపెల్లి సిఐ ప్రవీణ్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ భీమేష్, ఇతర వింగ్స్ ఇన్స్పెక్టర్లు, పీస్ కమిటీ సభ్యులు, అన్ని మతల పెద్దలు పాల్గొన్నారు.

## పైలట్ గ్రామంలో సంక్షేమ పథకాలు అమలు చేయండి..

**- తహసీల్దార్ కు వినతిపత్రం ఇచ్చిన బీజేపీ నాయకులు**



**తిమ్మాపూర్ వెలుతురు ఆగస్టు 23:**
తిమ్మాపూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో 100 శాతం ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు విషయం లో ప్రభుత్వం వెంటనే స్పందించాలని శనివారం తిమ్మాపూర్ బీజేపీ నాయకులు తహసీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ని వినతిపత్రం ద్వారా కోరారు.అధికారం లోకి వచ్చినటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారంటీల పేరుతో ప్రతీ మండలం లో ఒక గ్రామాన్ని పైలట్ గ్రామం గా ఎంచుకుంది. ఐతే పైలట్ గ్రామం గా ఎంపిక చేసినప్పటికి సంక్షేమ పథకాల విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆరోపించారు. పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి మోసపూరిత హామీల తో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నదని ఆరోపించారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వ హామీల ను పైలట్ గ్రామం లో వెంటనే అమలు చేసేలా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ చొరవ తీసుకోవాలని డిమాండ్ చేసారు. మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు బూట్ల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కల తిరుపతి రెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్,రామిడి మహేందర్ రెడ్డి, జాడి రాజు,అన్నాడి రమణారెడ్డి,ఎండి తాజోద్దీన్, బోల్ల శంకర్, సిద్ద శ్రీనివాస్, బుడిగె మహేష్, పబ్బల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే



**వెలుతురు నారాయణఖేడ్ ఆగస్టు 24 :**
నారాయణఖేడ్ మండలం తుర్కపల్లి గ్రామానికి చెందిన బేగరి భూమయ్య గారి ఆసుపత్రి వైద్య ఖర్చుల కొరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 30,000 రూపాయల చెక్కును లబ్ధిదారులకు అందజేసిన గౌరవ నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితో పాటు బారసా మండల పార్టీ అధ్యక్షులు తుర్కాపల్లి గ్రామ తాజా మాజీ సర్పంచ్ పరమేశ్ మరియు టిఆర్ఎస్వి నాయకులు అశోక్ రెడ్డి,చింటూ నరేష్, రాజు ముదిరాజ్ ( ఎన్నారై ) తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధులపై సిఎంఆర్ వైద్య విద్యార్థుల అవగాహన కార్యక్రమం



**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 23:-**
మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ 11వ వార్డు పొడలపల్లిలో మాజీ వార్డు కౌన్సిలర్ బొంది అరుణ వెంకట్ గౌడ్ ఆధ్వర్యంలో సీఎంఆర్ సంస్థ వారి వైద్య విద్యార్థులు ప్రస్తుత వర్షాకాల సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఇందులో భాగంగా సీఎంఆర్ మెడికల్ సిబ్బంది వచ్చి గ్రామ ప్రజలకు వైద్య సేవలు అందించడం జరిగింది.ఈ సందర్భంగా మరింత మెరుగైన చికిత్స కోసం అవసరమైతే సీఎంఆర్ ఆసుపత్రికి కండ్లకోయ రావాల్సిందిగా సిబ్బంది ప్రజలకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి మరియు మాజీ వార్డు కౌన్సిలర్లు టిఆర్ఎస్ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## రామయపల్లి అండర్ బ్రిడ్జిని పరిశీలించిన తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్

**మెదక్ వెలుతురు న్యూస్ ఆగస్టు 23:**



మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం రామాయపల్లి వద్ద 44వ జాతీయ రహదారి మీదుగా ఉన్నటువంటి అండర్ బ్రిడ్జి లో ఉన్న వర్షపు నీరు నిలువ కావడంతో సమస్యలు తలెత్తిన నేపథ్యంలో తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్ తూప్రాన్ సిఐ రంగ కృష్ణ మనోహరాబాద్ ఎస్సై సుభాష్ లతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు.అండర్ బ్రిడ్జిలో ఉన్నటువంటి నీటిని బయటకు పంపేందుకు ఏర్పాటుచేసిన మోటార్ల పనితీరును పరిశీలించారు తక్షణమే నీరు పైకి ఎత్తే విధంగా చర్యలు వేగవంతం చేయాలని డి.ఎస్.పి జిఎంఆర్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు.



ట్రాఫిక్కు కు ఎలాంటి అంతరాయం లేకుండా సాఫీగా కొనసాగుతుందని ప్రస్తుతం నీటిమట్టం గణనీయంగా తగ్గిపోయిందని వాహనాల రాకపోకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవడం జరిగిందని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటున్నారని ఈ సందర్భంగా తెలిపారు.

## వైభవంగా శని అమావాస్య వేడుకలు

- **హాజరైన రాష్ట్ర మంత్రి దామోదర్...**
- **వైభవంగా జేష్టాదేవి-శనైశ్వర కళ్యాణం...**
- **ఆలయంలో ప్రముఖుల సందడి...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
జిల్లాలో ఆధ్యాత్మిక కేంద్రంగా బాసిల్లుతున్న బర్దిపూర్ దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో శని అమావాస్య వేడుకలు, శ్రావణమాసం ముగింపు ఉత్సవాలు వైభవంగా భక్తిశ్రద్ధలతో ముగిశాయి. శని అమావాస్య వేడుకలకు రాష్ట్ర వైద్య



ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దత్తగిరి ఆశ్రమ పీఠాధిపతి అవధూత గిరి మహారాజ్, సిద్దేశ్వరానందగిరి మహారాజ్ వైదిక మంత్రోచ్చారణల మధ్య ఘన స్వాగతం పలికారు. అనంతరం శనైశ్వర స్వామిని దర్శించుకుని తైలాభిషేకం, శని మహా యజ్ఞంలో పాల్గొని పూర్ణాహుతి చేశారు. శని పూజ అనంతరం ఆలయంలో జ్యోతిర్లింగాలను దర్శించుకుని రుద్రాభిషేకం, మహా మంగళహారతి చేశారు. దత్తాత్రేయ స్వామి, పంచ వృక్షాలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకున్నారు. యజ్ఞం అనంతరం జ్యేష్టా దేవి సమేత శనైశ్వర స్వామి వారికి కళ్యాణం శాస్త్రోక్తం జరిగింది. స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను జహీరాబాద్ కు చెందిన అల్లాడి జ్యోతిలక్ష్మి బక్కయ్య గుప్తా దంపతులు సమర్పించారు. కాగా ఉదయం 4:30 గంటలకు ఆలయ నిర్మాణ ధాత గాలి అనిల్ కుమార్ సుగంధ ద్రవ్యాలతో తైలాభిషేకం, మహా మంగళారతి నిర్వహించి భక్తులకు దర్శన అవకాశాన్ని కల్పించారు.

**ఆలయంలో ప్రముఖుల సందడి :**
శని అమావాస్య సందర్భంగా దత్తగిరి మహారాజ్ ఆశ్రమంలో వివిధ ప్రాంతాల భక్తులతో సందడి నెలకొంది. మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేషన్ చైర్మన్లు మఠం బిక్షపతి, నరోత్తం, జహీరాబాద్ డిఎస్పి సైదా, జహీరాబాద్, సంగారెడ్డి, నారాయణఖేడ్, రాయికోడ్, ఝరాసంగం, బీదర్ తదితర ప్రాంతాలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు.

## ప్రజలందరూ శారీరక పరిసరాల పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరి చేరవు

**- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 23:
ప్రజలందరూ వ్యక్తిగత శారీరక మరియు పరిసరాల



పరిశుభ్రత పాటిస్తే వ్యాధులు దరిచేరవని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఈ సందర్భంగా శనివారం నార్సింగి మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఉన్న మందుల గదికి వెళ్లి నిల్వ ఉన్న వివిధ రకాల మందులను పరిశీలించారు. అలాగే మందుల నిల్వలా రిజిస్టర్ సిబ్బంది హాజరు పట్టిక ఓపి రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రి నిర్వహణపై వైద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో ఉన్న ఇంజక్షన్ గది మరియు మందులు నిలువ గది వ్యాక్సిన్ లను పరిశీలించారు. ఆసుపత్రిలో



జరుగుతున్న ప్రసవాలు మరియు వైద్య చికిత్సలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత వారం రోజులుగా భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసాయని ఇప్పుడు వర్షాలు తగ్గుముఖం పట్టిన సందర్భంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా వంటి విష జ్వరాలు వ్యాప్తించే అవకాశం ఉందని వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రామాలలో పంచాయతీ సెక్రటరీలు ఆశా కార్యకర్తలు ప్రతి ఇంటిని సందర్శించి పరిసరాలలో నీరు నిలువ ఉండకుండా తొలగించడం మరియు దోమల లార్వాలను సమూలంగా నిర్మూలించడానికి ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే మండల కేంద్రంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు.ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సంబంధిత శాఖల అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సోదరుడిని కలిసిన మాజీ ఎమ్మెల్యే



**మనోహరాబాద్ వెలుతురు న్యూస్ ఆగస్టు 23 :**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సోదరుడు కొండల్రెడ్డిని సీఎం నివాసంలో శనివారం నాడు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అలాగే రాష్ట్రతాజ మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షులు మనోహరాబాద్ పంచాయతీ మాజీ సర్పంచ్ చిటుకుల మైపాల్ రెడ్డి,నాయకులు వెంకట్ రేడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. పలు సమస్యలపై చర్చించారు నాయకులు ప్రజాప్రతినిదులు తదితరులు పాల్గొన్నారు.

## నలుగురు పేకాటరాయళ్ళను అరెస్టు చేసిన జహీరాబాద్ పట్టణ పోలీసులు

**- వివరాలు వెల్లడించిన పట్టణ ఎస్ఐ వినయ్ కుమార్...**



**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణం లోని అల్లీపూర్ లో పేకాట ఆడుతున్న వారిని జహీరాబాద్ పట్టణ ఎస్ఐ కె. వినయ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి పట్టుకున్నారు. ఎస్ఐ తెలిపిన వివరాలు... పేకాట ఆడుతున్న విషయం తెలుసుకుని దాడి చేసి నలుగురిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వారి నుంచి రూ.1400 నగదు, 3 మోటార్ సైకిళ్లు, 3 మొబైలు ఫోన్లను, 52 పేకాట ముక్కలను స్వాధీనం చేసుకుని కేసు నమోదుచేసినట్లు వారు చెప్పారు. ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్ట రిత్య చర్య తీసకుంటామని హెచ్చరించారు.

## సిపిఎస్ రద్దుకు తపస్ ఆధ్వర్యంలో నల్ల బ్యాడ్జీలతో నిరసన




**మెదక్ టౌన్ వెలుతురు ఆగస్టు 23:**
తపస్ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి, ఓ పి ఎస్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల లో నల్ల బ్యాడ్జిలతో నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తపస్ మెదక్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్, జిల్లా ఉపాధ్యక్షుడు మాధవరెడ్డి, ఉపాధ్యాయులు హేమలత, ప్రశాంత, జాసిమిన్, శ్రీవాణి, సరళ, కమల,వెంకట సుబ్బులు, నస్రీన్, సఫియా తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు.**

**మెదక్ జిల్లా వెలుతురు న్యూస్ ఆగస్టు 23:**
మెదక్ జిల్లాలో ఈ మధ్య జరిగిన సైబర్ నేరలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు అవగాహనా కలపించాలానే ఉదేశ్యంతో జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్,ఇంపర్సొనేషన్ ఫ్రాడ్,లోన్ ఫ్రాడ్ వంటి ముఖ్యమైన కేసుల గురించి శనివారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జిల్లాలో ఇటీవల జరిగిన సైబర్ నేరాల బారిన పడి డబ్బులు పోగొట్టుకున్న బాధితుల వివరాలు తెలిపారు.తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో బాధితుడు ఇన్స్టాగ్రామ్ లో ఒక ప్రకటన చూసి ప్రకటనకు ఆ వ్యక్తి తన ఆసక్తి కనబరుస్తూ మెసేజ్ పంపించాడని వెంటనే అతడిని వాట్సాప్ గ్రూప్‌లో చేర్చారని తరవాత మోసగాళ్లు ఒక లింక్ పంపి %ఒఒఒ.ఎశీఎఝజూఘఒఎఅశ్ర.ఎశీఎ% అనే నకిలీ ప్లాట్‌ఫామ్ ద్వారా పెట్టుబడి పెట్టమని ప్రలోభపెట్టారని అతనికి లాభాలు చూపించి బాధితుడికి నమ్మకం కలిగించేదుకు మొదట ?15,000 విత్‌డ్రా చేసుకోవడానికి అనుమతించారని ఈ నకిలీ ప్లాట్ ఫామ్ నిజమైనదని నమ్మి, అతను దాదాపు ?25 లక్షలు పెట్టుబడి పెట్టి మోసపోయానని గ్రహించి 1930 కి కాల్ చేసి తన పిర్యాదును నమోదు చేసాడని తెలిపారు.అలాగే శంకరంపేట్-ఆర్ కు చెందిన వ్యక్తికి ఒక




గుర్తు తెలియని నెంబర్ నుండి కాల్ వచ్చిందని మోసగాడు మాట్లాడుతూ నేను ధని/ ముద్ర లోన్ ఎక్సక్యూటివ్ ను అని పరిచయం చేసుకొని మీకు 2లక్షల లోన్ మంజూరు అయిందని చెప్పి విడతల వారీగా 27000 చెల్లించి మోసపోయి పోలీసులను ఆశ్రయించాడని తెలిపారు.మరో కేసు విషయంలో శివంపేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిందని కేసులో బాధితుడు 40000 రూపాయలు పోగొట్టుకున్నారని వెల్లడించారని మోసపోయామని గమనించి సంబంధిత పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారని తెలిపారు.ఈవిధంగా మీకు ఎవరైనా డబ్బులు పంపించామని మెసేజ్ ద్వారా అడిగినట్లయితే ఫోన్ చేసి అడిగి తెలుసుకొని మాత్రమే డబ్బులు పంపించాలని సూచించారు.ఎవరైనా అనుమానాస్పద కాల్స్ చేస్తే వెంటనే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.ప్రజల భద్రత కోసం సైబర్ క్రైమ్ విభాగం 24 గంటలు అందుబాటులో ఉంటుందని ఎవరైనా మోసపోతే వెంటనే 1930 కి కాల్ చేసి సమాచారం ఇవ్వాలని ఎస్పీ తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలు అమలు చేయాలి

- **వృద్ధాప్య, వికలాంగుల పెన్షన్ లను వెంటనే పెంచాలి...**
- **వికలాంగునికి రావాల్సిన బకాయి పెన్షన్ రూ. 60,000 లు చెల్లించాలి...**
- **ప్రతి వృద్ధాప్య,వితంతు, ఒంటరి మహిళ, పెన్షన్ దారుడికి ప్రభుత్వం రూ.40,000 బకాయి పడింది...**

**జహీరాబాద్ వెలుతురు ఆగస్టు 23:**
కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చి నమ్మించి ఓట్లు దండుకొని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు నడుస్తున్న ఇప్పటి వరకు ఏ ఒక్క హామీ



అమలు చేయలేదని ఎస్సి కార్పొరేషన్ మాజీ చెర్మెన్ వై.నరోత్తం ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...వృద్ధాప్య పెన్షన్లు, వితంతు పెన్షన్లు, ఒంటరి మహిళలకు ఇచ్చే పెన్షన్లు రూ.4000 కు పెంచుతామని అన్నారు కాని ఇప్పటి వరకు అమలు చేసింది లేదని అన్నారు. వికలాంగుల పెన్షన్ రూ. 6000 పెంచుతామని అన్నారు ఆ వికలాంగులకు కూడా అన్న మాట ప్రకారం ఇప్పటి వరకు పెంచింది లేదు... ఇచ్చింది లేదని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వృద్ధుల, వికలాంగుల ఉసురు తప్పక తగులుతుందని పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎంత ఇచ్చిందో అంతే పెన్షన్ ఇస్తున్నారే తప్ప వీరు కొత్తగా ఇస్తున్నది ఏమి లేదని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తెలంగాణా ప్రజలకు ఇంత దారుణంగా మోసం చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ పని తనానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలను ఎన్నికల్లో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలను తుంగలో తొక్కడం దుర్మార్గపు చర్య అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్న ప్రజలపై ప్రేమ ఉన్న ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి 20 నెలలుగా ప్రతి ఒక వికలాంగునికి రావాల్సిన బకాయి పెన్షన్ రూ. 60,000 లు, ప్రతి ఒక వృద్ధాప్య,వితంతు, ఒంటరి మహిళలకు రూ.40,000 లు బకాయి డబ్బులను వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అన్నిటిని అమలు చేసి స్థానిక ఎన్నికల్లో ఓట్లు అడగాలని అన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అన్ని హామీలను ఏ ఒక్కటి అమలు చేయకపోయినా వచ్చే స్థానిక ఎన్నికల్లో గట్టిగా బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు జి.నర్సింలు, శికారి గోపాల్ పాల్గొన్నారు.

# జానపదాన్ని రక్షించడానికి తెలంగాణ జానపద అకాడమీ తక్షణమే ఎర్పాటు చేయాలి

## జానపద జన జాతర డిమాండ్





**హైదరాబాద్ వెలుతురు ఆగస్టు 23:** జానపదమే తెలంగాణ ప్రాణ పదం అంటూ అంతర్జాతీయ జానపద దినోత్సవం సందర్భంగా జానపద జన జాతర కార్యక్రమం తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం %ఆ% కోవిదా అర్ట్ అకాడమీ సంయుక్తంగా నిర్వహించిన జానపద జాతర కార్యక్రమం సుందరయ్య కళా నిలయంలో సకల కళల కళాకారులు పాల్గొన్నారు రాష్ట్ర వ్యాప్త కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాబందువు అనూహ్యరెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో నృత్యం నాటకం సంగీతం కళలు ఫోటోగ్రఫీ జానపదం భాషా సాహిత్యం వంటి విభాగాలు కలిపి ఒక సాంస్కృతిక సముదాయాన్ని వెంటనే నిర్మించాలని సాంస్కృతిక కళాశాల ఆడిటోరియాలు కాన్ఫరెన్స్ హాల్ ను ప్రతి మండల హెడ్ క్వార్టర్ లో మంచి సినిమాలకు ప్రదర్శించే ఏర్పాట్లు మ్యూజియంలో గ్రంథాలయాలు ఆర్ట్ గ్యాలరీలు ఏర్పాటు చేయాలని తక్షణమే తెలంగాణ జానపద అకాడమీ ఎర్పాటు చేయాలని , శ్యామ్ బెనగల్ సినిమా అకాడమీ, బాలల సినిమా అకాడమీ ఈ సందర్భంగా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ జానపద కళాకారుల వృత్తి ఉపాధి వికాసానికి నాంది పలికాలని డిమాండ్ చేశారు



తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ

1)తెలంగాణ కళాకారులను సమగ్ర సర్వే చేసి కళాకారులందర్నీ గుర్తించి గుర్తింపు కార్డులు ఇవ్వాలి

2)కళాకారులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి అర్హులైన కళాకారులందరికి పది వేల రూపాయలు జీవనభృతి ప్రతి నెల ఇవ్వాలి

3) 55 సంవత్సరాలు దాటిన కళాకారులందరికి 5 వేయిలు వృద్ధాప్య పింఛన్లు ఇవ్వాలి

4) ప్రతి కళాకారునికి ఈ ఎస్ ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

5) బస్సు, రైలు ఉచిత ప్రయాణ సౌకర్యాలు ప్రతి కళాకారునికి కల్పించాలి

6) ప్రతి కళాకారునికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు మంజూరి చేయాలని అన్నారు

7) ప్రభుత్వ సాంస్కృతిక కార్యక్రమాలు డిపిఆర్ఓ ద్వారా అందరికీ అవకాశాలు ఇవ్వాలి సంవత్సరం లో 100 రోజులు తగ్గకుండా ప్రదర్శనలు ఇప్పించాలి

8) ప్రమాదవశాత్తు మరణించిన కళాకారులకు 10 లక్షలు సాధారణంగా మరణించిన కళాకారులకు 5 లక్షలు అందజేయాలి

9) ప్రభుత్వ ఉద్యోగాల్లో ఆర్మీ కోటా ఎస్సీ, ఎస్టీ కోటా లాగా కళాకారుల (రిజర్వేషన్) ఏర్పాటు చేయాలి

10) ఆగస్టు 22న ప్రపంచ జానపద దినోత్సవ సందర్భంగా పది రోజులు తెలంగాణ పల్లె నుంచి పట్నం దాకా జానపద కళల జన జాతర నిర్వహించాలి

11) ప్రాచీన పురావస్తు కళాఖండాలను జానపదుల వాయిద్యాలను భద్రపరిచేందుకు ప్రత్యేక మ్యూజియంలను ఏర్పాటు చేయాలి

12) తెలంగాణలో గ్రంథాలయాలన్నింటిని పునరుద్ధరించి నిధులు కేటాయించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం ప్రవేశపెట్టగా సకల కళల కళాకారులు అమొదం తెలిపారు ఈ హక్కుల సాధన కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు కోవిదా అర్ట్ అకాడమీ గౌరవ సలహాదారులు పి ఎన్ మూర్తి నెహ్రూ బాల భవన్ లను తక్షణమో పునరుద్ధరించే కార్యక్రమం చేపట్టాలని 10 జిల్లాలు శిల్పారామాలను ఏర్పాటు చేయాలని వాటికి భూములు కేటాయించి తక్షణమే నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జి. రాములు కార్యదర్శి కె హిమబిందు, విజ్ఞాన దర్శిని టి రమేష్ నృత్య గురువులు లావణ్య తదితరులు పాల్గొన్నారు గురువులకు “గురువందనం” కార్యక్రమం జానపద కళాకారులకు గౌరవ సత్కారం కళాకారులందరికి సర్టిఫికెట్లు మెడల్స్ వేసి అభినందనలు తెలియజేశారు









## సీఎం సహాయ నిధి నిరుపేదలకు వరం

**- ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎం సహాయ నిధి చెక్కును అందజేసిన పార్లమెంట్ ఇంచార్జ్ జి శుక్లవర్ధన్ రెడ్డి...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 23:** నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిది అని, పేదలు అనారోగ్యానికి గురై మెరుగైన వైద్యం కోసం సొంత ఖర్చులతో చికిత్స పొందిన అనంతరం వైద్యం కోసం అయిన ఖర్చును రిఫండ్ కోసం దరఖాస్తు చేసుకుంటే రాష్ట్ర ప్రభుత్వం వారికి తిరిగి సీఎం రిలీఫ్ రూపంలో కొద్దీ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తుందని పార్లమెంట్ ఇంచార్జ్ గంకటి శుక్లవర్ధన్ రెడ్డి అన్నారు. శనివారం నాడు పట్టణంలోని స్థానిక ఎంపీ క్యాంప్ కార్యాలయంలో పట్టణంలోని బసవ నగర్ కాలానికి చెందిన లబ్దిదారులు ప్రవీణ్ కుమార్ కు జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కార్ చొరవతో మంజూరు అయిన 60 వెయ్యిల సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంఆర్ఎఫ్) చెక్కును శుక్లవర్ధన్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరమని అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక భరోసా కల్పిస్తూ ఆదుకుంటుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పేదల వైద్యానికి పెద్దపీట వేస్తూ రాజీవ్ ఆరోగ్యశ్రీని బలోపేతం చేసి ఈ పథకం ద్వారా మరిన్ని వ్యాధులకు ఉచిత చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చిందని వివరించారు. ఈ సహాయ నిధి చెక్కుల మంజూరుకై కృషి చేసిన ఎంపీ సురేష్ షెట్కార్ కి కృతజ్ఞతలు తెలిపారు.

## అధికారిపై కక్షతో నీటి పురుగులమందు

**- విద్యార్థుల అస్వస్థతతో బయటపడ్డ బండారం**

**జయశంకర్ భూపాలపల్లి,ఆగస్ట్23( వెలుతురు):** అధికారిపై కక్షతో గురుకుల పాఠశాల సిబ్బంది తాగునీటిలో పురుగుల మందు కలిపడంతో విద్యార్తులు అస్వతస్థకు గురయ్యారు. దీంతో వారంతా ఆస్పత్రి పాలయ్యారు. ఈ ఘటన జిల్లా కేంద్రం భూపాలపల్లిలో కలకలం రేపింది. పట్టణంలోని గురుకుల విద్యాలయంలో శుక్రవారం కలుషిత నీరు తాగి 11 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. గురుకుల విద్యాలయంలో పనిచేస్తున్న ప్రత్యేక అధికారి బి.వెంకన్నపై కక్షసాధింపు చర్యలో భాగంగా సైన్స్ టీచర్ రాజేందర్‌తోపాటు– మరో ఇద్దరు ఉపాధ్యాయులు, వంట మనిషి నలుగురూ కలిసి తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు– విచారణలో తేలింది. నలుగురు సిబ్బందిని సస్పెండ్ చేస్తూ జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ ఆదేశాలు జారీ చేశారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ, ఎస్పీ కిరణ్ కరే, ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తదితరులు పరామర్శించారు. సైన్స్ టీచర్ రాజేందర్ తాగునీటిలో పురుగుల మందు కలిపినట్టు విద్యార్థులు.. కలెక్టర్, ఎస్పీకి తెలిపారు.

## ట్రాఫిక్ కు అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

**- పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ హెచ్చరిక...**






**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 23:** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని ప్రధాన రోడ్డుకు ఇరువైపుల వాహన దారులు ఎక్కడ పడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయటం వల్ల ప్రజా, వ్యాపార రవాణా రాకపోకలకు ఇబ్బందిగా మారిందని పట్టణ ఎస్ఐ కె వినయ్ కుమార్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వారు తమ సిబ్బందితో కలిసి ఎన్ఫోర్స్మెంట్ లో భాగంగా భవాని మందిర్ ఎక్స్ రోడ్ నుంచి జహీరాబాద్ బస్టాండ్ వరకు స్పెషల్ డైవ్ నిర్వహించి ట్రాఫిక్ ని అంతరాయం లేకుండా చేసి, 28 ఈ–చాలన్ కేసుల జరిమానా రూ. 20475లు, 3 డ్రంక్ అండ్ డైవ్ కేస్ లు విదించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఐ కె. వినయ్ కుమార్ మాట్లాడుతూ... బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించరాదన్నారు. అదేవిదంగా మద్యం సేవించి వాహనాలను నడుపరాదని, ఇది చట్ట రీత్య నేరమన్నారు. ఇక మీదట ట్రాఫిక్ ను అంతరాయం కలిగించే విదంగా చేసిన వారిపై మోటార్ వెహికల్ చట్టం, క్రిమినల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోబడునని ఎస్ఐ తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో శాంతియుతంగా పండుగ వేడుకలను జరుపుకోవాలి

**- శాంతి కమిటీ సమావేశం ఏర్పాటు చేసిన జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు...**

**- హద్నూర్ ఎస్ఐ సుజిత్...**



**జహీరాబాద్ వెలుతురు ఆగష్టు 23:** గణేష్ ఉత్సవ వేడుకలు శాంతియుతంగా, సామరస్యంగా, గణేష్ మండపాల్లో వివిధ సౌకర్యాలను సమకూర్చేందుకే ఉత్సవ నిర్వాహకుల నుండి ముందస్తు సమాచారాన్ని సేకరిస్తున్నట్లు జహీరాబాద్ రూరల్ సీఐ జక్కుల హనుమంతు అన్నారు. శనివారం జహీరాబాద్ న్యాల్ కల్ మండలంలోని హద్నూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మండలంలోని గణేష్ ఉత్సవ కమిటీ, మిలాద్ –ఉన్ –నబీ ఉత్సవ నిర్వాహకులతో శాంతి కమిటీ సమావేశంను ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ నిర్వాహకులు, యువకులు సమావేశానికి అధిక సంఖ్యలో హాజరయ్యారు. స్థానిక ఎస్ఐ డి.సుజిత్ ఆధ్వర్యంలో జరిగిన శాంతి కమిటీ సమావేశంలో సీఐ జక్కుల హనుమంతు ఉత్సవ నిర్వాహకులకు పలు సూచనలు ఇచ్చారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు తప్పనిసరిగా ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకొని అనుమతి పొందాలని సూచించారు. మండపాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు, విద్యుత్ సౌకర్యం, తదితర సౌకర్యాలను సమకూర్చు కోవాలన్నారు. నిర్వాహకులు తప్పనిసరిగా రాత్రి వేళల్లో మండపాల్లోనే అందుబాటులో ఉండాలన్నారు. అంతేకాకుండా “మిలాద్ –ఉన్ –నబీ” పర్వదినాన్ని పురస్కరించుకొని ఇరువురు ఉత్సవ నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుతంగా పండగలను జరుపుకోవాలని, ఏమాత్రం విఘాతం కలిగించిన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రధానంగా వినాయక నిమజ్జనం రోజున నిర్వాహకులు మరింత అప్రమత్తంగా ఉండాలని, నిమజ్జనం వేళ అసౌకర్యానికి గురైతే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మల్లేష్, ఈరన్న, జైపాల్ రెడ్డి, నరేష్, విష్ణు, ఆసిఫ్, షబ్బీర్ ఖాన్, సలీం, అబుబకర్, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ఉత్సవ నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## నవభారత సాక్షరత కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా నిర్వహించాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య**



**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23** జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ పి. చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా వయోజన విద్య కార్యక్రమంలో జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, జిల్లా విద్యాధికారి ఎస్. యాదయ్య లతో కలిసి మండల విద్యాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నవభారత సాక్షరత కార్యక్రమాన్ని సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం కొరకు ఉల్లాస్ కార్యక్రమాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందని, నిరక్షరాస్యతను పూర్తిగా తగ్గించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని, వయోజనులైన ప్రతి ఒక్కరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఉల్లాస్– నవభారత్ సాక్షరత కార్యక్రమం ద్వారా 15 సంవత్సరాలు ఆ పైబడిన నిరక్షరాస్యులను గుర్తించి వారికి ప్రాథమిక అక్షరాస్యత, ప్రాథమిక విద్యతో పాటు కీలక జీవన నైపుణ్యాలు, ఆర్థిక అక్షరాస్యత అందించడం జరుగుతుందని తెలిపారు. ఉల్లాస్ కార్యక్రమాన్ని మండల స్థాయిలో విజయవంతం చేసే విధంగా మండల విద్యాధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు చౌదరి, సత్యనారాయణ, డి.ఆర్.పి.లు జనార్దన్, సుమన్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.









# జానపదమే తెలంగాణ ప్రాణ పదం

**79 ఏళ్ల స్వాతంత్రం నాటి నుండి నేటి వరకు కళాకారుల అవిశ్రాంత పోరాటం, పోరాటయోధుడే పాలకుడైతే భవిష్యత్తు బంగారం అనుకున్నారు మన రాష్ట్రం - మన కళా సంపద, మన రాష్ట్రం మన సాంస్కృతిక విధానం తో ముందుకు సాగుతోంది అనుకున్నాం.పదెళ్ళుపట్టించుకోలేదు**



ఆరోజు 1947 స్వాతంత్ర పోరాటానికి నాయకత్వం వహించిన జవహర్ లాల్ నెహ్రూ కు ఒక ఆలోచన తట్టింది వేలాది సంవత్సరాల సంస్కృతికి నిలయమైన భారత దేశంలోని భాష, కళలకు, సినిమాలకు ఒక స్పష్టమైన "కల్చరల్ పాలసీ" ఉండాలి



కదా,ఏ దేశానికైనా.. ఏ భాష కైనా ఏ కళలకైనా ఒక స్పష్టమైన సాంస్కృతిక ప్రణాళిక లేకుండా కళలు అభివృద్ధి చెందడం సాధ్యం కాదు అవి క్రమ పద్ధతిలో ఎదగడానికి వీలు లేదు అన్న విషయాన్ని ఆలోచించిన నెహ్రూ 'మెహతా కమిటీ' వేశారు జానపదం సాహిత్యం, సంస్కృతి, నాటకము, సినిమా తదితర రంగాలపైన ప్రణాళికలు రూపొందించమని నిర్దేశించారు "జానపదసాహిత్యం తల్లి లాంటి పాత్ర" పోషిస్తుందని అనాడు మాక్సిమ్ గోర్కి అన్న మాటలు మదిలో మెదిలాయి.. సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామా లాంటి జాతీయ సాంస్కృతిక సంస్థల్ని భారత ప్రభుత్వం ఏర్పాటు చేసింది .సినిమా రంగ అభివృద్ధికి ఫిలిం పాలసీని సూచించింది జవహర్ బాలభవన్ లు క్రీడా సాంస్కృతికోత్సవాలు ఏర్పాటు చేసి కళారంగానికి వారు ఊతం ఇచ్చారు

తెలంగాణ ఏర్పడి 12 సంవత్సరాలు కావస్తుంది సాంస్కృతిక పాలసీని రూపొందించుకోవలసిన తక్షణ అవసరాన్ని గుర్తించాల్సి ఉంది తెలంగాణ జీవితం విలక్షణమైంది తెలంగాణ సంస్కృతి విశాలమైంది తెలంగాణ కళలు విస్తారమైనవి తెలంగాణ సాహిత్యం విశిష్టమైనది అలాగే తెలంగాణ సినిమా రంగం కూడా రూపుదిద్దుకోవాల్సి ఉంది తెలంగాణ సాయుధ పోరాటం లో గానీ ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కవులు కళాకారులు పోషించిన పాత్ర అనితర సాధ్యమైంది తెలంగాణ సమాజాన్ని ఏకతాటి పైకి తేవడంలో వారి పాత్ర ఎంతో స్లాగనీయమైంది అందుకే సరిగ్గా ఇప్పుడు తెలంగాణ సాహిత్యాన్ని తెలంగాణ జానపద కళలని ప్రణాళిక బద్ధంగా గుర్తించడం ప్రోత్సహించడం భావితరాల వారికి భద్రపరచడం తక్షణం జరగాల్సి ఉంది ఇదంతా మన రాష్ట్రానికి కల్చరల్ పాలసీ ఉన్నప్పుడే మాత్రమే సాధ్యమవుతుంది లేకుంటే ఎక్కడికక్కడ వ్యక్తి గతంగా ప్రోత్సాహకాలు ఇవ్వడం, అవార్డుల ఏర్పాటు చేయడంతోనే సరిపోతుంది సమగ్ర సాంస్కృతిక అభివృద్ధి సాధ్యం కాదు పై వర్గాల నుండి వచ్చిన వారు కింది వర్గాన్ని చూడాలి కిందివర్గము నుండి వచ్చిన వారు అట్టడుగు వర్గాల నుండి వచ్చిన వారిని స్పర్శించాలి దర్శించాలి వారిలో ఉన్న అసమానతలను తగ్గించాలి అభివృద్ధి చేయాలి అండగా నిలబడాలి
ఇది సామాజిక ధర్మం

కానీ 79 ఏళ్ల స్వాతంత్రంలో జానపదులను అశ్రిత ఉపకులాలను పట్టించుకున్న పాపాన పోలేదు.12 ఏళ్లుగా కళాకారులకు ఒకే ఒక్క సంక్షేమ పథకం కూడా ప్రవేశపెట్టలేదు వీళ్లంతా ప్రభుత్వ గుర్తింపుకు నోచుకోలేదు రవీంద్ర భారతి మెట్లు ఎక్కలేదు ఇవి అంటరాని కళారూపాలు వీటికి ఆదరణ లేదు అడుక్కోవడం తప్ప పాలకులను ప్రశ్నించలేరు వీళ్ళ పోషకులు వీళ్ళ బతుకులను వదిలేసారు రాజకీయ నాయకులు వదిలేశారు ఒకప్పుడు వీళ్ళ బతుకులు బాగోగులు చూసుకుంటాం అని రాగి రేకుల మీద తరతరాలుగా సంతకాలు చేసిన వారు పట్టించుకోవడం లేదు ఈ జానపద కళాకారుల గూడు, గోడు ఎవరికి వినిపించాలి. వీళ్ళ బతుకులన్ని కులం సర్టిఫికెట్ల దగ్గరనే కొట్లాడి కూనరిల్లుతున్నారు వీళ్లంతా వంశపారంపర్యంగా ఏ పోషక కులాన్ని ఆశ్రయించి బతికారు పోషకులు వదిలేసినా పస్తులైన ఉన్నారు కానీ ఇతరులను ఆశ్రయించలేదు వారి నీతి నియమాలకు కట్టుబడి ఉన్నారు. కులాలకు దైవత్వాన్ని ఆపాదించి ఆ కులాల గౌరవాన్ని పెంచి, వాళ్ల ఆత్మస్థైర్యాన్ని మనో ధైర్యాన్ని అందించారు.నేడు జానపద కళాకారుల అందరి ముఖాల్లోనూ వారి చూపుల్లోనూ తీవ్రమైన బాధ చెప్పులు లేని కాళ్ళు అరిగేలా తిరిగి తిరిగి అలిసిపోయారు వీరి మాటలు విన్నప్పుడు మనసు కరిగించింది కదిలించింది కూడా మా కులాలకు మా కళలకు మా వృద్ధులకు ఆదరణ లేదయ్యా తరతరాలుగా కుల పురాణాలను మా గానాలతోనూ ఆటపాటలతోనూ మా సంగీత పరికరాలతోను అలరించిన కళారూపాలు అదృశ్యమై చావ లేక బతక లేక బతుకిడ్చుతున్నా సజీవ కుల కళాకారులమంటూ.. మా ఉనికే మాయమైంది అంటూ ఆందోళన చెందుతున్నారు బతుకులను బాగు చేసి కనీసం మాకు పింఛన్ లాంటివి ఇచ్చి ఆదరించండి పెద్దలారా..? అంటూ అడిగిన తీరు కడుదయనీయం 80 ఏళ్లు పైబడిన ఓ వృద్ధుడు నా వాయిద్య పరికరం నాకు ప్రాణం నా ఆస్తిత్వంకోసం నాకు నేను వాయించుకుంటూ నిద్రపోతున్నా ..అంటుంటే ఆవేదనకు గురయ్యాం ప్రభుత్వం నుండి అందాల్సిన ఏ ఒక్క ఫలాలు అందడం లేదు వీళ్లంతా పాలకులు విస్మరించిన జనం, ఓటు బ్యాంకు లేని సంచార కులం, మైనార్టీ కులం ,అట్టడుగు జాతులు సామాజిక వివక్షకు, అణిచివేతకు నిర్లక్ష్యానికి గురైన వారిని ఉద్దేశిస్తూ.. ఇ హెచ్ కార్ అనే చరిత్రకారుడు what is history? History from below అట్టడుగు స్థాయి నుండి చరిత్ర అని అంటాడు అట్టడుగు ప్రజల చరిత్ర అసలుసిసలైన చరిత్ర అనే భావంతో అన్నారు నేటికీ తెలంగాణ లో 36 జానపద కళారూపాలు వాటి ఉనికినే కోల్పోయింది. పాలకుల నిర్లక్ష్యం వల్ల సరైన ఆదరణ లేక కుదేలైపోయి కనుమరుగయ్యాయి .ఇంకా తెలంగాణలో దాదాపు 65 కు పైగా కళారూపాలు తెలంగాణ గడ్డమీద కోన ఊపిరితో ఉన్నాయి లక్షలాదిమంది కళాకారులు ఈ వృత్తులపై ఆధారపడి అనేక ఆటుపోట్లను తట్టుకొని ప్రజాధరణతో నేటికీ కొనసాగుతున్నాయని వెల్లడయ్యింది తెలంగాణలో మనుషులకే చరిత్ర కాదు,ప్రతి పల్లెకు, చెరువుకు, నదికి ,కొండకు, కోనకు, గుహకు బండకు, కోటకు ఒక చరిత్ర ఉంది ఆ చరిత్ర ను తెలుపమని జానపదులను కదుపితే.. ఎన్నో ఆసక్తికర విషయాలను చెబుతారు ఇవి ఒక తరం నుండి మరో తరానికి సంక్రమించాయి ఈ నేల, నీళ్లు గాలి ,లాగానే నిజమైనవని ప్రజలు విశ్వసిస్తారు సర్దార్ పాపన్న, పండుగ సాయన్న,మీరాసాయబ్ సమ్మక్క సారలమ్మ తదితర వీరగాథలన్ని వీరి కంఠం లో భద్రపరిచినవే.. శ్రీరాముడు పాదం మోపిన ప్రదేశాలు, సీతమ్మ స్నాన ఘట్టాలు, పాండవుల పర్యటనలు ఇక్కడ ప్రతి పల్లెలో దర్శనమిస్తాయి తెలంగాణ కళాకారులంటే? సాయుధులైన సైనికులు ఇక్కడి జానపదం అంటే ? పల్లెపదం, ప్రజలకు ప్రాణపదం ఇవే సకల కళలకు మూలం జానపద సాహిత్యం జానపద వృత్తి కళాకారులు తరాల సంస్కృతికి ప్రదాతలు, నాగరికతకు నిర్మాతలు , జానపద కళలు సామూహిక జ్ఞాన సంపదలు, శ్రమైక జీవన సౌందర్య దృష్టికి ప్రతిరూపాలు ,ఏళ్ల తరబడి వారు సముపార్జించిన జ్ఞాపకాలు అనుభవాలను నేడు కాపాడుకుందాం కళాకారుల కనీస అవసరాలను తీర్చేందుకు కేరళ, కర్ణాటక రాష్ట్రంలా సమగ్ర సాంస్కృతిక విధానం రూపొందించుకోని ప్రత్యేకంగా జానపద అకాడమీ ఎర్పాటు చేసుకున్నారు తక్షణమే తెలంగాణ జానపద అకాడమీ ఎర్పాటు చేయాలి "శ్రేష్టులు దేన్ని ఆచరిస్తున్నారో.. దాన్ని అనుకరించాలన్న గీతా వాక్యాన్ని" ఇక్కడి ప్రభుత్వాలు కూడా అనుసరిస్తాయని "ప్రపంచ జానపద దినోత్సవ" సందర్భంగా కళాకారులు గా ఆశిద్దాం !



**భూపతి వెంకటేశ్వర్లు రాష్ట్ర అధ్యక్షులు**
**తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం,**
**9490098343**

## అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**వెలుతురు మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఆగస్టు 23**

ప్రజలకు త్రాగునీటిని అందించేందుకు చేపట్టిన అమృత్ 2.0 పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం జిల్లాలోని బెల్లంపల్లి పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 పనులను తహసిల్దార్ కృష్ణ, మున్సిపల్ కమిషనర్ రమేష్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా నివాసాలకు త్రాగునీరు అందించడంతో పాటు అమృత్ 2.0 పథకంలో నిర్మిస్తున్న నీటి ట్యాంకుల ద్వారా త్రాగునీటిని సరఫరా చేసేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పనులు వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని సబ్ కలెక్టర్ మనోజ్, తహసిల్దార్ కృష్ణ లతో కలిసి సందర్శించి వార్డులు, ల్యాబ్, మందుల నిల్వలు, రిజిస్టర్లు, పరిసరాలను పరిశీలించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు



మెరుగైన వైద్య సేవలు అందించాలని, జ్వర పీడితులకు ప్రత్యేక వార్డు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని తెలిపారు. వైద్యులు, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలని, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ రోగులకు వైద్య సేవలు అందించాలని తెలిపారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వార్డులు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్రజలకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని తెలిపారు. ఆసుపత్రికి ప్రహరీ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. డయాలసిస్ సెంటర్ ను పరిశీలించి కిడ్నీ బాధితులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కన్నాల గ్రామంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు కొరకు అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఆదిలాబాద్ నియోజకవర్గంలో దాదాపు 25 వేల ఎకరాల వరకు నష్టం వాటిల్లింది

- ఎమ్మెల్యే పాయల్ శంకర్



ఆదిలాబాద్ వెలుతురు ఆగస్టు 23:
ఇటీవల జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు ఆదిలాబాద్ నియోజకవర్గంలో దాదాపు 25 వేల ఎకరాల వరకు నష్టం వాటిల్లిందని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు, శనివారం రూరల్ మండలం చాందా గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో భారీ వర్షాలకు నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భారీ వర్షాలకు పెనుగంగు, సత్నాల, మత్తడి వాగు వర్ద ఉధృతి కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు అన్నారు. రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నష్టపోయిన పంటలలో సర్వే త్వరగా చేపట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన రైతులకు పరిహారం అందే విధంగా చర్యలు తీసుకుంటానని భరోసా కల్పించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఫసల్ బీమా పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో అశోక్ రెడ్డి శ్రీనివాస్ సత్యం రంగన్న తదితరులు ఉన్నారు





# యూరియా కొరతపై కేంద్ర,రాష్ట్రాల హైడ్రామా

**- రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలం**

**- మండిపడ్డ బిఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు**



**హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):**
రైతు ప్రయోజనాలు పక్కన బెట్టి, ఎరువుల కొరత విషయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రామాకు తెరతీసాయని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. యూరియా కొరత తీర్చడంపై దృష్టి పెట్టడం మానేసి, తమ తప్పు లేదన్నట్లు- చేతులు దులుపుకోవడం సిగ్గుచేటన్నారు. 'దేశంలో యూరియా కొరత లేదని ఒకవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటిస్తుంటే, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాత్రం కేంద్రం ఇవ్వడం లేదంటున్నారు. వీరద్దరిలో ఎవరు నిజం? ఎవరు అబద్ధం? ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వమా? లేక రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వమా' అని హరీశ్ రావు నిలదీసారు. దేశవ్యాప్తంగా 143 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా అవసరమైతే, అందుబాటు లో 183 లక్షల మెట్రిక్ టన్నులు ఉన్నాయని, ఇప్పటికే 155 లక్షల మెట్రిక్ టన్నులు విక్రయించామని కేంద్రం ప్రకటించిన విషయాన్ని గుర్తు చేసారు. ఇదే విధంగా, ఉఆ 45 లక్షల టన్నుల అవసరానికి 49 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని, కఔ 58 లక్షల టన్నుల అవసరానికి 97 లక్షల టన్నులు అందుబాటు-లో ఉన్నాయని కేంద్రం తెలిపిందని తెలిపినట్లు- గుర్తు చేసారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాలు నిజమైతే, రైతులకు ఎరువులు అందించడంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వమే తప్పిదానికి బాధ్యత వహించాలన్నారు. దేశం మొత్తంలో ఎరువుల కొరత లేకపోయినా, తెలంగాణలో మాత్రం రైతులు ఇబ్బందులు పడుతుండటం రేవంత్ సర్కారు నిర్లక్ష్యాన్ని చూపుతుందని విమర్శించారు. రైతులను మోసం చేయడం మానేసి, తక్షణమే అవసరమైన ఎరువులు రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని హరీష్ రావు డిమాండ్ చేశారు.

# హైదరాబాద్ ఓ మంచి డెస్టినేషన్

**- ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి కెటిఆర్ ఆఫర్**



**హైదరాబాద్, ఆగస్ట్23(వెలుతురు):**
ఓపెన్ ఏఐ తన కార్యకలాపాలను హైదరాబాద్‌లో ప్రారంభించాలని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ 'ఎక్స్' వేదికగా కోరారు. ఇటీవల ఆ కంపెనీ సీఈవో శామ్ అల్ట్‌మన్ భారత్‌లో కార్యాలయం ఏర్పాటు- చేస్తామని తెలిపారు. సెప్టెంబర్‌లో ఇక్కడ పర్యటిస్తామన్నారు. ఈక్రమంలో కేటీఆర్ ఆయనకు స్వాగతం పలికారు. భారత్‌కు హైదరాబాద్‌ను గేట్‌వేగా అభివర్ణించారు. ఓపెన్ ఏఐ లాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రమని పేర్కొన్నారు. తన కార్యకలాపాలు ప్రారంభించడానికి హైదరాబాద్‌లో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయని కేటీఆర్ అన్నారు. హైదరాబాద్ నుంచి భారతదేశ కార్యకలాపాలను ప్రారంభించాలని ఓపెన్ ఏఐ సీఈఓ సామ్ ఆల్ట్‌మన్‌కి ఆయన విజ్ఞప్తి చేశారు. భారత దేశంలో త్వరలో కార్యాలయం ఏర్పాటు చేస్తామని చెప్పిన క్షూ।ఆఒ ఈఊక్ష సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నుంచి కంపెనీ కార్యకలాపాలు ఏర్పాటు- చేయాలని ఎక్స్ వేదికగా కేటీఆర్ కోరారు. వచ్చేనెల భారత్‌లో పర్యటిస్తున్నానని తెలిపిన సామ్ ఆల్ట్‌మన్‌కి హైదరాబాద్ నగరానికి కేటీఆర్ స్వాగతం పలికారు. హైదరాబాద్‌ను భారతదేశానికి సరైన ప్రవేశ ద్వారంగా,అలాంటి సంస్థలకు ఆదర్శవంతమైన కేంద్రంగా అభివర్ణించారు. ఈ నగరం భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉందని, తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్, రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ సర్కిల్ ఆఫ్ హైదరాబాద్ వంటివి ఉన్నాయని చెప్పుకొచ్చారు. హైదరాబాద్ ఇప్పటికే మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్, మెటా, ఆపిల్, క్వాల్‌కామ్ లాంటి అనేక గ్లోబల్ టెక్ దిగ్గజాలకు కేంద్రంగా మారిందని, ఇక్కడ సాంకేతిక, స్టార్టప్ రంగాలలో అపారమైన ప్రతిభ ఉందని ఆయన పేర్కొన్నారు. గత దశాబ్ద కాలంగా తెలంగాణ ప్రభుత్వం, భారతదేశానికి ఆఒ రాజధానిగా రాష్ట్రం మారడానికి అనేక సాహసోపేతమైన చర్యలు తీసుకుందని వివరించారు.

# విశాఖలో ఆహా ఏమి రుచులు

**- దాడుల్లో పాచిపోయిన ఫుడ్ పట్టివేత**

**విశాఖపట్నం,ఆగస్ట్23( వెలుతురు):**
విశాఖపట్నంలో రెస్టారెంట్లు, హోటళ్ల తీరు ఇప్పటికీ మారడం లేదు. అదే పాచిపోయిన ఆహారం, అదే నిల్వ ఉంచిన నాన్ వెజ్ వంటకాలను మళ్లీ మళ్లీ వేడి చేసి కస్టమర్లకు సరఫర చేస్తున్నారు. ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్న ఈ రెస్టారెంట్లపై అధికారులు కొద్ది రోజుల క్రితం కొరడా ఝులిపించినా, వారి పద్ధతిలో ఎలాంటి మార్పు రాలేదు. గత నాలుగైదు రోజుల క్రితం వండిన చికెన్, మటన్, ఫిష్, రొయ్యలు లాంటి వంటకాలను తిరిగి వేడి చేసి ప్లేట్లలో పెట్టడం రోజువారీ పద్ధతిగా మారిపోయింది. తాజాగా విశాఖలోని ఎంవీపీలో ఉన్న 'ఆహా ఏమి రుచులు' రెస్టారెంట్‌లో ఫుడ్ సేఫ్టీ అధికారులు సోదాలు చేశారు. ఈ తనిఖీల్లో 85 కిలోల పాచిపోయిన ఫుడ్ దొరికింది. పాచిపోయిన ఫుడ్ ను అధికారులు స్వాధీనం చేసుకుని శాంపిల్స్‌ను ల్యాబ్‌కు పంపించారు. కిచెన్ తనిఖీ చేసి పాచిన ఆహారపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. రిపోర్టు వచ్చిన తర్వాత రెస్టారెంట్‌పై తగిన చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అయితే, తమ కష్టార్జిత డబ్బును ఖర్చు పెట్టి తింటున్నా, నాణ్యమైన ఆహారం లభించడటం లేదని కస్టమర్లు రెస్టారెంట్లపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పాచిపోయిన ఆహారం ఇస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రెస్టారెంట్ల నిర్లక్ష్యంతో ప్రజల ఆరోగ్యాలు ప్రమాదంలో పడకుండా.. అధికారులు కఠినంగా వ్యవహరించాలని స్థానికులు కోరుతున్నారు.

# నిత్యపెళ్లి కొడుకు ఆ కానిస్టేబుల్

**- వరుసగా ఐదు పెళ్లిళ్లు చేసుకున్న ఘనుడు**

**- ఓ మైనర్ బాలిక ఉండడంతో బయటపడ్డ వ్యవహారం**

**- పోక్సో చట్టం కింద అరెస్ట్ చేసిన పోలీసులు**

**సూర్యాపేట,ఆగస్ట్23( వెలుతురు):**
సూర్యాపేట జిల్లాలో నిత్య పెళ్లికొడుకుగా చలామణి అవుతున్న కానిస్టేబుల్ కృష్ణంరాజుపై సూర్యాపేట గ్రామీణ పోలీసులు పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. నడిగూడెం పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న అతడు వరుసగా నాలుగు పెళ్లిళ్లు చేసుకున్నాడని, అందులో మూడో వివాహం ఏడాది క్రితం సూర్యాపేట మండలానికి చెందిన పదోతరగతి బాలికతో జరిగినట్లు- ఇటీ-వల వెలుగు చూసింది. ఈ విషయంపై జిల్లా ఎస్పీ నరసింహ స్పందించి వారం రోజుల క్రితం కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేశారు. అతడి వృత్తి కానిస్టేబుల్ కానీ, మరోవైపు అతడో నిత్య పెళ్లి కొడుకు. ఓ మైనర్ అమ్మాయితో పాటు- నలుగురిని పెళ్లి చేసుకున్న అతను మరో పెళ్లికి సిద్ధమయ్యాడు. దీంతో అతనిపై పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. సూర్యాపేట జిల్లాలోని నడిగూడెం పోలీసు స్టేషన్‌లో పని చేస్తున్న కానిస్టేబుల్ కృష్ణంరాజు (40)ని ఇటీవల సస్పెండ్ చేశారు. ఇప్పటివరకూ అతను ముగ్గురు మహిళలుతో పాటు- మైనర్ బాలికను కూడా వివాహం చేసుకున్నాడని.. ఐదో పెళ్లికి సిద్ధమయ్యాడని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు నమోదైంది. పదో తరగతి చదువుతున్న మైనర్ బాలికను పెళ్లి చేసుకున్నట్లు- విచారణలో తేలింది. దీన్ని తీవ్రంగా పరిగణించిన జిల్లా ఎస్పి నరసింహ వెంటనే కృష్ణంరాజుపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. మైనర్‌ను



వివాహం చేసుకున్న ఘటనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించారు. కానిస్టేబుల్ వివాహం చేసుకున్న బాలిక వయసు 13ఏళ్లు కావడంతో ఆమె తల్లి నుంచి ఫిర్యాదు తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసినట్లు- గ్రామీణ ఎస్సై బాలునాయక్ తెలిపారు. చివ్వెంల మండలానికి చెందిన కృష్ణంరాజు గతంలో తిరుమలగిరి పోలీస్ స్టేషన్‌లో పనిచేసిన సమయంలో ఇసుక వ్యాపారుల నుంచి డబ్బులు వసూలు చేసినట్టు- ఆరోపణలు రావడంతో సస్పెండ్ అయ్యారు. ఆ తర్వాత నడిగూడెం ఠాణాలో నియమించగా ప్రస్తుతం సూర్యాపేట కలెక్టరేట్‌లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వహిస్తున్నారు.

# సిట్ వెల్లడించినట్లు వస్తున్న వార్తలు అవాస్తవం

**- సిట్ ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పా**

**- అరెస్ట్ చేశారంటూ అసత్య ప్రచారం చేశారు**

**- మాజీమంత్రి నారాయణ స్వామి సంచలన వ్యాఖ్యలు**

**చిత్తూరు,ఆగస్ట్23( వెలుతురు):**
ఏపీలో సంచలనంగా మారిన లిక్కర్ స్కాం కేసులో శుక్రవారం రోజు వైసీపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామిని సిట్ అధికారులు ప్రశ్నించారు.. దాదాపు 6 గంటల పాటు నారాయణస్వామిని విచారించిన సిట్ అధికారులు కీలక విషయాలు రాబట్టారని.. ఆయన కీలక సమాచారం ఇచ్చారని, ల్యాప్‌టాప్ కూడా సీజ్ చేశారని వార్తలు వచ్చాయి.. అయితే, సిట్ విచారణపై మరోసారి మీడియాతో మాట్లాడిన మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి.. ఆసక్తికర విషయాలు వెల్లడించారు.. సిట్ వారు సహకరించారు.. వారు ఆడిగిన ప్రశ్నలకు నేను సమాధానం చెప్పాను... కేసుతో నాకేం సంబంధం లేదు.. అంతా పైవాళ్లే చేశారని నేను ఎక్కడ సిట్ అధికారులకు



చెప్పలేదని స్పష్టం చేశారు.. సిట్ అధికారులు ఇబ్బంది పడే ప్రశ్నలు అడిగినా.. నేను సమాధానం చెప్పాను... నన్ను అరెస్టు చేశారంటూ కొందరూ అసత్య ప్రచారం చేశారని మండిపడ్డారు. నేనెప్పుడూ నీతిగా, నిజాయితీ బతికాను... ఎప్పుడూ తప్పు చేయలేదు.. అవినీతి చేయలేదన్నారు నారాయణస్వామి.. ఇక, నాకు ల్యాప్‌టాప్ అంటే ఏంటో.. దానిని ఎలా వాడాలో కూడా తెలియదు.. నాకు వాట్సాప్ వాడటం కూడా రాదన్నారు.. ల్యాప్ టాప్ సిట్ అధికారులు తీసుకుని పోలేదన్నారు.. ప్రభుత్వం తరపున మద్యం అమ్మకాలు చేస్తే అవినీతికి అవకాశం ఉండదు అని తెలిపారు.. ప్రైవేటు- గా అమ్మకాలు సాగిస్తేనే అవినీతి జరుగుతుందన్నారు.. కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో పాల ప్యాకెట్ల కంటే మద్యం 24 గంటలకు దొరుకుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.. నేను ఎక్కడ తప్పుడు సంతకాలు పెట్టలేదు... నేను ఏంటో చంద్రబాబుకు తెలుసు.... నేను మంచోడినని ఆయనే చెప్పారని గుర్తుచేసుకున్నారు.. మరోవైపు, జగన్ ఎప్పుడూ పిలిచి చెప్పిన పనులు చేయాలని నాకు చెప్పలేదు... ఎప్పుడూ పిలిస్తే అప్పుడు విచారణకు వెళ్తాను అన్నారు.. ఎనిమిది కోట్లు- దొరికిందని అసత్య ప్రచారం చేశారని మాజీ డిప్యూటీ- సీఎం నారాయణస్వామి మండిపడ్డారు..

# మా లెక్కలు ఏం తేల్చేది

**- మీ లెక్కలు ఇప్పటికే జనం తేల్చారు**

**- బట్టలూడదీసినా బుద్దిరాలేదు: చింతమనేని**

**అమరావతి,ఆగస్ట్23( వెలుతురు):**
వై నాట్ 175 అంటే వైసీపీ బట్టలు ఊడదీశారు.. జగన్ బట్టలు నైతికంగా ఊడతీశారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వ్యాఖ్యానించారు.. అమరాతిలో మీడియాతో మాట్లాడిన ఆయన.. వైసీపీ నేతలు ఎవర్ని బెదిరిస్తున్నారు..? అని ప్రశ్నించారు.. ఇక, మా గొప్పతనం వల్ల మేం గెలవలేదు... వైసీపీ అరాచకాలు వల్ల గెలిచామని చెప్పుకొచ్చారు.. మా లెక్కలు తేలుస్తారా..? ఏ లెక్కలు ఉన్నాయని తేలుస్తారు? అంటూ మండిపడ్డారు.. వైసీపీకి ప్రజలు రాజకీయ గోరి కట్టే రోజు దగ్గరలోనే ఉందన్న ఆయన.. దోపిడీదారులకు తమ అండ దండ ఉందని జగన్ నేతృత్వంలో వైసీపీ నేతలు వ్యవహరిస్తున్నారు.. జగన్ కు, అతని అనుచరులకు కాల్చి ఎక్కడ వాతలు పెట్టకూడదో



అక్కడ ప్రజలు వాతలు పెట్టినా బుద్ధిరాలేదని ఫైర్ అయ్యారు.. తాను చేసిన దోపిడీకి భార్యను కేసులో ఇరికించి పారిపోయిన పేర్ని నాని.. సీఎం చంద్రబాబు, డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ లపై నోరూపారేసుకుంటు-న్నాడు.. దోచుకోవడం, దోపిడీ చేయటమే వైసీపీ సిద్ధాంతమని దుయ్యబట్టారు చింతమనేని.. అధికారం ముసుగులో చేసిన అరాచక దాడులు మరిచారా? అని ప్రశ్నించిన ఆయన.. చేపల దొంగతానినికి పాల్పడ మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరికి మద్దతుగా జగన్ అనుచరవర్గమంతా వచ్చింది.. కొల్లేరుకు వలస పక్షులు వచ్చినట్లు- అప్పుడప్పుడు దెందులూరుకు అబ్బయ్య చౌదరి వస్తాడు.. ఎప్పుడు ఎప్పుడు టీ-డీపీలో చేరాలా అని అబ్బయ్య చౌదరి ప్రయత్నిస్తున్నాడు.. ఎన్నికల సమయంలో కూడా నేను గెలిచి టీ-డీపీలో చేరతానని ప్రచారం చేసుకున్నాడని మండిపడ్డారు.. ఇక, దెందులూరు నియోజకవర్గంలో చేసిన అక్రమాలపై త్వరలో చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# అమెరికా సుంకాల వ్యవహారం

**- పోస్టల్ శాఖపై తీవ్ర ప్రభావం**

**- అమెరికాకు పోస్టల్ కన్‌సైన్‌మెంట్ల నిలిపివేత**

**న్యూఢిల్లీ, ఆగస్ట్23( వెలుతురు):**
అమెరికాకు అన్నిరకాల పోస్టల్ సేవలను భారత్ నిలిపివేసింది. అయితే ఇది తాత్కాలికమేనని పోస్టల్ విభాగం వెల్లడించింది. కొన్ని మినహాయింపులతో భారత్ అమెరికాకు తమ పోస్టల్ సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది. భారత్‌పై పలు రకాల సుంకాల విధింపుల ఆదేశాలను అమెరికా ఈ నెల 29వ తేదీ నుంచి అమలులోకి తీసుకువస్తోంది. ఈ క్రమంలోనే 800 డాలర్ల వరకూ విలువ చేసే సరుకులపై ఇప్పుడు ఉన్న డ్యూటీ- ఫ్రీ మినిమ్స్ రద్దుకు కూడా అమెరికా నిర్ణయించింది. ఈ క్రమంలో పోస్టల్ సర్వీసెస్‌ను భారతదేశం నిలిపివేసింది. ఈ మేరకు భారత పోస్టల్ విభాగం శనివారం అధికారిక ప్రకటన వెలువరించింది. 100 డాలర్ల వరకూ విలువచేసే లెటర్స్, డాక్యుమెంట్లు- , కానుకలు తప్పితే మిగిలినవి ఏవీ కూడా ఇక అమెరికాకు పోస్టు ద్వారా వెళ్లేందుకు వీలుండదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల మోత మోగిస్తున్నారు.




మిత్రదేశం భారత్‌ను వదల్లేదు. రష్యా చమురు కొనుగోలు చేస్తుందన్న కారణంతో భారత్‌పై అమెరికా అధ్యక్షుడు అదనపు సుంకాలు విధించిన విషయం తెలిసిందే. ఆగస్టు 27 నుంచి 50శాతం సుంకాలు అమల్లోకి రానున్న నేపథ్యంలో.. వీటి గడువును ట్రంప్ పొడిగిస్తారని తాను ఆశించడం లేదని వైట్‌హౌస్ వాణిజ్య సలహాదారు పీటర్ నరావో ఇప్పటికే పేర్కొన్నారు. గతంలో ట్రంప్ ప్రకటించినట్లు-గా వచ్చే వారం కొత్త టారిఫ్ అమల్లోకి వచ్చే అవకాశం ఉందన్నారు. అయితే ఈ సుంకాల వసూళ్లకు సంబంధించి యూఎస్ కస్టమ్స్ అండ్ బోర్డర్ ప్రొటెక్షన్ వద్ద కచ్చితమైన మార్గదర్శకాలు లేవు. ఈ అనిశ్చితి నేపథ్యంలో ఆగస్టు 25 తర్వాత అమెరికాకు వచ్చే పోస్టల్ కన్‌సైన్‌మెంట్లను స్వీకరించలేమని విమానయాన సంస్థలు పేర్కొన్నాయి. దీంతో యూఎస్‌కు పంపే పోస్టల్ పార్శిళ్ల బుకింగ్‌లను డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్ తాత్కాలికంగా నిలిపివేసింది.

ఈ నెలాఖరులో అమల్లోకి వచ్చే కస్టమ్ నిబంధనల కారణంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపింది. ఆగస్టు 25 నుంచి ఈ సేవలు నిలిచిపోనున్నాయి.జులై 30న అమెరికా యంత్రాంగం జారీచేసిన ఉత్తర్వుల ప్రకారం.. 800 డాలర్ల విలువైన వస్తువులపై ఉన్న పన్ను మినహాయింపులను ఉపసంహరించుకుంది. ఫలితంగా అమెరికాకు వెళ్లే అన్ని పోస్టల్ సర్వీసులకు వాటి విలువతో సంబంధం లేకుండా సుంకాలకు లోబడి ఉంటాయని అధికారులు వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే తాజా ప్రకటన వచ్చింది. 100 డాలర్ల విలువైన గిఫ్ట్ ఐటెమ్స్, లేఖలు, దస్త్రాలకు మాత్రం సుంకాల నుంచి మినహాయింపు కొనసాగుతోంది. ఇప్పటికే బుకింగ్ పూర్తిచేసినవారికి రీఫండ్ సౌలభ్యం ఉంది. అలాగే సేవల పునరుద్ధరణకు కృషి చేస్తున్నామని వెల్లడించింది.

# లోక కళ్యాణం కోసం మహా కుంకుమార్చన పూజలు

**హైదరాబాద్ ఆగస్ట్23( వెలుతురు):**
శ్రీనగర్ కాలనీలోని శ్రీ వెంకటేశ్వరస్వామి కళ్యాణ మండపంలో శ్రీ విద్యా దశ కోటి మహా కుంకుమార్చన పూజలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ప్రారంభోత్సవ పూజల్లో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, కేంద్ర మంత్రి కిషన్రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారణాసి నుంచి వచ్చిన శ్రీ శ్రీ శ్రీ స్వామి అభిషేక్ బ్రహ్మచారి పర్యవేక్షణలో ఈ కుంకుమార్చన పూజలు మూడు రోజుల పాటు జరుగుతాయని నిర్వాహకులు సింధూరపు కృష్ణారెడ్డి తెలిపారు. అనంతరం స్వామీజి మాట్లాడుతూ అమ్మవారి స్తోత్రాలను పఠించినా, పలికినా ఆ ప్రాంతాల్లో మంచి జరగడంతో పాటు సుభిక్షంగా ఆయురారోగ్యాలతో ఉంటారని అన్నారు. లోక కళ్యాణం కోసం చేసే ఈ కార్యక్రమంలో దేశ వ్యాప్తంగా వేలాది మంది మహిళలు పాల్గొంటున్నారని అన్నారు. రాజరాజేశ్వరి దేవి, లలితా త్రిపుర సుందరీ దేవి అమ్మవారికి కుంకుమార్చనల్లో భాగంగా స్తోత్రాలను 100 కోట్ల సార్లు దేశమంతా పలికించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని స్వామీజి నిర్వహిస్తున్నారని అందులో



భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే 27 సార్లు ఈ కార్యక్రమాలు నిర్వహించారని వారు తెలిపారు. నగరంలో జరిగే ఈ కుంకుమార్చన వేడుకల్లో సుమారు నిత్యం వెయ్యి మంది పాల్గొని 10 కోట్ల సార్లు అమ్మవారి స్తోత్రాలను పలుకుతారని యువ చేతన నేషనల్ కన్వీనర్ రోహిత్ కుమార్ సింగ్ వెల్లడించారు. ఈ సందర్భంగా నిర్వహించిన మహా కుంకుమార్చనలో వెయ్యి మందికి పైగా మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు అన్వేష్, అనంత లక్ష్మి, కరాటే కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# కొత్త తరం కథలంటే నాన్నకు ఇష్టం

## తండ్రి కమల్ గురించి శృతిహాసన్



సెల్రబ్రిటీలు అంటే అందరికీ ఒకే అభిప్రాయం ఉంటుంది. కోట్ల రూపాయలు సంపాదిస్తారు, లగ్జరీ లైఫ్ ఎంజాయ్ చేస్తారు, ఖరీదైన కార్లు, బంగ్లాలు కొంటారు. నిజానికి చాలా స్టార్‌లు కూడా అలానే ఉంటారు. మార్కెట్లోకి వచ్చిన కొత్త లగ్జరీ కార్లను ఎప్పటికప్పుడు కొనుగోలు చేస్తారు. కోట్ల రూపాయల విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్, బ్రాండ్‌డ్ వస్తువులు ఇవన్నీ వారి లైఫ్‌లో భాగమే. కానీ అందరికీ ఒకే ఫార్ములా ఉండదు! విశ్వనటుడు కమల్ హాసన్ మాత్రం పూర్తిగా భిన్నంగా ఉంటారని అసలు విషయం కూతు శృతి హాసన్ బయటపెట్టింది. ఆయన ఖరీదైన కార్లు కొనరు. విల్లాలు, ఫారిన్ ప్రాపర్టీస్ జోలికే వెళ్లరట. ఈ విషయాన్ని ఆయన కుమార్తె శ్రుతి హాసన్ తాజాగా రివీల్ చేసింది. ఆమె చెప్పిన దానీ ప్రకారం.. 'నాన్నకి తెలిసినది ఒకటే - కొత్త కాన్సెప్ట్‌తో వచ్చే సినిమాల్లో పెట్టు-బడి పెట్టడం. టెక్నికల్ క్వాలిటీ ఉన్న కథలు అంటే ఆయనకు చాలా ఇష్టం. వాటికి అవసరమైన డబ్బు ఖర్చు చేయడంలో ఆయన ఎప్పుడూ వెనుకడుగు వేయరు. ఎందుకంటే నాన్నకు డబ్బు శాశ్వతం కాదన్న నమ్మకం ఉంది. సినిమాల ద్వారా సంపాదించిన దానికంటే పోగొట్టు-కున్నదే ఎక్కువ. కానీ ఇంట్లో చాలా సింపుల్ లైఫ్÷-టసైల్ ఇష్టపడతారు. ఖరీదైన వస్తువుల పై ఆయనకు అసలు ఆసక్తి ఉండదు. విల్లాలు, భూములు, ఫారిన్ ప్రాపర్టీస్ ఏవీ ఆకర్షణీయంగా అనిపించవు. బదులుగా, -టె-క్నాలజీకి సంబంధించిన కొత్త విషయాలు తెలుసుకోవడంలో ఎక్కువ ఆసక్తి చూపుతారు. అలాగే కొత్త ఐడియాస్, సబ్జెక్ట్స్ ఉన్న డైరెక్టర్స్‌ను ప్రోత్సహించడం ఆయనకు ప్యాషన్' అని శ్రుతి హాసన్ తెలిపింది. అంటే ఇండస్ట్రీలో చాలా మంది స్టార్‌లు సంపాదనతో పాటు- స్థిరాస్తులు కూడబెట్టుకుంటుంటే, కమల్ మాత్రం సినిమాల మీద ప్యాషన్ కోసం సంపాదన అంతా ఖర్చు చేసే వ్యక్తి అని చెప్పవచ్చు.

# కాంతారా ప్రీక్వెల్ ద్వారా వందకోట్లపై దృష్టి

కన్నడ సినీ పరిశ్రమ నుంచి వచ్చిన 'కాంతార' సినిమా పాన్-ఇండియా స్థాయిలో సెన్సేషన్ క్రియేట్ చేసిన సంగతి తెలిసిందే. నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించిన ఈ చిత్రం కేవలం కన్నడలోనే కాకుండా, తెలుగు స్టేట్స్‌లో కూడా భారీ విజయం సాధించింది. ఇప్పుడు ఆ విజయాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు, మేకర్స్ ప్రీక్వెల్‌ని తో రాబోతున్నారు. ఈ ప్రీక్వెల్ అక్టోబర్ మొదటి వారంలో విడుదల కానుంది. అయితే అసలు హాట్ టాపిక్ ఏమిటంటే.. ఈ సినిమా కోసం మేకర్స్ తెలుగు రాష్ట్రాల్లో భారీ బిజినెస్‌ని ఆశిస్తున్నారట. ఏకంగా 100 కోట్ల మేర డీల్ గా మేకర్స్ క్విట్ చేస్తున్నారట. ఇది మాత్రం ఒక షాకింగ్ మొత్తం అని చెప్పాలి. పార్ట్ 1 ఎంత పెద్ద హిట్ అయినప్పటికీ దానికి ప్రీక్వెల్ కూడా అదే రేంజ్ లో హిట్ అవుతుంది అని చెప్పడానికి లేదు. ఇప్పుడు వరకు పాన్ ఇండియా ఆడియెన్స్‌ని ఎ÷-జగ్రెట్ చేసే సాలిడ్ కంటెంట్, -ట్రైలర్, ప్రోమోస్ కూడా రాలేదు. అయినప్పటికీ, మేకర్స్ భారీ బిజినెస్ ఆశిస్తున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చాలా సినిమాలు బిజినెస్ విషయంలో అంతంత మాత్రంగానే ఉన్నాయి. ఈ నేపథ్యంలో 'కాంతార ప్రీక్వెల్' కోసం ఇంత భారీ మొత్తం పెట్టడానికి డిస్ట్రిబ్యూటర్లు ముందుకు వస్తారా అన్నదే పెద్ద ప్రశ్న. మరి ఈ రూ.100 కోట్ల డీల్ నిజంగా జరుగుతుందా? లేక ఇది కేవలం మార్కెటింగ్ హైప్ మాత్రమేనా? అన్నది చూడాలి.

# కింగ్డమ్ నుంచి అన్నా... పాట విడుదల

విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటించిన తాజా చిత్రం కింగ్డమ్. భాగ్య శ్రీ బోర్సే కథానాయికగా నటించగా.. సత్యదేవ్ కీలక పాత్రలో నటించాడు. గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహించాడు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో, సితార ఎంటర్-టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయిసౌజన్య సంయుక్తంగా నిర్మించారు. ఈ సినిమా ఇటీవలే ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకుంది. తాజాగా ఈ సినిమా నుంచి ఎమోషనల్ సాంగ్ అన్నా అంటేనే పాట ఫుల్ వీడియోను విడుదల చేశారు. అన్నా అంటేనే.. ఉన్నానంటూనే అంటూ తన సోదరుడితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ ఎమోషనల్‌గా సాగింది ఈ పాట. ఈ పాటను కృష్ణకాంత్ రచించగా, అనిరుధ్ స్వరపరిచి స్వయంగా ఆలపించారు. ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ, సత్యదేవ్ అన్నదమ్ములుగా నటించారు. ఆ ఇద్దరి నేపథ్యంలో సాగే పాటే ఇది.







# ఎన్టీఆర్ స్ఫూర్తితో శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించా

## తల్లి డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర కామెంట్స్

ప్రముఖ నటుడు జూనియర్ ఎన్టీఆర్ పై నటి శ్రీలీల తల్లి, డాక్టర్ స్వర్ణలత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించేందుకు ఎన్టీఆర్ స్ఫూర్తి అని తెలిపారు. జగపతి బాబు హోస్ట్‌గా వ్యవహరిస్తున్న 'జయమ్ము నిశ్చయమ్మురా' టాక్‌షోలో శ్రీలీల, స్వర్ణలత పాల్గొన్నారు. బాల్యంలో ఎన్టీఆర్ కూచిపూడి నృత్య ప్రదర్శనకు సంబంధించిన ఫొటోని డిస్‌ప్లే చేయగా.. స్వర్ణలత నాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకున్నారు. నాకు అమ్మాయి పుడితే డ్యాన్స్ నేర్పించాలని నిర్ణయించుకున్న క్షణాల్ని గుర్తుచేసే ఫొటో ఇది అని తెలిపారు. అప్పుడు ఎన్టీఆర్‌తో మీరు మాట్లాడారా? అని అడగ్గా.. 1997లో లాస్‌ఏంజెలెస్‌లో జరిగిన 'తానా' సభల్లో మాట్లాడా. అనుకున్నట్టే శ్రీలీలకు డ్యాన్స్ నేర్పించానని స్వర్ణలత తెలిపారు. తాను తెలుగు, కన్నడ, హిందీ, ఇంగ్లిష్‌లో మాట్లాడగలనని, కొత్త భాష నేర్చుకోవడం ఎప్పుడూ ఆసక్తే అని శ్రీలీల ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 'కెరీర్‌లో దూసుకెళుతున్నావ్. వేరే హీరోయిన్ల అవకాశాలు కూడా తీసుకుంటు-న్నావ్' అని జగపతి బాబు సరదాగా అన్నారు. ఈ ఎపిసోడ్ ఓటీటీ- 'జీ 5'లో స్ట్రీమింగ్ అవుతోంది. తొలి ఎపిసోడ్‌లో ప్రముఖ నటు-డు నాగార్జున సందడి చేసిన సంగతి తెలిసిందే. ఇటీ-వల 'జూనియర్' మూవీతో ప్రేక్షకులను పలకరించిన శ్రీలీల.. 'మాస్ జాతర', 'పరాశక్తి' 'ఉస్తాద్ భగత్‌సింగ్' తదితర చిత్రాల్లో నటిస్తున్నారు. ఎన్టీఆర్ కూచిపూడి నృత్యంలో శిక్షణ పొందిన సంగతి తెలిసిందే. 12 ఏళ్ల సాధనలో వందకిపైగా ప్రదర్శనలిచ్చారు.




# రామాయణ అందరికీ నచ్చి తీరుతుంది

## నచ్చలేదంటే నిర్మాణ లోపంగా భావిస్తాం

## నిర్మాత నమిత్ మల్హోత్రా ఆసక్తికర కామెంట్







బాలీవుడ్ నుంచి వస్తున్న ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్ట్‌లలో 'రామాయణ' (దాదాపు రూ.4000 కోట్ల బడ్జెట్‌తో రూపొందుతున్నది. ఈ ప్రాజెక్ట్‌లో సాయిపల్లవి, బాలీవుడ్ నటుడు రణ్‌బీర్ కపూర్, కన్నడ స్టార్ నటుడు యష్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. ఈ సినిమాకు దంగల్ సినిమా దర్శకుడు నితేశ్ తివారీ దర్శకత్వం వహిస్తుండగా.. నమిత్ మల్హోత్రా నిర్మిస్తున్నాడు. రణ్‌బీర్ కపూర్ రాముడి పాత్రలో నటిస్తుండగా.. సాయి పల్లవి సీత పాత్రను పోషిస్తుంది. కన్నడ స్టార్ నటుడు యష్ రావణుడి పాత్రలో నటించబోతున్నాడు. ఇక హనుమంతుడి పాత్రలో సన్నీ డియోల్, -కైకేయి పాత్రలో లారా దత్తా నటిస్తుండగా.. లక్ష్మణుడి పాత్రలో రవి దూబె నటించబోతున్నాడు. రెండు పార్టులుగా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమా విషయంలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు చిత్ర నిర్మాత నమిత్ మల్హోత్రా. రామాయణ చిత్రం కేవలం భారతీయ ప్రేక్షకులనే కాకుండా.. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకులను ఆకట్టుకోవడమే లక్ష్యంగా నిర్మిస్తున్నామని నిర్మాత నమిత్ మల్హోత్రా అన్నారు. హాలీవుడ్ నుంచి వచ్చిన గ్లాడియేటర్, అవతార్ సినిమాల మాదిరిగానే ఈ చిత్రం కూడా భారీ స్థాయిలో ఉండబోతుందని తెలిపాడు. అయితే ఈ సినిమా ఎంత భారీగా తెరకెక్కించిన కూడా హాలీవుడ్ ప్రేక్షకులకు నచ్చకుంటే ముమ్మాటికి అది మేకర్స్ తప్పేనని నమిత్ మల్హోత్ర తెలిపాడు. అప్పుడు ఈ సినిమా ఇంకా బాగా చేసి ఉండాల్సింది అనుకుంటానని నమిత్ తెలిపాడు.

# టెక్నికల్‌గా బిఆర్‌ఎస్‌లోనే ఉన్నా

**- సిఎం రేవంత్‌ను మాత్రం కలిశా**

**- నోటీసులపై గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**



**గద్వాల,ఆగస్ట్ 23( వెలుతురు):**
టెక్నికల్‌గా తానింకా బీఆర్‌ఎస్‌లోనే ఉన్నానని గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి తెలిపారు. పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీస్‌లపై గద్వాల ఎమ్మెల్యే స్పందించారు. బీఆర్‌ఎస్ పార్టీ ఇచ్చిన ఫిర్యాదులపై వెంటనే వివరణ ఇవ్వాలని అందులో పేర్కొన్నారని చెప్పారు. నోటీసుపై న్యాయనిపుణులతో మాట్లాడి వివరణ ఇస్తానని తెలిపారు. తాను అసలు పార్టీ మారలేదని, టెక్నికల్‌గా బీఆర్‌ఎస్‌లోనే ఉన్నానని వెల్లడించారు. గద్వాల నియోజకవర్గ అభివృద్ధి కోసమే తాను సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని చెప్పారు. ఇప్పటికీ తాను బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నానని స్పష్టం చేశారు. మా కార్యాలయానికి స్పీకర్ నోటీ-స్ పంపారని తెలిపారు. నోటీ-స్‌పై న్యాయనిపుణులతో మాట్లాడి రి÷-లపై ఇస్తానన్నారు. అభివృద్ధి లక్ష్యంగానే తన చర్యలు ఉంటాయని చెప్పారు. తన నియోజక వర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్‌రెడ్డిని కలిసినట్లు చెప్పుకొచ్చారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు-వేయాలని బీఆర్‌ఎస్ పార్టీ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. విచారించిన న్యాయస్థానం స్పీకర్ చర్యలు తీసుకోవాలని సూచించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ యాక్షన్‌లోకి దిగారు. వచ్చే వారం నుంచి విచారణ ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చారు. వారి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి కూడా నోటీ-సులు ఇచ్చే అవకాశం ఉంది. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ ఎమ్మెల్యేలకు నోటీ-సులు జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే నోటీ-సులపై తాజాగా గద్వాల ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పందించారు. స్పీకర్ తమ కార్యాలయానికి నోటీసులు పంపారని.. వాటిని తమ పీఏలు తీసుకున్నారని తెలిపారు. తాను ఇంకా నోటీసులో ఏం ఉందో చదవలేదని పేర్కొన్నారు. తాను కాంగ్రెస్ పార్టీలో చేరానన్నది అవాస్తవమని కీలక వ్యాఖ్యలు చేశారు. తనని నమ్ముకున్న ప్రజల అభివృద్ధి ధ్యేయంగా తన అడుగులు ఉంటాయని ఎమ్మెల్యే కృష్ణ మోహన్ రెడ్డి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసమే సీఎం రేవంత్ రెడ్డిని కలిశానని వివరించారు. చట్టాలను గౌరవించే వ్యక్తిని.. చట్టానికి లోబడి నిర్ణయం తీసుకుంటానని పేర్కొన్నారు. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్న గౌరవిస్తానని ఎమ్మెల్యే అన్నారు. తనకి బీఆర్‌ఎస్ నేతలతో సహ సంబంధాలు బాగానే ఉన్నాయన్నారు. తనకు మాజీ సీఎం కేసీఆర్ అంటే అపారమైన గౌరవం ఉందని తెలిపారు.

# స్పీకర్ నోటీసులపై సర్వత్రా ఉత్కంఠ

**- ఏం జరుగుతుందో అని రాజకీయంగా చర్చ**

**- ఉప ఎన్నికలపై ఆశ పెట్టుకున్న బిఆర్‌ఎస్**



**హైదరాబాద్,ఆగస్ట్ 23( వెలుతురు):**
సుప్రీం కోర్టు తీర్పును గౌరవించి బీఆర్‌ఎస్ ఫిర్యాదులపై విచారణ చేపట్టాలని స్పీకర్ నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరగబోతుందన్న చర్చ సాగుతోంది. స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారని అంతా ఉత్కంఠగా చూస్తున్నారు. ముఖ్యంగా విపక్ష బిఆర్‌ఎస్ ఈ విషయంలో ఆసక్తిగా ఉంది. ఎలాంటి నిర్ణయం రాబోతందున్నది ఇప్పుడు ఆసక్తిగా మారింది. ఉప ఎన్నికలు రావఅలని కూడా బిఆర్‌ఎస్ కోరుకుంటోంది. సుప్రీం తీర్పు ఆధారంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేశారు. అయితే మిగిలిన మరో ఐదుగురికి కూడా త్వరలో నోటీసులు జారీ అయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఫిరాయింపుల కేసు విచారణకు సంబంధించి నిర్దేశిత సమయాన్ని ఆ నోటీ-సుల్లో పేర్కొనలేదని సమాచారం. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు నిర్దేశిరచిన గడువు లోపల పది మంది ఎమ్మెల్యేలపై విచారణ పూర్తి చేసి స్పీకర్ ప్రసాద్‌కుమార్ నిర్ణయం ప్రకటిస్తారా..? లేక పెండింగ్‌లో పెడతారా..? అన్నది చర్చనీయాంశంగా మారింది. మరోవైపు, ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటు-న్న పలువురు ఎమ్మెల్యేలు తాము బీఆర్‌ఎస్‌లోనే కొనసాగుతున్నామంటూ పలు సందర్భాల్లో ప్రకటించారు. శాసనసభ రికార్డుల్లోనూ పది మంది ఎమ్మెల్యేలూ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలుగానే ఉన్నారు. సుప్రీంకోర్టు గడువు ముగిసేలోపు స్పీకర్ ఏ నిర్ణయం తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు. బీఆర్‌ఎస్‌లో గెలించి కాంగ్రెస్‌లో చేరిన 10 మంది ఎమ్మెల్యేల్లో ఐదుగురికి శుక్రవారం నోటీసులు పంపించారు. వీరి విచారణ ముగిసిన తర్వాత మరికొందరికి నోటీసులు ఇచ్చే అవకాశం ఉన్నది. వచ్చే వారం నుంచి వీరి విచారణ ప్రారంభమయ్యే అవకాశం ఉన్నది. బీఆర్‌ఎస్ కు చెందిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిని అనర్హులుగా ప్రకటించాలని దాఖలైన కేసులో 3 నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని గత నెల 31న సుప్రీంకోర్టు తీర్పునిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో దానిపై అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాదులతో స్పీకర్ చర్చించారని సమాచారం. ఆ తర్వాతే ఆ ఎమ్మెల్యేలకు నోటీసులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తున్నది. పార్టీ ఫిరాయించిన కడియం శ్రీహరి, దానం నాగేందర్, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, తెల్లం వెంకట్రావు, అరెకపూడి గాంధీ, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిలపై అనర్హత వేటు వేయాలని బీఆర్‌ఎస్ కోరింది. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వారందరికీ నోటీ-సులు ఇచ్చి, వివరణ తీసుకొన్న తర్వాత స్పీకర్ తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. స్పీకర్ నోటీసులతో ఫిరాయింపు ఎమ్మెల్యేలు ఏం చేస్తారనే అంశంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొన్నది. కాగా, తనకు నోటీసులు అందాయని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు.



# సహస్ర తల్లిదండ్రుల ఆందోళనతో ఉద్రిక్తత

**- కేసును తప్పదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం**

**- హతంక బాలుడిని ఉరితీయాలని డిమాండ్**

**హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):**
కూకట్‌పల్లి సంగీత్‌నగర్‌లో పదేళ్ల బాలిక సహస్ర హత్య కేసును పోలీసులు తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె తల్లిదండ్రులు ఆరోపించారు. నిందితుడు మైనర్ అని చెప్పి కఠిన శిక్ష నుంచి తప్పించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. క్రికెట్ బ్యాట్ కోసం వచ్చి చంపాడని చెప్పడం సరికాదన్నారు. ఈ క్రమంలోనే బంధువులు, స్థానికులతో కలిసి కూకట్‌పల్లి పోలీస్‌స్టేషన్ ముందు జాతీయ రహదారిపై బాలిక తల్లిదండ్రులు ఆందోళన నిర్వహించారు. తమ కుమార్తెను హత్య చేసిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అతడిని ఎన్‌కౌంటర్ చేయాలని నినాదాలు చేశారు. బాధితుల ఆందోళనతో కూకట్‌పల్లి పీఎస్ వద్ద ఉద్రిక్తత చోటు- చేసుకుంది. సహస్ర తల్లి రేణుక స్టేషన్ ఎదుట గుండెలవిసేలా రోదించారు. కూతుర్ని హత్య చేసినట్లు- ఆ అబ్బాయిని హత్య చేయాలి. నా మీద, నా భర్త మీద ఎన్నో ఆరోపణలు చేశారు. అల్లారు ముద్దుగా పెంచుకున్న కూతుర్ని మేము చంపుకున్నామని నా మీద విమర్శలు చేశారు. నా కొడుకు ఆలోచన తీరు మారింది. ఒక్క బ్యాట్ కోసం ఇంత దారుణానికి ఒడిగడతాడా. మొబైల్ తీసుకొచ్చినప్పుడే తల్లిదండ్రులు పరిశీలించి ఉంటే ఈ రోజు నా కూతురికిలా అయ్యేది కాదు. అక్కను చంపిన వాడిని నేను చంపుతాను అంటూ నా కొడుకు మాట్లాడుతున్నాడు.

ఈ విషయంలో మైనర్ అబ్బాయి తల్లిదండ్రుల పాత్ర కూడా ఉంది. మాకు న్యాయం జరగాలి.. నిందితుడిని మా ముందుకు తీసుకురావాలని సహస్ర తల్లి వాపోయింది. ఆందోళన తీవ్రతరం కావడంతో సహస్ర తల్లిదండ్రులని, కుటుంబ సభ్యుల్ని పోలీసులు మరో ప్రాంతానికి తరలిస్తున్నారు. నిరసనతో మూసాపేట్ నుంచి జేఎన్టీయూ వరకు భారీగా ట్రాఫిక్ జాం అయింది. సహస్ర తల్లిదండ్రులు, ఆందోళనకారులతో పోలీసులు చర్చిస్తున్నారు. కచ్చితంగా న్యాయం చేస్తామని పోలీసులు చెప్పడంతో సహస్ర కుటుంబ సభ్యులు ఆందోళన విరమించారు.

# మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం

**- ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్ మినహాయింపు**



**ముంబై,ఆగస్ట్23( వెలుతురు):**
మహారాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అన్ని ఎలక్ట్రిక్ వాహనాలకు టోల్‌ప్లాజాలలో టోల్ మినహాయింపు కల్పిస్తున్నట్లు ప్రకటన చేసింది. ఈ మేరకు అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలో కాలుష్యం తగ్గించడంతో పాటు ఎలక్ట్రిక్ వాహనాల కొనగోలును ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. దేశంలో పెరుగుతన్న కాలుష్యం దృష్ట్యా మహారాష్ట్ర ప్రభుత్వం కాలుష్యం తగ్గించే దిశగా చర్యలు మొదలుపెట్టింది. ఈ మేరకు ఎలాక్ట్రిక్ వాహనాలకు టోల్ మినాహాయింపు ప్రకటించింది. ఎలాక్ట్రిక్ కార్లు, బైకులకు టోల్ ఫ్రీ చేస్తూ..నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయంతో ప్రజలు ఎలాక్ట్రిక్ వాహనాలను కొనుగోలు చేయడానికి మొగ్గుచూపుతారని ప్రభుత్వం అభిప్రాయం వ్యక్తం చేస్తుంది. దీనితో పాటు- రాష్ట్రంలో పెద్ద ఎత్తున్న ఎలాక్ట్రిక్ వాహనాల కంపెనీలు ఏర్పాడుతాయని భావిస్తుంది. గతంలో ఢిల్లీలో వాహన కాలుష్యంతో ఏర్పడిన పరిణామాలను పరిగణనలోకి తీసుకుని రాష్ట్రంలోనూ వాహన కాలుష్యాన్ని తగ్గించే లక్ష్యంతో ఈవీల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం టోల్ ట్యాక్స్‌లను రద్దు చేస్తున్నట్లు- ప్రకటించింది.

# ప్రధాని మోడీపై తేజస్వీ అభ్యంతరకర పోస్ట్

**- మహారాష్ట్ర, యూపిల్లో కేసులు నమోదు**



**న్యూఢిల్లీ,ఆగస్ట్ 23 ( వెలుతురు):**
బిహార్ మాజీ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్‌పై మహారాష్ట్రలోని గడ్చిరోలీ జిల్లాలో కేసు నమోదైంది. ప్రధాని మోదీపై సోషల్ మీడియాలో అభ్యంతరకర పోస్టు పెట్టారంటూ స్థానిక ఎమ్మెల్యే ఫిర్యాదు చేయడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. గడ్చిరోలీ ఎమ్మెల్యే మిలింద్ నరోటే ఫిర్యాదు చేసినట్టు- సీనియర్ పోలీసు అధికారి ఒకరు పేర్కొన్నారు. ప్రధాని బిహార్ పర్యటన నేపథ్యంలో తేజస్వి యాదవ్ అభ్యంతరకర పోస్టు పెట్టారని నరోటే ఫిర్యాదు చేసినట్టు- తెలిపారు. ఎమ్మెల్యే నరోటే ఫిర్యాదు మేరకు పోలీసులు తేజస్వి యాదవ్‌పై భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ల మేరకు వర్గాల మధ్య శత్రుత్వాన్ని రెచ్చగొట్టడం, పరువుకు భంగం కలిగించడం, శాంతికి విఘాతం కలిగించే ఉద్దేశంతో అవమానించడం కింద కేసు నమోదు చేశారు. ఇదిలా ఉంటే యూపీలో కూడా తేజస్విపై కేసు నమోదైంది. షాజహాన్‌పూర్ బీజేపీ మెట్రోపాలిటన్ అధ్యక్షురాలు శిల్పి గుప్తా ఫిర్యాదు మేరకు ఆయనపై బజార్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. సోషల్ మీడియాలో తేజస్వి అభ్యంతరకర పోస్టు పెట్టారని శిల్పి గుప్తా తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇక బిహార్ పర్యటన సందర్భంగా ప్రధాని మోదీ.. ఆర్జేడీ, కాంగ్రెస్‌ల పాలనపై మండిపడ్డారు. వారి పాలనను చీకటి యుగంగా అభివర్ణించారు. విద్య, ఉపాధి లేక ఎన్నో తరాలు ఉన్న ఊరిని వదులుకొని పొరుగు ప్రాంతాలకు వలసపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బిహార్‌ను ఆర్జేడీ కేవలం తన ఓటు-బ్యాంకుగా మార్చుకుందని మండిపడ్డారు యావత్ రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టారని ప్రధాని అన్నారు. ప్రధాని ఆరోపణలపై తేజస్వి ప్రతి విమర్శలు చేశారు. గయాలో ప్రధాని అసత్యాలు పలికారని అన్నారు. ప్రజలు మాత్రం వీటిని నమ్మరని తేల్చి చెప్పారు. ఎన్డీఏ ప్రభుత్వ పాలన వివరాలను కూడా చెప్పాలని సవాలు విసిరారు.

# అమెరికాలో ఘోరరోడ్డు ప్రమాదం

**- ఐదుగురు యాత్రికుల దుర్మరణం**



**న్యూయార్క్,ఆగస్ట్ 23( వెలుతురు):**
అమెరికాలోని న్యూయార్క్ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పెంబ్రోక్ శివారులో యాత్రికుల బస్సు బోల్తాపడడంతో ఐదుగురు దుర్మరణం చెందారు. పలువురు గాయపడడంతో హెలికాప్టర్లలో వారిని ఆస్పత్రికి తరలించారు. 50 మంది బస్సులో నయాగారా నుంచి న్యూయార్క్‌కు వెళ్తుండగా అదుపు తప్పి బోల్తాపడింది. ప్రయాణికులు సీటు- బెల్ట్ ధరించకపోవడంతో త్వరగా బయటకు తీసి ఆస్పత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. భారత్, చైనా, ఫిలిఫ్పీన్స్‌కు చెందిన యాత్రికులు నయాగారా జలపాతం అందాలను వీక్షించి వస్తుండగా ఈ ప్రమాదం చోటు-చేసుకుంది. భారీగా ట్రాఫిక్ జామ్ కావడంతో క్రేన్ సహాయంతో వాహనాన్ని పక్కకు తొలగించారు. ఈ ఘటన న్యూయార్క్ గవర్నర్ క్యాథీ హోచుల్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. పోలీసులు, రెస్క్యూ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

# స్థానిక ఎన్నికలకు మందే పదవులు పందేరం

**- పిసిసి కోర్ కమిటీలో నేతల అభిప్రాయం**

**- స్థానిక ఎన్నికల వ్యూహంపై చర్చించిన భేటీ**

**హైదరాబాద్,ఆగస్ట్23( వెలుతురు):**
స్థానిక ఎన్నికలకు ముందే నామినేటెడ్ పోస్టులను భర్తీ చేయాలని సిఎం రవంత్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు సూచించారు. దీంతో కార్యకర్తల్లో భరోసా వస్తుందని భావిస్తున్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పీసీసీ కోర్ కమిటీ-సభ్యుల సమావేశం జరిగింది. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు పాల్గొని పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ప్రధానంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీపరంగా అనుసరించాల్సిన వ్యూహ ప్రతివ్యూహాలపై చర్చించారు. కోర్టు ఆదేశాల మేరకు సెప్టెంబరు 30వ తేదీ లోపు ఎన్నికల నిర్వహణ పూర్తి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం భావించింది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల్లో 42శాతం బీసీలకు రిజర్వేషన్ అమలు ఎలా అనే అంశంపై సమావేశంలో చర్చించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్ పార్టీ.. ఏ విధంగా ముందుకు వెళ్లాలనే అంశంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. ముగ్గురు మంత్రులకు ఆ నియోజకవర్గ ఉప ఎన్నిక వ్యవహారాన్నీ అప్పగించినందున పార్టీ పరంగా బలోపేతమయ్యేందుకు ముమ్మరంగా కసరత్తు కొనసాగుతున్నట్లు- సభ్యుల దృష్టికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తీసుకొచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఉన్న ఫిర్యాదులను స్పీకర్ పరిశీలించారు. ఇప్పటికే ఐదుగురు ఎమ్మెల్యేలకు నోటీ-సులు ఇచ్చిన స్పీకర్ మిగిలిన వాళ్లకు కూడా ఒకటి రెండు రోజులు ఇచ్చే అవకాశం ఉంది. ఈ పరిస్థితుల్లో పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేలకు సంబంధించి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా ముందుకు వెళ్లాలి అన్న అంశంపై చర్చించినట్లు- సమాచారం.


Edited, Printed, Published and Owner by BAKKA YADAIAH, Published & Printed at SRI SHANTHI PUBLICCATIONS H.No. 7-2-31/221/2, S.V. Colony, Bairamalaguda, Saroornagar, Mdl.R.R. DIST, Telangana-79. EDITORG BAKKA YADAIAH, R.N.I. TEL TEL /2019 / 78609. Cell:91773 87328, Email: velthurunewspaper@gmail.com